


జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య విరచిత

సౌందర్యలహరి


తెలుగుసేత, మండలీకరణ, ప్రస్తుతి:

సుజన + నారాయణ

WITH ENGLISH TRANSLITERATION
AND
FREE TRANSLATIONS IN HINDI, GUJARATI AND ENGLISH
BY PIYUSHBHAI DAVE, HASMUKH UPADHYAYA, NARAYANA

శ్రీ సీతారామ సేవాసదన్ మంథని
SRI SEETHARAMA SEVA SADAN, MANTHANI

శ్రీయంత్రము



శ్రీ గట్టు నారాయణ గురూజీ గారిచే పరిశోధించబడి దర్శించబడి
శ్రీ బొడ్డు వేంకటరమణ గారిచే చిత్రీకరించబడి, ఆచార్య శ్రీ హరి శివ కుమార్ గారు
బ్రహ్మశ్రీ మంగళంపల్లి వేణుగోపాలశర్మ గారు మరియు ఆచార్య సార్వభౌమ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారిచే
సిద్ధాంతీకరించబడిన ఈ శ్రీయంత్రము పరమపవిత్రము పరమసౌభాగ్యదాయకము

శ్రీ సీతారామ సేవాసదన్ - మంథని-505 184, జి॥ కరీంనగర్. (ఆం.ప్ర.) ఫోన్: 08729-258439

జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య విరచిత

సౌందర్యలహరి

తెలుగు సేత, చిత్రీకరణ, మండలీకరణ, ప్రస్తుతి :

సుజన + నారాయణ

WITH ENGLISH TRANSLITERATION
AND
FREE TRANSLATIONS IN HINDI, GUJARATI AND ENGLISH

శ్రీ సీతారామ సేవాసదన్

మంథని.

జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య విరచిత సౌందర్యలహరి

తెలుగు సేత, చిత్రీకరణ, మండలీకరణ, ప్రస్తుతి : **సుజన + నారాయణ**

ప్రథమ ముద్రణ : దీపావళి, **19-10-2017**, ప్రతులు : **250**, మూల్యము : భక్తి, శ్రద్ధ, జిజ్ఞాస, దీక్ష

Printed by Courtesy from : Excel Industries Limited, Mumbai.

ముద్రణ : **సత్యనారాయణ ప్రింటర్స్** ప్రొ॥ **జక్కని ప్రభాకర్**, తిలక్‌రోడ్, కరీంనగర్. తెలంగాణ, ఫోన్: **0878-2243026, 98663 95537**

గ్రాఫిక్స్ & అక్షరాలంకరణ : **చిప్ప శివ ప్రసాద్**

ప్రచురణ : **శ్రీ సీతారామ సేవాసదన్** తమ్మిచెరువుకట్ట, గోదావరి రోడ్, మంథిని-**505 184**, జిల్లా పెద్దపల్లి, తెలంగాణ, ఫోన్: **08729-278439**

Original in Sanskrit	:	**H.H. Sri Adi Shankaracharya Bhagavatpada**
Telugu Version Pictures, Tables, Presentation	:	**Narayana with Inspiration, Support and advise of Sujanadevi**
Hindi Version	:	**Shri Piyushbhai Dave of Baroda**
Gujarati Version	:	**Shri Hasmukh Upadhyaya of Bhavnagar**
English Version	:	**Narayana - Edited by Smt. M.V. Padma, Bangalore**

Additional Shlokas (105, 106, 107, 108) : **Telugu - Narayana, Sanskrit - Prof. Yogeshbhai Oza, Baroda, Hindi - Sri Piyushbhai Dave, Baroda, Gujarati - Sri Hasmukhbhai Upadhyaya, Bhavnagar**

Organising & Computerisation : Swamy Surya Bhaskarendra Saraswathi

Front Cover	:	**Lalitha Devi, Painting by Smt. Pratibha Nanduri**
Front Inner	:	**Shri Yantra from Sri Lalitha Sahasranama Bodhamruthalahari**
Back Cover	:	**Sri Lalitha Maha Thripurasundaridevi**
Back Inner	:	**Mantrapuri Lalithambikadevi, Baroda Lalithambikadevi**
Page Roman lv	:	**Kanchi Kamakshidevi**
Page 456	:	**Durga Darshan at Baroda on date 04-02-2017 at 4-58 a.m.**

సమర్పణము

❀ ❀



వాక్ జనని నీవిచ్చిన వాక్కులచే నిన్ను కొలవటమ్ము
తన వలన గల్గిన దివ్వెలచే సూర్యునికి నీరాజనమివ్వటమ్ము
తనవి యగు చంద్రకాంత శిలల నీటిచే చంద్రుని పూజించటమ్ము
తానెయైన నీటిచే సముద్రునికి తర్పణము చేయటమ్ము

❀ ❀

తల్లీ! ప్రతికోణమున ఉత్కృష్టము, దివ్యము, అతీతమ్ము నీవు
అన్ని ఉపమానములు పరిమితములు, నిరుపమానమ్ము అపరిమితమ్ము నీవు
ఈ సౌందర్యానందలహరిని పునస్సమర్పణమ్ము చేతు నీకు
శ్రీ ఆదిశంకరాచార్యుల ఆశీస్సులతో నీ దివ్యకృపతో నిదిర్రాయబడియె

❀

శ్రీ జగన్మాతకు

ఈ అష్టోత్తర శత సౌందర్యానందమందారమాల
శిరసా ప్రణామములతో పూర్ణ భక్తితో
అంకితము

❀ ❀ ❀ ❀ ❀

ఓం
శ్రీ మహాగణపతి వందనము

శ్రీ మహాదేవికి ప్రియమైన విఘ్నహర్త
శ్రీ మహాదేవునినే ఎదిరించిన ధైర్యశాలి
శ్రీ మంత్రపురిన వెలసిన విజయదాత
శ్రీ మహాగణపతికి భక్తితో నతుల నిడుదు.

శ్రీ మహాసరస్వతి వందనము

శ్రీ మంత్రపురిని దీవించు శారదమ్మ
గౌతమీ తటిన వెలిసిన బ్రహ్మారాణి
విజ్ఞాన వివేక సంపదలు మాకొసగు తల్లి
శ్రీ విద్యాసరస్వతీ దేవికి నతుల నిడుదు.

శ్రీ మహాలక్ష్మి వందనము

శ్రీ మంత్రపురికి ఆశీస్సులిచ్చు దేవి
రావుల చెరువు తటిన వెలసిన విష్ణురాణి
సౌభాగ్య సంపదలు మాకొసగు తల్లి
శ్రీ మహాలక్ష్మీదేవికి నతుల నిడుదు.

శ్రీ మహాశక్తి వందనము

శ్రీ మంత్రపురికి అభయమిచ్చుదేవి
తమ్మచెరువు తటిన వెలసిన ఓంకారేశ్వరి శంభురాణి
శక్తి తేజములు మాకొసగు తల్లి
శ్రీ పార్వతీదేవికి నతుల నిడుదు.

శ్రీ మహాజగన్మాత వందనము

శ్రీ మంత్రపురికి చైతన్యమిచ్చుదేవి
శ్రీ సీతారామ సేవాసదనమున వెలసిన మహారాణి
షడ్విధ పురుషార్థములు మాకొసగు తల్లి
శ్రీ లలితాంబికాదేవికి నతులనిడుదు.

శ్రీ ఆది శంకరాచార్య వందనము

శ్రుతి స్మృతి పురాణానామాలయం కరుణాలయం ।
నమామి భగవత్పాదం శంకరం లోకశంకరమ్ ॥

శ్రీ శివగురు ఆర్యాంబలకు జనియించి చిన్ననాడె విద్యనేర్చి సన్యసించినావు
గురుగోవిందుల కృపనంది విష్ణు సహస్రనామ భాష్యము వ్రాసినావు
ఉపనిషత్తుల బ్రహ్మసూత్రముల భగవద్గీతల భాష్యము చేసినావు
అన్ని మతముల నన్వయించి అద్వైత మార్గము చూపినావు
నాల్గు మఠముల స్థాపించి నాల్గు వాక్యముల వెలిగించినావు
నలుగురు శిష్యులతో గూడి అనేక మహాజ్ఞానుల జగతికిచ్చినావు
బ్రహ్మ సత్యము జగన్మిథ్య యనుచు జీవుడే బ్రహ్మమని తెలిపినావు
సౌందర్యలహరి, శివానందలహరి అమృతలహరుల మాకు ప్రసాదించినావు
భారత చైతన్యము పైకి లేపిన జగద్గురువు శ్రీ శంకర భగవత్పాద! నతులు నతులు నీకు

శ్రీ గురుపరంపర వందనము

శ్రీ వాణీపతికి వందనంబు లిడుచు
శ్రీ లక్ష్మీపతికి వేయి నతుల నిడుచు
శ్రీ శైలజాపతికి నమస్కారమ్ము లిడుచు
శ్రీ పరబ్రహ్మకు ప్రణామమ్ము లిడుచు
శ్రీ వేదవ్యాస బాదరాయణ మహర్షులకు ప్రణతు లిడుచు
శ్రీ శంకరభగవత్పాదులకు శిరము వంచి
శ్రీ భాస్కర రాయలకు మనస్సుమములిచ్చి
శ్రీ రామచంద్రేంద్ర సరస్వతి స్వాములకు నమోవాకంబులిడుచు
శ్రీ సదానందేంద్ర సరస్వతి స్వాములకు హృదయపుష్పములిచ్చి
శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములకు అంజలి ఘటించి
శ్రీ అద్వయానంద భారతి స్వాములకు చేతులెత్తి
శ్రీ జనార్దనానంద సరస్వతి స్వాములకు దండంబు లిడుచు
శ్రీ గురువులందరకు నమస్సు లిడుదు

ప్రణామములు

మంత్ర తంత్ర యంత్ర శాస్త్రవిదులు, మా వరిష్ఠ ప్రపితామహులు

శ్రీ ఘట్టు రాజలింగశాస్త్రి గారికి

నిరంతర జగదంబ ఉపాసకురాలు, సదా మంథెన రామాయణ గానతత్పరురాలు, మా పితామహి

ప.పూ. శ్రీ గట్టు వడువత అన్నపూర్ణమ్మ గారికి

తల్లిదండ్రులు, ప్రథమ జీవన విద్యాదాతలు

శ్రీమతి, శ్రీ గట్టు సీతమ్మ, గట్టు రామన్న గార్లకు

శ్రీమతి, శ్రీ వాసాలమర్రి అహల్యమ్మ, నరహరి శాస్త్రి గార్లకు

మంత్రపురిలో, కాశీలో, కోనసీమలో వేద తర్క వ్యాకరణ శాస్త్ర పండితులుగా ప్రఖ్యాతినందిన

శ్రీ రాజవరం శయనం (సేనం) శాస్త్రుల వారికి

మంత్రపురి, మంథెనలో అమ్మవారి భక్తిని ప్రసరింపచేసి శ్రీ జగన్మాత కృపాసిద్ధినందించి ఎందరో మంథని వారికి సద్గురువులు అయిన

శ్రీ వజ్జల సిద్ధాంతి గారికి

సద్గురువర్యులు, అధ్యాత్మ విద్యాదాతలు

శ్రీ విద్యాప్రకాశానంద గిరి స్వాములవారికి

సద్గురువర్యులు, శ్రీ విద్యాదాతలు

శ్రీ అద్వయానంద భారతి స్వాములవారికి

ధన్యవాదయుత ప్రణామములు

❀ ❀ ❀ ❀ ❀ ❀ ❀ ❀ ❀ ❀

సుజన + నారాయణ

అనుక్రమణిక

1.	సమర్పణము	iii
2.	శ్రీ మహాగణపతి వందనము, శ్రీ మహాసరస్వతి వందనము, శ్రీ మహాలక్ష్మి వందనము, శ్రీ మహాశక్తి వందనము, శ్రీ మహాజగన్మాత వందనము	iv
3.	శ్రీ ఆది శంకరాచార్య వందనము, శ్రీ గురుపరంపర వందనము	v
4.	ప్రణామములు	vi
5.	శ్రీ సౌందర్యలహరి శ్లోకానుక్రమణిక	viii
6.	ప్రస్తావన	xi
7.	శ్రీ పరమేశ్వరి ప్రసాదము	xiii
8.	సౌందర్యలహరి – నిగూఢ మంత్ర తంత్ర యంత్ర శాస్త్ర లహరి	xiv
9.	జగజ్జనని కంఠాభరణం	xvii
10.	స్వతంత్ర వ్యాఖ్య	xxiii
11.	Saundaryalahari - Wave of Transcendental Bliss & Beauty	xxv
12.	Grace of Divine Mother	xxx
13.	Salutations	xxxiv
14.	Maa Tripura Rahasya Stuthi (Hindi)	xxxvi
15.	Sat-Chit-Anandnu Sangeet Madhurya	xxxvii
16.	Saundaryalahari Samavagaahanam	xli
17.	తాటంక మహిమ	xliii
18.	గ్రంధ వ్యవస్థ	xlix
19.	సౌందర్యానందము	lii
20.	చిత్ శక్తి	liii
21.	శ్రీ ఆది శంకరాచార్యుల సౌందర్యలహరి ప్రకాశము అష్టోత్తర శత మందారమాల	liv

శ్రీ సౌందర్యలహరి శ్లోకానుక్రమణిక

శ్లోకసంఖ్య	శ్లోకము	రాగము	పుటసంఖ్య
1.	శివశ్శక్త్యాయుక్తో	ఆనంద భైరవి	1
2.	తనీయాంసం పాంశుం	మోహనం	4
3.	అవిద్యానామంత	పంతువరాళి	7
4.	త్వదన్యః	మలయమారుతం	10
5.	హరిస్త్వామారాధ్య	తోడి	13
6.	ధనుః పౌష్పం	శంకరాభరణం	16
7.	క్వణత్కాంచీదామా	భైరవి	19
8.	సుధాసింధోర్మధ్యే	కాంబోజి	22
9.	మహీం మూలాధారే	కానడా	25
10.	సుధాధారాసారైశ్చరణ	భిలహరి	28
11.	చతుర్భిశ్శ్రీకంఠైశ్శివ	కల్యాణి	34
12.	త్వదీయం సౌందర్యం	సింహేంద్ర మధ్య	75
13.	నరం వర్షీయాంసం	బేగడ	78
14.	క్షితౌ షట్పంచాశద్వి	అరభి	81
15.	శరజ్జ్యోత్స్నాశుద్ధాం	సహాన	85
16.	కవీంద్రాణాం చేతః	నీలాంబరి	88
17.	సవిత్రీభిర్వాచాం	హిందోళం	91
18.	తనుచ్ఛాయాభిస్తే	హంసధ్వని	94
19.	ముఖం బిందుం కృత్వా	యదుకుల కాంబోజి	97
20.	కిరంతీమంగేభ్యః	వసంత	100
21.	తటిల్లేఖాతన్వీం	సామ	105
22.	భవాని! త్వం దాసే	సావేరి	108
23.	త్వయా హృత్వా వామం	అఠాణా	110
24.	జగత్సూతే ధాతా	సురభి	113
25.	త్రయాణాం దేవానాం	కుంతలవరాళి	115
26.	విరించిః పంచత్వం	ఆభోగి	118
27.	జపో జల్పశ్శిల్పం	ఝంజోటి	121
28.	సుధామప్యాస్వాద్య	నాటకురంజి	124
29.	కిరీటం వైరించం	పూర్వకల్యాణి	127
30.	స్వదేహోద్భూతాభిర్ఘృణ	హంసనాద	130
31.	చతుష్షష్ట్యా తంత్రైస్సకలమతి	ముఖారి	133
32.	శివశ్శక్తిః కామః	ఖమాస్	137
33.	స్మరంయోనిం లక్ష్మీం	ఖరహరప్రియ	150
34.	శరీరం త్వం	కేదారం	155
35.	మనస్త్వం వ్యోమ	సారంగ	158
36.	తవాజ్ఞాచక్రస్థం	నాట	161
37.	విశుద్ధౌ తే శుద్ధస్ఫటిక	ధన్యాసి	164
38.	సమున్మీలత్సంవిత్కమల	శ్రీ	167

శ్లోకసంఖ్య	శ్లోకము	రాగము	పుటసంఖ్య
39.	తవ స్వాధిష్ఠానే	చక్రవాకం	170
40.	తటిత్వంతం శక్త్యా	దర్బార్	173
41.	తవాధారే మూలే	నవరసకన్నడ	176
42.	గతైర్మాణిక్యత్వం	హుసేని	195
43.	ధునోతు ధ్వాంతం	షణ్ముఖప్రియ	198
44.	తనోతు క్షేమం	దేవగాంధారి	202
45.	అరాళైస్స్వాభావ్యాదళి	దేవమనోహరి	206
46.	లలాటం లావణ్య	నాగగాంధారి	210
47.	భ్రువౌ భుగ్నే	రీతిగౌళ	214
48.	అహస్సూతే సవ్యం	కాపీ	218
49.	విశాలా కల్యాణీ	విజయనాగరి	221
50.	కవీనాం సందర్భస్త	భూపాళం	224
51.	శివే శృంగారార్ద్రా	హమీర్ కల్యాణి	227
52.	గతే కర్ణాభ్యర్ణం	హేమవతి	231
53.	విభక్తత్రైవర్ణ్యం	నాదనామక్రియ	235
54.	పవిత్రీకర్తుం నః	ఆభేరి	239
55.	నిమేషోన్మేషాభ్యాం	కేదారగౌళ	243
56.	తవాపర్ణే! కర్ణేజపనయన	రంజని	247
57.	దృశా ద్రాఘీయస్యా	నాగస్వరావళి	251
58.	అరాళం తే	కురంజి	255
59.	స్ఫురద్గండాభోగ	గౌళ	259
60.	సరస్వత్యాస్సూక్తీ	సరస్వతి	263
61.	అసౌ నాసావంశ	పున్నాగవరాళి	267
62.	ప్రకృత్యా రక్తాయాస్తవ	యమునా కల్యాణి	271
63.	స్మితజ్యోత్స్నాజాలం	శ్రీరంజని	275
64.	అవిశ్రాంతం పత్యుర్గుణ	ద్విజావంతి	279
65.	రణే జిత్వా	బృందావనసారంగ	283
66.	విపంచ్యా గాయంతీ	రుద్రప్రియ	287
67.	కరాగ్రేణ స్పృష్టం	కదన కుతుహలం	291
68.	భుజాశ్లేషాన్నిత్యం	లతాంగి	295
69.	గళే రేఖాస్తిస్రోగతి	దేశికతోడి	299
70.	మృణాళీ మృద్వీనాం	విజయశ్రీ	303
71.	నఖానాముద్యోతైర్నవ	ఆంధోళిక	306
72.	సమం దేవి!	మాళవి	310
73.	అమూ తే వక్షోజా	బేహాగ్	314
74.	వహత్యంబ!	మణిరంగ్	318
75.	తవ స్తన్యం మన్యే	హరికాంబోజి	322
76.	హరక్రోధజ్వాలా	జగన్మోహిని	325
77.	యదేతత్కాళిందీ	కన్నడ	329
78.	స్థిరో గంగావర్తస్తన	శుద్ధబంగాళ	333
79.	నిసర్గక్షీణస్య స్తనతటభరేణ	సునదవినోదిని	337
80.	కుచౌ సద్యస్స్విద్యత్తట	బహుధారి	341

శ్లోకసంఖ్య	శ్లోకము	రాగము	పుటసంఖ్య
81.	గురుత్వం విస్తారం	చారుకేశి	345
82.	కరీంద్రాణాం శుండాన్	సారమతి	349
83.	పరాజేతుం రుద్రం	శుద్ధసావారి	353
84.	శ్రుతీనాం మూర్ధానో	కోకిలప్రియ	357
85.	నమోవాకం బ్రూమో	కర్నాటక దేవగాంధారి	361
86.	మృషా కృత్వా	వాచస్పతి	365
87.	హిమానీహంతవ్యం	శుద్ధ ధన్యాసి	369
88.	పదం తే కీర్తీనాం	ఆహీరి	373
89.	నఖైర్నాకస్త్రీణాం	రవిచంద్రిక	377
90.	దదానే దీనేభ్యః	కల్యాణవసంతం	381
91.	పదన్యాసక్రీడాపరిచయ	హంసానంది	385
92.	గతాస్తే మంచత్వం	పూర్ణచంద్రిక	389
93.	అరాళా కేశేషు	జోన్‌పురి	393
94.	కలంకః కస్తూరీ	రామప్రియ	397
95.	పురారాతేరంతః	జయంతశ్రీ	401
96.	కళత్రం వైధాత్రం	గౌడ మల్హార్	405
97.	గిరామాహుర్దేవీం	వాగద్దీశ్వరి	411
98.	కదా కాలే మాతః	అమృతవర్షిణి	415
99.	సరస్వత్యా లక్ష్మ్యా	వరాళి	419
100.	ప్రదీపజ్వాలాభిర్ది	మధ్యమావతి	423
101.	సమానీతః పద్భ్యాం	శ్రీ	427
102.	సముద్భూత స్థూల	శ్రీ	429
103.	నిధే నిత్యస్మరే	శ్రీ	431
104.	విరఞ్చిం నో వాఞ్ఛే	శ్రీ	433
105.	తల్లీ! ప్రతికోణమున	•	435
106.	అ ఉ మ లు కూడి	•	437
107.	నీవు శివుని	•	439
108.	శివుడు నీవు పూర్తిగ	•	441

*సౌందర్యలహరి యొక్క 100 శ్లోకములకు 100 రాగములతో శ్రీమతి సుజన గారు మరియు
మా కుమార్తెలు చి॥సౌ॥ శైలజామహదేవ్, చి॥సౌ॥ వాణీభానుమూర్తి శ్రీదేవికి నాదోపాసన, సంగీతారాధన చేస్తుంటారు.
ఈ రాగములను శ్రీమతి సుజనగారి గురువు గారైన **శ్రీమతి రాజలక్ష్మి శ్రీనివాసన్ గారు** సమకూర్చినారు.
ఇది అమ్మవారికి శత రాగమాలికాభరణము.

ప్రస్తావన

నమోదేవ్యై మహాదేవ్యై, శివాయై సతతం నమః
నమః ప్రకృత్యై భద్రాయై, నియతాః ప్రణతాస్స్మతాం

బ్రహ్మశ్రీ గట్టు నారాయణ గురూజీ గారు అందించిన శ్రీ సౌందర్యలహరి ఆధ్యాత్మిక చింతనతో పారమార్థిక భావనతో ధర్మాధర్మ భావనలతో అభేదమగు సచ్చిదానంద స్వరూపమైన, సర్వశక్తిసంపన్నమై సర్వప్రపంచ మూలకారణమైన మాయా బ్రహ్మములు ఏకరూపంగా ఆవిర్భవించడం మరియు సకలచరాచర సృష్టి స్థితిలయలకాధార భూతమైన ఒకానొక మహత్తర వస్తువు ఉన్నదని విశ్వసించువారిని తన సౌందర్యలహరిలో స్నానమాడించినారు.

ఆదిశంకరులు తాను దర్శించిన పరాశక్తి రూపమును అత్యంత సౌందర్యంగా భక్తిజ్ఞాన వైరాగ్యపూరితంగా **100** శ్లోకాలలో అనన్య సామాన్యంగా మనకందించారు. తరువాత కొందరు ఉపాసకులు మరో నాలుగు శ్లోకాలలో శక్తిని వర్ణించారు. భారతీయ ఉపాసకుల ప్రామాణిక సంఖ్య అష్టోత్తరము కనుక అమ్మ సౌందర్యవర్ణన కూడ అష్టోత్తర శ్లోకయుక్తమైనచో మరింత పవిత్రత చేకూరుతుంది అని భావించి గురూజీ గారు శ్రీ సౌందర్యలహరిని అష్టోత్తర శత మందారమాలగా ఎంతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దినారు.

శ్రీ గట్టు నారాయణ గారు మంథనివారు. అమృతస్వరూపులు శ్రీమతి, శ్రీయుత గట్టు సీతమ్మ రామన్నల గారి ద్వితీయ సంతానం. వీరు ప్రస్తుతం గుజరాత్, బొంబాయి నగరాలలో గురూజీగా అభికీర్తింపబడుచున్నారు.

గురూజీ గారు మంథనిలో జన్మభూమిపైన మమకారంతో 'సేవాసద్భావాత్ సంతోషః' అనే సంకల్పముతో **2003**వ సంవత్సరంలో శ్రీ సీతారామ సేవాసదన్ స్థాపించినారు. మానవ సేవయే మాధవసేవగా అనేక సేవాకార్యక్రమాలు నడుపుటకు సదన్ ఒక వేదికగా నిలిచినది. ఈ సంస్థయందు **60** సంవత్సరాలు పైబడి ఏ ఆధారములేని వారికి ఉచిత భోజన సౌకర్యము కల్పించుట, పర్యావరణ పరిరక్షణగావించుట, మంథని పట్టణ అభివృద్ధికి తోడ్పాటుకు కులమత వర్గ వైషమ్యాలు లేకుండా గుడి, మసీదు, చర్చిల పునరుద్ధరణకు, నిర్మాణమునకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నది. అలాగే విద్యా, వైద్యములకు అవసరములైన సహాయ సహకారములు చేస్తున్నది. ఒక విధంగా మంథని పట్టణంలో సేవకు చుక్కానిగా నిలించిది శ్రీ సీతారామ సేవాసదన్.

ప్రస్తుతము ఈ శ్రీ సౌందర్యలహరి అను గ్రంథము పరమేశ్వరీ ప్రసాదము, జనన మరణ చక్రమున తగులుకొని సత్ చిత్ ఆనందములకు దూరముగా పరిభ్రమించువారు నిత్యానంద నిర్వికల్పస్థితి పొందటము ఉత్తమ పురుషార్థము. అదే మోక్షము. తత్సాధన

మార్గములే భక్తి జ్ఞాన వైరాగ్యములు. ఆ మార్గములలో ప్రయాణించుటయే ఉపాసన అనబడుతుంది. అందుకోసం శ్రీ విద్య ఉపాసన అందరికీ సాధ్యం కాదని ఆదిశంకరుల భావనను అచ్చతెలుగు మాటల్లో అక్షరరూపంలో శ్రీ సౌందర్యలహరిని మనకందించిన గురూజీ గారు నిజంగా క్రాంతదర్శులు. ఇందులోని ప్రతిశ్లోకము ఒక మంత్రము. శివఃశక్త్యాయుక్తః అన్నట్లుగా శక్తిలేని శివుడు ఏమీ చేయలేదు. కావున లింగాతీతమైన సత్య వస్తువు ఆ పరమేశ్వరీ. ఆమెను శ్రీచక్రవర్ణనలో ఆదిశంకరులు మహోద్భుతంగా స్తుతించారు. గురూజీ గారు శ్రీచక్రంలోని నవ చక్రాల్లోని సూక్ష్మాతి సూక్ష్మ రహస్యాలను మనకందించారు.

శ్రీ చక్ర సమగ్ర కిరణ రహస్యాలను కళ్ళకు కట్టినట్లుగా నివేదికలరూపంగా సిద్ధము చేయుటలో గురూజీ గారి మేనేజిమెంటు నైపుణ్యము మనకు కన్పిస్తుంది. లలితాంబికా దేవి యొక్క భౌతిక రూపాన్ని మనము ప్రతిమ రూపంలో చూస్తాము. కాని పరమ చైతన్య శక్తి స్వరూపాన్ని చైతన్య క్రమంలో **108** పద్యాలలో మనకు గురూజీ గారు అందించారు.

గురూజీ గారు క్రాంతదర్శులుగా ఆ జగన్మాతను దర్శించి అదే అనుభూతిని మనకు పంచినారు. బీజాక్షరాల పవిత్రతను యంత్రాల్లో నిహితంగా ఉన్న మహిమలను చిత్రాలలో ఒక ప్రవాహంగా అందించారు. దేవనాగరి, హింది, గుజరాతి, ఆంగ్లము, తెలుగు భాషల్లో ఒకే అర్థం వచ్చేలా ప్రపంచంలోని ఏ ప్రాంతీయుడైనా సులభంగా చదివి ఆ తల్లి ఉపాసనకు ఎదిగే మార్గాన్ని చూపినారు. తద్ ఉపాసనతో దేవీ ప్రసాదమునకు పాత్రులై ఐహిక ఆముష్మిక ఫలములను పొందుదురని అందుకు శ్రీ సౌందర్యలహరి సాధనము కాగలదని ఆశిస్తున్నాము.

ఐశ్వర్యం యత్ప్రసాదేన, సౌభాగ్యారోగ్య సంపదః
శత్రుహానిః పరోమోక్షః స్తూయతేసానకిం జనైః

ఓం తత్‌సత్

మీ
బుధజన విధేయులు

సువర్ణ లక్ష్మణరావు
శాశ్వత గౌరవ అధ్యక్షులు
శ్రీ సీతారామ సేవాసదన్, మంథని

కె.వి.ఎల్.ఎన్. హరిబాబు
అధ్యక్షులు
శ్రీ సీతారామ సేవాసదన్, మంథని

దుద్దిళ్ళ గణపతి
కార్యదర్శి
శ్రీ సీతారామ సేవాసదన్, మంథని

శ్రీ పరమేశ్వరి ప్రసాదము

శ్రీ మాత్రే నమః

శ్రీ సౌందర్యలహరి శిఖరిణీ సౌందర్యముతో ఒప్పినట్టిదై స్తోత్ర కావ్యములలో శిఖరాయమానమైనది.

నాద బిందు కళాత్మకమైన ఆ పరమేశ్వరిని గుఱించిన ప్రతి పలుకు ప్రతి శ్లోకము ఒక కీర్తనమే.

మన నిత్యజీవితములో అనేక సమస్యలతో మునిగితేలు మనల పరమానందలహరిలో తేల్చగల శక్తి కలిగినది

పరాశక్తి ఆ తల్లి యొక్కతే.

శ్రీ ఆది శంకరులు ఆ తల్లిని సర్వాత్మనా మంత్రభావాలను

మంత్ర యంత్ర తంత్రములతో వర్ణించిన భావాలను శ్రీ గురూజీ గారు తేట తెలుగులో రచించి

సచిత్రీకరించి జగన్మాతకు భక్తితో అర్పించిన ఈ నైవేద్యమును

భక్తులు ప్రసాదముగా స్వీకరించి ఆనందించి తరించగలరని భావిస్తూ.

సుచిన

సౌందర్యలహరి - నిగూఢ మంత్ర తంత్ర యంత్ర శాస్త్ర లహరి

జగద్గురువు శ్రీ ఆదిశంకరాచార్యులు వ్రాసిన గ్రంథాలల్లో సాధన, భక్తి, జ్ఞాన, ధ్యాన మార్గాలను చక్కగా కలిపి భగవద్దర్శనం చేయించే రెండు పవిత్ర గ్రంథాలు శివానందలహరి, సౌందర్యలహరి. సౌందర్యలహరి అమ్మవారి గురించి మరియు శివానందలహరి అయ్యవారి గురించి. వారిద్దరూ అవినాభావ రూపములే కనుక అయ్యవారిని గురించి చెప్పినపుడు అమ్మవారు, అమ్మవారి గురించి చెప్పినపుడు అయ్యవారు ముందువెనుక కనిపిస్తారు.

ఆ లహరీ ద్వయంలో వంద వంద ఆనంద తరంగాలు ఉన్నాయి.

శివానందలహరి, సౌందర్యలహరి రెండూ శివశక్తుల సమష్టి స్తోత్రములతోనే మొదలు అవుతాయి.

శివానందలహరి "కలాభ్యాం చూడాలంకృత శశికలాభ్యాం" అని చైతన్య స్వరూపులు శిరోభూషణములుగా చంద్రరేఖలుగలవారు అని వివిధ రీతులలో సారూప్య స్వరూపులైన శివశక్తుల గురించి చెబుతుంది.

సౌందర్యలహరి "శివశ్శక్త్యాయుక్తోయది భవతి శక్తః ప్రభవితుం" అని శివశక్తుల కలయిక వల్లనే సృష్టి అవుతుంది అని వారి సాయుజ్య స్వరూపం గురించి చెబుతుంది.

ఇవి రెండూ కాళిదాసులాంటి మహాకవికే ఆదర్శప్రాయమై

"వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే,
జగతః పితరౌ వందే పార్వతీపరమేశ్వరౌ"

అని అనిపించాయి.

శంకరాచార్యుల వారి కవితా ప్రతిభ మరియు భక్తి ప్రభల కలయిక శివానందలహరి. సౌందర్యలహరి వారి కవితాప్రతిభ మరియు యోగప్రభల కలయిక.

సౌందర్యలహరిలోని మొదటి **41** గీతములు (శ్లోకములు) ఆనందలహరిగా తరువాతి **59** గీతములు సౌందర్యలహరిగా పేరొందాయి.

ఆనందలహరి నిరాకార బ్రహ్మస్వరూపిణి అయిన శక్తి గురించి చెబితే, సౌందర్యలహరి సాకార బ్రహ్మ స్వరూపిణి అయిన హిమగిరిసుత గురించి చెబుతుంది.

ఆనందలహరి మనలో నున్న మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూర, అనాహత, విశుద్ధి, ఆజ్ఞ, సహస్రార చక్రాలల్లో ఉన్న శక్తులను ఉత్తేజం చేసే కుండలినీ శక్తి గూర్చి తెలుపుతుంది.

సౌందర్యలహరి అమ్మవారి సౌందర్యాన్ని శిఖనఖ పర్యంతం వర్ణిస్తుంది.

దీని గూర్చి ఒక కథ ఉంది. శంకరాచార్యులు ధ్యానమగ్నులై తపస్సు చేస్తున్నపుడు యోగశక్తితో వారి ఆత్మ స్వరూపము కైలాసం వెళ్లింది. అక్కడ శివపార్వతులు కూర్చుండే ఉన్నత శిలాసనం ఇరుపక్కల ఉన్న శిలాఖండాలపై యోగలహరి మొత్తం **100** శ్లోకాలల్లో వ్రాయబడి వివరించబడింది.

(ఈ యోగలహరి మూల రచయిత పరమ అద్భుతమైన "శివమహిమ్న" స్తోత్రము రచించిన పుష్పదంతుడనే మహా శివభక్తుడని కొందరి పండితుల అభిప్రాయము.)

ఆచార్యుల వారు ఆశ్చర్యపడి మొదటి శ్లోకం నించి చదువ మొదలెట్టారు. ఆయన ఏకసంథాగ్రాహి. ఒకసారి చూస్తే ఇక మరిచిపోరు.

అలా ఆయన చదువుకొంటూ **41** శ్లోకములు పూర్తి చేసినపుడు శ్రీ గణేశుడు తన చేతులు కాళ్లు బొజ్జ తొండం ఊపుకుంటూ వచ్చి, ఆచార్యులు మానవ మాత్రులకు అతీతమైన, గూఢమైన యోగలహరి చదవటం చూసి తన తొండంలో నీళ్లు నింపి మిగతా **59** శ్లోకాలను తుడిచి వేసి పకాపకా నవ్వాడు. విఘ్నేశ్వరుడు విఘ్నకారకుడైనాడు. ఆ **41** శ్లోకములో నిరాకార యోగశక్తి గురించి తెలిసికొన్న ఆచార్యులు ఏమాత్రం తొణకకుండా పార్వతీదేవి దివ్యస్వరూపాన్ని శిఖనఖ పర్యంతం మరల **59** శ్లోకాలల్లో వర్ణించి వ్రాసినారు. అదే సౌందర్యలహరి.

యోగలహరిలోని మొదటి **41** శ్లోకములు ఆనందలహరి. ఈ వంద శ్లోకములలో ప్రతిదీ ఒక మంత్రమే. ప్రతి మంత్రానికి ఒక యంత్రము, దాని భావము, అర్థము, బలము, ఫలము ఉంటాయి. అద్భుత నిగూఢ మంత్రశాస్త్రమే ఈ సౌందర్యానందలహరి.

11వ శ్లోకంలో శ్రీ యంత్రం గురించి చాలా చక్కగా చెప్పబడింది. **32**వ శ్లోకంలో పంచదశాక్షరీ మంత్రం చెప్పబడింది. శివశక్తుల అద్వైత మహాశక్తి ఇముడ్చుకొన్న మహామంత్రం ఇది.

1992లో నాకు స్వయంగా అపరోక్షంగా స్వానుభూతి కలిగించి, భగవద్గీత ఉపనిషత్తులు ప్రసాదించిన అంతర్గత జ్ఞానాన్ని పెంపొందింపచేసి జనులందరి కొరకు బహిర్గతం చేయటానికి ప్రేరణశక్తి నిచ్చింది ఈ సౌందర్యలహరియే.

ఈ సౌందర్యలహరి గూర్చి ప్రేరణ నిచ్చినవారు, తర్వాత ప్రతి శ్లోకాన్ని సంగీతబద్దంగా వినిపించినవారు, వ్రాసిన ప్రతి పద్యాన్ని, ప్రతి పేజిలోని విశేషాలను విని సలహాలు ఇచ్చినవారు, ఈ రచనలో, పూర్ణ సహయోగము, యోగదానము చేసినవారు శ్రీమతి సుజనగారు. కావుననే ఇది సుజన + నారాయణ కృతి.

చైతన్యశక్తుల కలయిక అయిన ఆనంద సౌందర్యాలను ఈ సౌందర్యలహరిలో అనుభూతి పొందుదాము రండి.

నమస్తే

నారాయణ

ముందుమాట

జగజ్జనని కంఠాభరణం

జగద్గురు శ్రీ శంకరభగవత్పాదుల స్తోత్రావళిలో శివానంద సౌందర్యలహరులు అత్యంత ప్రశస్తమైనవి. శివానందలహరి పరమేశ్వరుని మహిమను వెల్లడించు భక్తిరస నిర్భరమైన గ్రంథం. పరమేశ్వరి యొక్క బాహిర ఆంతర సౌందర్యమాధుర్యాన్ని జగద్గురువులు ఆస్వాద్యంగా సౌందర్యలహరిని సంతరించినారు.

సౌందర్యలహరిలో మొదటి నలభై ఒక్క శ్లోకాలకీ ఆనందలహరి అనీ తక్కిన ఏభై తొమ్మిది శ్లోకాలకీ సౌందర్యలహరి అనీ లోక ప్రసిద్ధి. ఆనందలహరి మంత్ర తంత్ర రహస్యాలతోగూడినది. సౌందర్యలహరి జగన్మాత రూపసౌందర్య వర్ణనాత్మకం. కాని మొత్తం వంద శ్లోకాలకీ ఒక బీజాక్షరం ఒక యంత్రం ఉపాసనక్రమం వ్యాఖ్యాతలు నిర్ణయించారు. ప్రతి శ్లోకాన్నీ ఆవిధంగానే శ్రీ విద్యోపాసకులు ఆరాధిస్తారు. వారికి ఈ సౌందర్యలహరి నిత్యపారాయణ గ్రంథం. హృదయ కుసుమాన్ని సమర్పిస్తూ భక్తితో సర్వేశ్వరిని కొలిచేవారికి కూడ ఆ గ్రంథం కల్పవృక్షమే.

సౌందర్యలహరికి సంస్కృతంలో ఎన్నో వ్యాఖ్యలు ఉన్నాయి. తెలుగులో కూడా వివరణలు, తెనుగుసేతలు పెక్కు ఆవిర్భవిస్తూనే ఉన్నాయి. భక్తితో అమ్మ పాదారవిందాన్ని సేవిస్తున్నవారు ఏదో ప్రక్రియలో యథోచితంగా తెలుగులో ఆ గ్రంథాన్ని అనువదిస్తునే ఉన్నారు. మహర్షి శ్రీ గట్టునారాయణ గురూజీ కూడా సౌందర్యలహరిని ఉద్దేశించి ఒక విలక్షణమైన బృహద్గ్రంథాన్ని రచించడం విశేషం.

శ్రీ నారాయణ గురూజీ మహాప్రతిభాశాలి. ప్రతి విషయంపై తనదైన దృక్పథంతో పరిశీలన చేసే విశిష్ట ప్రతిజ్ఞాధురీణులు. "మురారేః తృతీయః పంథాః" అని మురారికవి విషయంలో గల సూక్తి వీరి విషయంలో కూడా నూటికి నూరుపాళ్ళు వర్తిస్తుంది. శ్రీ గురూజీ చదివినది ఇంజినీరింగు. జీవితంలో మూడువంతుల భాగం వివిధ వ్యవస్థ సంస్థల నిర్వహణ రంగంలోనే గడిపినారు. తుది అంచులు చూసిన మహనీయచరిత్రులు. ముంబైలోని EXCEL కంపెనీల చైర్మన్ పదవి నధిరోహించి ఔద్యోగికోన్నత్యాన్ని సాధించిన మహాత్ములు. వారి హృదయం ఆధ్యాత్మికమయం. వాక్కులచేష్ట పరిణతి చెందిన కార్యనిర్వహణ మార్గ నిర్దేశైక ప్రధానమైనది. వేదవేదాంశాలు పెక్కు స్మృతి గ్రంథాలు పురాణాలు ఇంకా మన సంస్కృతికి చెందిన పెక్కు గ్రంథాలు నిరంతరం అధ్యయనం చేసే నిత్యజిజ్ఞాసువు. వారి గ్రంథాలయంలోని ఏ గ్రంథంలో ఏపుట త్రిప్పినా శ్రీ గురూజీ అభిప్రాయాలు, అధ్యయనం చేసిన చిహ్నాలు సాక్షాత్కరిస్తాయి.

శ్రీ గురూజీ విశ్రాంత జీవితాన్ని ఆర్యగ్రంథాధ్యయనంతో సార్థకం చేసుకొంటున్నారు. ఇటీవల వారు రచించిన "బ్రహ్మసూత్ర బోధామృతలహరి" వారి యశశ్చంద్రికలను దశదిశలా వ్యాపింపచేస్తోంది. ఎన్నో విశేషాలతో వారి దివ్యానుభుతులతో వారి ప్రత్యేక సమన్వయాలతో ఆ గ్రంధం రచింపబడింది.

శ్రీ గట్టు నారాయణ గురూజీ సతీమణి శ్రీమతి సుజన గారు నిరంతరం భగవద్ధ్యాన తత్పరురాలు. శ్రీ విద్యోపాసకురాలు కూడ. రామాయణంలోని అత్రిమహర్షి భార్య అనసూయదేవికి ప్రతిరూపంగా ఉంటారు. చిరకాలంగా వారు శ్రీ గురూజీని సౌందర్యలహరి అధ్యయనంపై కూడా దృష్టి పెట్టండి అని ప్రోత్సహించినప్పటికీ వారి దృష్టి అటు ప్రసరింపలేదు. కాని దైవికంగా అమ్మ అనుగ్రహఫలంగా బొంబాయిలో **1992**లో ఒక ప్రింటింగ్ ప్రెస్ వారు **"Ear rings of India"** అనే గ్రంధాన్ని బహుకరించటంలో అందులో సౌందర్యలహరిలోని "తవ జనని! తాటంక మహిమా" (శ్లో॥ **28**) అనే శ్లోకము చూడటంలో వారిలో గాఢమైన స్పందన కలిగింది. అది అమ్మ ప్రేరణగా వారు గ్రహించారు. సౌందర్యలహరిని అప్పుడే గేయరూపంలో అనువదించారు. **2003**లో బొంబాయిలో నాకు ఆ రచన వినిపించినారు. మళ్లీ సరిగ్గా పాతిక సంవత్సరాలు అనంతరం దాని మరిన్ని విశేషాలతో రూపొందించి నేడు లోకానికి అందిస్తున్నారు. ముద్రణకు పూర్వరంగంగా వారి శ్రీమతి గారికి పూజామందిరం గోడపై దుర్గాదేవి రూపం సాక్షాత్కరించడం ఒక ప్రేరణగా నిలిచింది.

ఈ గ్రంధంలో శంకర భగవత్పాదుల శ్లోకాలు దేవనాగరి లిపిలోను తెలుగులిపిలోను కూర్పబడ్డాయి. తెలుగులో వారి సరళసుందరమైన గేయరూప అనువాదం, దానితోపాటు వారి ఆంగ్లానువాదం, ఇతర మహానుభావుల హిందీ గుజరాతీ భాషాను వాదాలు కూడా వారు చక్కగా పేర్కొన్నారు. సంస్కృతాంధ్రాలు చదువుకోలేని వారికోసం శ్లోకాలని ఆంగ్లలిపిలో **(Trans-Literation)** కూడా గురూజీ తమ రచనలో పొందుపరిచినారు. దీనివల్ల సంస్కృత భాషలోను తెలుగు భాషలోను అట్లే ఆంగ్లభాషలోను కూడా సౌందర్యలహరి శ్లోకాలు చదువుకోవచ్చు. శ్లోకతాత్పర్యం గ్రహించడానికి తెలుగు హిందీ గుజరాతీ ఆంగ్లం తెలిసినవారికి ఈగ్రంధం ఎంతగానో ఉపయోగపడుతుంది. భారతదేశంలోను విదేశాలతోను ఉన్నవారు కూడా సౌందర్యలహరి చదివి చక్కగా భావం ఈ గ్రంధంవల్ల సులభంగా గ్రహింపవచ్చు. ఒక మహత్తరమైన అవకాశాన్ని వారందరికీ శ్రీ గురూజీ కల్పించారు. ధర్మపురి వారు వారికి సాదరముగా అర్పించిన "మహర్షి" గౌరవనామం సార్థకమైనది.

సౌందర్యలహరిలో శంకరులు నూరు శ్లోకాలు రచించినట్లు ప్రసిద్ధి. వందశ్లోకాలు మాత్రమే ప్రచారంలో ఉన్నాయి. కాని కొన్ని ప్రతులలో మారో నాలుగు శ్లోకాలు అధికంగా కనబడుతున్నాయి. శ్రీ గురూజీ వాటిని కూడా గ్రహించినారు. అంతేగాదు. భగవత్పూజ అష్టోత్తర శతనామావళితో పూజించడం సంప్రదాయం కదా అని శ్రీ గురూజీ అష్టోత్తర శత సంఖ్యకోసం మరో

నాలుగు గేయాలు అధికంగా రచించినారు. అవి వారి స్వీయరచన. ఆ విధంగా ఈ సౌందర్యలహరి అష్టోత్తర సంఖ్యా నిబద్ధమైనది.

ఒక విశేషం : ఈ రచనలో ప్రతి శ్లోకానికీ సంప్రదాయసిద్ధంగా ప్రసిద్ధిపొందిన బీజాక్షరం యంత్రం శ్రీ గురూజీ గ్రహించారు. అంతటితో వారు తృప్తి పడలేదు. పరమేశ్వరి సౌందర్యాన్ని శంకరులు వర్ణించిన శ్లోకాల భావాన్ని చక్కగా భావించి వారే స్వయంగా వాటికి చిత్రాలు కూడా రచించారు. పాఠకులకు హావభావప్రదర్శన పూర్వకంగా అమ్మ సౌందర్య వైభవాన్ని అనుభవింప చేస్తున్నారు. అది శ్రీ గురూజీ గారి విలక్షణమైన ప్రతిభ. శ్రీ గురూజీ వారి జీవిత సర్వస్వాన్నీ ఆధ్యాత్మికసాధనతోబాటు వ్యవహార నిర్వహణకి అంకితం చేసుకొన్న ధన్యచరిత్రులు. వారి ప్రతి ఆలోచన ఏదో విధంగా జీవన నిర్వహణకి చెందుతుంది. అది వారి ప్రత్యేకత. సౌందర్యలహరిలోని శ్లోకాల తాత్పర్యం గ్రహించి తమ నిర్వహణ రంగానికి అన్వయిస్తూ యంత్రరచన చేయడం వారి ప్రత్యేకత. ఆ రంగంలో ఉన్నవారికి ఆ రచన రసాయనంగా ఆస్వాద్యమవుతుంది. సౌందర్యలహరిలోని శ్లోకాలకి నిర్వహణ రంగానికి చెందిన అంశాలతో సమన్వయించి వ్యాఖ్యానించడం వారి అనిదంపూర్వమైన ప్రతిభకి తార్కాణం.

ఈ సౌందర్యలహరి అనువాదంలో సృష్టిచక్ర దర్శనము, శ్రీచక్రరూప దర్శనము, శ్రీచక్ర సమగ్ర రహస్య కిరణదర్శనము, శ్రీచక్ర భావార్థము, సిద్ధిమార్గము, దివ్యదర్శన సాధనామార్గ అష్టోత్తరశత మందారమాల, పంచదశీమంత్రము, పంచదశాక్షరీ కవచము, శ్రీపరమేశ్వరి కుండలినీరూప దర్శనము, చక్రదర్శనము, శ్రీలలితా సహస్రనామములు, కుండలినీ దర్శనము, శ్రీలలితా సహస్రనామములు కళలు, శ్రీచక్రము-కుండలినీ శక్తులు, దేహము, అక్షరముల సమన్వయ స్వరూపము, శ్రీచక్ర కుండలినీ శక్తుల సమన్వయము, కుండలినీ ప్రాణాయామము, జీవనముతో కుండలినీ జాగృతి, శ్రీదేవి శిఖనఖ పర్యంత వర్ణనము, శ్రీలలితాసహస్రనామములలో శ్రీదేవి అద్భుత సౌందర్యవర్ణనము, శ్రీలలితాదేవి శిఖనఖ పర్యంత సుందరి విగ్రహ స్వరూపము అనే అంశాలు కేవలం గురూజీ స్వోపజ్ఞకములే.

సమాధినిష్ఠులై మంత్ర తంత్ర రహస్యములు తెలుసుకొనిన వారికి మాత్రమే వివిధ కోణాలతో ఆవిధంగా పరిశీలించడం సాధ్యమౌతుంది. బహుగ్రంథ పరిశీలన దక్షత, ఆత్మానుభూతి, వైమర్శక వైదగ్ధ్యం అనే గుణాలుగలవారు మాత్రమే వాటిని ఆవిధంగా పట్టికలలో నిరూపింపగలరు. అది శ్రీ గురూజీలోని విలక్షణమైన ప్రతిభా ఫలం.

సంస్కృతభాషలో ప్రవేశంలేనివారికి సౌందర్యలహరిలోని శ్లోకాల సారాన్ని గ్రహించడంలో శ్రీ గురూజీ గావించిన ఆంధ్ర ఆంగ్ల అనువాదాలు రెండూ ఎంతో సహకరిస్తాయి. తెలుగు అనువాదం ఎంతో సరళంగా సర్వజనసుగమంగా సాగింది.

త్రిపురాసుర సంహారం నాటి పరమేశ్వరునిలో పరమేశ్వరి అహంకార స్వరూపిణి. అప్పటి అందమైన ఆమె రూపాన్ని దర్శింపజేయుమని శంకరభగవత్పాదులు "క్వణత్ కాంచీదామా కలాకలభ కుంభస్తననతా.... (7 శ్లో॥) అనే శ్లోకంలో ప్రార్థించారు.

దాన్ని గురూజీ ఇలా తెనిగించారు.

మెరయు మణుల గజ్జెల మొలనూలు తోడ, కరి కుంభముల బోలు పాలిండ్ల తోడ
సన్నగిల్లిన సొబగైన నడుముతోడ, శరత్కాల చంద్రుని బోలు వదనమ్ము తోడ
ధనువు బాణము పాశమ్ము అంకుశముతోడ, వాటిని ధరించిన కరములు నాల్గింటితోడ
పురములు గూల్చిన వాని అహంరూపమైన, దేవి మాముందు సాక్షాత్కారించుగాక

పరిక్షీణా మధ్యే అనే పదాలు అందంగా "సన్నగిల్లిన సొబగైన నడుముతోడ" అని తెనుగు నుడికారంతో అనువదింపబడ్డాయి. నః పురస్తాత్ అనే దాని తాత్పర్యాన్ని గురూజీ "దేవి మాముందు సాక్షాత్కారించుగాక" అని అనువదించినారు. అనువాదంలో ఒక భక్తుని ఆర్తి చక్కగా ఆవిష్కరింపబడింది.

అమ్మ రూపాన్ని వర్ణించి ఒక్కసారి నీకు నమస్కరిస్తే చాలు. కవితాధార ఇస్తావుగదా అని శంకరులు "శరజ్యోత్నాశుద్ధాం శశియుత జటాజూట మకుటామ్..... (15 శ్లో) అని అమ్మను స్తుతించారు. దాన్ని గురూజీ ఇలా తెలుగులో విశదీకరించారు.

శరత్ జ్యోత్స్నవలె శుద్ధమైన తేజోరాశి, శశియుత జటాజూట మకుటము ధరించు దేవి
వరము, త్రాసత్రాణముల రెంటి గూడి, స్ఫటిక మణిమాల పుస్తకము చేతుల ధరించు
నిన్ను ఒకసారియైన మ్రొక్కినంత ద్రాక్ష మధు క్షీర ధారల తీపి కలుగు వాక్ ధురీణత్వము సరికలుగుచుండు.

శశియుత జటాజూటమకుటామ్ అనే సమాసాన్ని గురూజీ అందంగా "శశియుత జటాజూట మకుటము ధరించు దేవి" అని యధాతథంగా గ్రహించారు. మధురిమ శబ్దానికి తీపి అనే తెనుగుపదం చక్కని అనువాదం. ఆమాధుర్యం ఆస్వాద్యమవుతోంది.

శంకర భగవత్పాదులు పరమేశ్వరి ప్రత్యంగవర్ణన గావిస్తూ నాభిని (1) గంగానదిలో సుడి (2) స్తనాలు అనే మొగ్గలుగల రోమావళి అనే లతకు పాదు (3) మన్మథుని హోమకుండం (4) రతీదేవి కేళీగృహం (5) పరమేశ్వరుని నేత్ర సిద్ధికి బిలద్వారం అని కల్పనాసనాథంగా అద్భుతంగా సంభావించారు. శ్రీ గురూజీ ఆ శ్లోకభావాన్ని ఇలా అందించారు (78 శ్లో).

గిరిసుతా! నీ నాభి స్థిరమైన గంగావర్తమ్ము చూడ
స్తనముకుళముల రోమావళి తీగపాదు గూడ
కుసుమ శర తేజమునకు హోమగుండమ్ము చూడ
చెప్పశక్యముగాని రతిదేవి లీలాగారమ్ము చూడ

గిరీశుని నేత్ర తపస్సిద్ధికి గుహ ద్వారమ్ము గూడ

రోమావళి తీగపాదు అనడం సహజత్వంతో కూడిన రచన. గుహాద్వారము అని బిలద్వారాన్ని గురూజీ తెనిగించారు.

పరమేశ్వరి పరబ్రహ్మమహిషి. అనపాయిని. అవిభక్తదేహ. ఆస్వామి సన్నిధిలో తానే సమస్త విశ్వవ్యాపారాలు నిర్వహిస్తూ ఉంటుంది. దాని మహిమకు హద్దులేదు. విశ్వం సర్వాన్నీ గిరగిరా త్రిప్పుతోంది. ఆ తల్లిని ఆది శంకరులు సరస్వతి లక్ష్మి పార్వతి అనే ముగ్గురికంటే వేరైన నాల్గవ విశిష్టమూర్తి "గిరామాహుర్దేవీం ద్రుహిణ గృహిణీమ్" (97 శ్లో) అని అభివర్ణించారు. దానికి శ్రీ గురూజీ అనువాదం ఇలా సాగింది.

పరబ్రహ్మ మహిషీ! సృష్టికర్త గృహిణి వాణి
మరి శ్రీహరి యొక్క పత్ని పద్మ
హరుని సహధర్మచారిణి అద్రితనయ
విశ్వమును భ్రమచేయు తురీయ నిస్సీమ మహిమగల పరాదేవివీవు.

మూల విధేయమైన అనువాదం. భావం స్పష్టంగా ఆవిష్కరింపబడుతోంది.

శంకరదేశికులు గ్రంథం మధ్యలో అమ్మని ప్రతి వ్యక్తీ ప్రార్థింపవలసిన పద్ధతిని "జపో జల్పః శిల్పం సకలమపి ముద్రావిరచనా...." (శ్లో 27) అని వర్ణించారు. నిత్యం పారాయణ చేసుకొంటూ ఆచరణలో పెట్టుకోదగ్గ శ్లోకం. ఇది గ్రంథాంత మందుండ వలసిన శ్లోకం. గురూజీ దీన్ని ఇలా తెలుగులో వివరించారు.

నా పలుకులు నీ మంత్ర జపమగును గాక, నా చేష్టలు నీముందు ముద్రలగును గాక
నా గమనములు నీకు ప్రదక్షిణలగును గాక, నా అశనాదులు నీకు ఆహుతి యగును గాక
నా సంవేశములు నీకు ప్రణామములగును గాక, నా సుఖ విలాసములు నీకు సపర్యలగును గాక
ఇట్లు నే జేయుపనులు ఏవైనగాని ఆత్మార్పణములే నీకవి యగునుగాక

శ్లోకంలోని సారాన్ని అనువైన పదాలతోనే శ్రీ గురూజీ చక్కగా వివరించారు.

శ్రీ నారాయణ గురూజీ నూట ఎనిమిది శ్లోకాలు రచనగా సౌందర్యలహరిని తీర్చిదిద్దాలన్న సత్సంకల్పంతో బరోడా సంస్థానములో లభించిన ఒక అధికశ్లోకంతో పాటు (104) తాము స్వయము అధికంగా నాలుగు (105, 106, 107, 108) గేయాలు అమ్మనుద్దేశించి రచించారు. వాటి భావం శంకరదేశికుల శ్లోకాల తాత్పర్యంతో తులతూగేటట్లు ఉండడం విశేషం.

పార్వతీపరమేశ్వరులు అభిన్నులు. "శివశక్త్యోః అభేధః" అని శాక్తాద్వైతం. అంతః ప్రేరణచే శ్రీ గురూజీ పార్వతీ పరమేశ్వరుల అభిన్నతని పరస్పర ప్రతిబింబములుగా ఇలా భావన చేసారు **(106)**.

అ ఉ మ లు కూడి ఓంకారము శివుడగుచునుండు
ఉ మ అ లు కూడి ఉమాకారము నీవగుచునుండు
ఓంకారము ఉమాకారము పరస్పర అనురూప ప్రతిబింబములు చూడ
దేవీ! శివుడు, నీవు పరస్పర అనురూప ప్రతిబింబములు గూడ***

భావం అద్భుతమైనది. ప్రతిబింబతౌల్యం అనుపమం. అది అనుభవైకవేద్యం. సమాధి సాధ్యం. అనురూప ప్రతిబింబములు అనటం అపూర్వము, ఆశ్చర్యకరము. అది శ్రీ నారాయణ గురూజీ ప్రత్యేకత.

ఈ విధంగా శ్రీ గట్టు నారాయణ గురూజీ తమ శ్రీమతి గారి ప్రేరణచే "శివః శక్త్యాయుక్తో యది భవతి శక్తః ప్రభవితుమ్" అనే జగద్గురు శంకర భగవత్పాదుల సిద్ధాంతాన్ని అనుసరించి అనితర సాధ్యమైన ప్రతిభతో అష్టోత్తర మందారమాలని జగన్మాత కంఠాభరణంగా సమర్పించినారు. ఇప్పటి వరకు ఇటువంటి రచన వచ్చిన జాడ గానరాదు. ఇక ముందు రాగలదని ఊహింపశక్యంగాదు. పాఠకులు ఆస్వాదించి తరింతురుగాక! శ్రీ గురూజీ వాగ్దేవతా వరివస్య ఈమార్గంలోనే కొనసాగుగాక!

శుభం భూయాత్

విద్వజ్జన విధేయుడు

వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి

తేది : **07-06-2017**

ఆచార్య సార్వభౌమ, విజ్ఞాన వివేకభూషణ, ఆంధ్రరత్న శ్రీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారు తెలుగులోను, సంస్కృతములోను **Ph.D.** స్వీకరించి ఆంధ్రా యూనివర్సిటీలో ఆచార్యులుగా, తెలుగుశాఖాధ్యక్షులుగా యోగదానము చేసినారు. ఆయన భారతంలో శాంతిపర్వం, శివానందలహరి వ్యాఖ్య, సౌందర్యలహరి వ్యాఖ్య, అధ్యాత్మరామాయణము, రామాయణ ప్రసంగలహరి, ఆదిశంకరుల ఐదు ప్రకరణములు, రామాయణంలో పురుషార్థాలు మొదలైన అనేక ఉత్తమ రచనలు చేసినారు. వారు శ్రీ కంచికామకోటి మహాసంస్థానము వారి సువర్ణలలాటము, శ్రీ గణపతి సచ్చిదానంద సరస్వతి వారిచే సువర్ణకంకణము మరియ ఎన్నియో పురస్కారములులందినారు. విద్యా సంపన్నురాలైన ఆయన సతీమణి ప్రభావతిగారితో ఆశ్రమ సదృశమైన వారి స్వగృహము 'శారదా పీఠము'లో దైవోపాసనలో బ్రహ్మచింతనతో మహర్షి జీవనములో వున్న పవిత్రాత్ములు. ఈ దివ్యదంపతుల సుజననారాయణుల సంబంధము ఆత్మీయము, పరస్పర ప్రేమాభిమాన గౌరవ సహితము.

స్వతంత్ర వ్యాఖ్య

పూర్ణవిద్యానిధి, జ్ఞానకులపతి
శ్రీకుప్పా వేంకటకృష్ణమూర్తి
విద్యాధికారి, అవధూతదత్తపీఠము
మైసూరు - 570025

సౌందర్యలహరికి ఎన్ని వేల అనువాదాలు, వివరణలు, వ్యాఖ్యలు, వచ్చాయో చెప్పలేము. ముఖ్యంగా తెలుగు వంటి ప్రాంతీయభాషలలో వచ్చిన అనువాదాలు గానీ, వివరణలు గానీ, అన్నీ సంస్కృతవ్యాఖ్యానాల మీద ఆధారపడి విచ్చుకున్నవే. వాటిలో వాక్యవిన్యాసంలో కొత్తదనం ఉంటుందేమో గాని, విషయవిన్యాసంలో కొత్తదనం ఎక్కడినుంచి వస్తుంది? ఉదాహరణకు, "సుధాధారాసారైః " అనే పదో శ్లోకం తీసుకుందాం. దీనికి ఎవరు వేసినా షట్కోణయంత్రాన్ని వేసి ఆ కోణాలలో అవే బీజాక్షరాలను నిక్షేపించగలరే గాని, నూతన యంత్రాలను సృష్టించలేరు గదా! మరి ఇలాంటి చర్వితచర్వణ వ్యవహారానికి శ్రీనారాయణ గురూజీ ఎందుకు పూనుకున్నట్టు?

ఒకే పేజీలో శ్లోకాన్ని సంస్కృతం, తెలుగు, గుజరాతీ, హిందీ, ఇంగ్లీషు అక్షరాలలో ఆయా భాషానువాద సహితంగా సమకూర్చారు. తెలుగులో, ఆంగ్లంలో అనువాదాలను నారాయణ గురూజీగారు వచనకవితారీతిలో రూపొందించారు. అంతమాత్రంచేత ఈ గ్రంథానికి నవీనత్వం రాగలదా? స్వకీయత్వం రాగలదా?

ఈ దృష్టితో చూచినప్పుడు ఏ పాఠకుడికైనా ఈ గ్రంథంలో కొట్టవచ్చినట్టు కనిపించే అంశాలు మూడు. వాటిలో సర్వోత్తమమైనది గురూజీగారి ఆంగ్లయంత్ర రచన. ప్రతి పురాతన యంత్రానికీ ప్రక్కన గురూజీగారు తమ స్వీయోపజ్ఞతో సంస్కృత బీజాక్షరాల స్థానంలో ఆంగ్ల పదాలను వినియోగించి నిర్మించిన నూతన యంత్రాలు పాఠకుడి దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షించి తీరుతాయి.

ఈ యంత్రాలు ఆధునిక వ్యాపార నిర్వాహణ యంత్రాలా? లేక ఆంతరంగిక ఆధ్యాత్మిక నిర్వహణ యంత్రాలా? చాలా చోట్ల ఈ యంత్రాలు పై రెంటికి సమ్మేళనాలు. కొన్ని చోట్ల తమ ఆంగ్ల యంత్రాలకు గురూజీగారు పాఠాంతరాలను కూడా సంతరించారు. ఇందాక ప్రస్తావించుకున్న పదవ సంఖ్య శ్లోకమే దీనికి ఒక ఉదాహరణం.

ఇక గురూజీ రచనలోని మరొక నూతన పార్శ్వం, రేఖాచిత్ర నిర్మాణం. ఇది సౌందర్యలహరిలోని 42వ శ్లోకంనుంచి ప్రారంభమౌతుంది. శంకర భగవత్పాదులు ఆ శ్లోకంనుంచే అమ్మవారి సాకార వర్ణనను ప్రారంభించారు. శ్రీగురూజీ అక్కడినుంచే తమ రేఖాచిత్ర నిర్మాణ కౌశలాన్ని ప్రదర్శించారు. ఉదాహరణకు 47వ శ్లోకం చూడండి. అక్కడ మూల శ్లోకంలోని భావమంతా నాలుగైదు రేఖలలోకి వొదిగిపోయింది.

ఈ శైలి చిత్రకారులలో సుప్రసిద్ధులైన బాపుగారిది. బాపుగారి పరిణతి అంతా ఈ చిత్రాలలోకి వచ్చిందని నేను ప్రకటించలేను గాని, దారి మాత్రం అదే అని చెప్పగలను. ఎప్పుడో ఇంజనీరింగ్ చదువుకునే రోజులలో వేసిన డ్రాయింగుల అనుభవం ఇలా చిత్రలేఖన రీతిలోకి రావడం అమ్మవారి విలాసం కాక మరేమిటి?

ఇక మూడో ప్రత్యేకాంశం, శ్రీ గురూజీ గారు నిర్మించిన తులనాత్మక పరిశీలనా పట్టికలు. ఇవి గురూజీగారి గ్రంథాలలో సామాన్యంగా దర్శనమిచ్చే ప్రక్రియలే. ఈ గ్రంథంలో అవి ఒకింత విస్తారంగా కనిపిస్తున్నాయి. ఉదాహరణకు **63** నుంచి **67** దాకా గల పేజీలలో గల "శ్రీచక్ర సమగ్ర రహస్యకిరణ దర్శనము" ను చూడండి. ఇలాంటి పట్టికలు ఈ గ్రంథంలో మనకు అనేకం దర్శనమిస్తాయి.

ఈ మూడు అంశాలు చాలవా, ఈ గ్రంథం సాధారణ అనుకరణ గ్రంథకోటిలోనికి చేరదని నిరూపించడానికి?

ఈ గ్రంథంలో ఇన్ని విశేషాలు ఉన్నాయి కాబట్టే ఈ గ్రంథం సిద్ధం కావటానికి **25** సంవత్సరాలు పట్టిందని అమ్మగారు సుజనమ్మగారు "శ్రీ దుర్గా దర్శనము" అనే పేరుతో రాసిన మలిపలుకులలో ప్రస్తావించారు.

శ్రీ గురూజీగారు బ్రహ్మసూత్ర వివరణ రాయటానికే **12** సంవత్సరాలు పట్టిందన్నారు. దానికి రెట్టింపు కాలం ఈ గ్రంథం రాయటానికి పట్టడమే ఈ గ్రంథంలోని ఔన్నత్యాన్ని మనకి ఎత్తి చూపుతోంది.

ఇట్టి అమూల్య స్వతంత్ర సౌందర్యలహరీవ్యాఖ్యాన గ్రంథాన్ని లోకార్పణ చేస్తున్న శ్రీనారాయణ గురూజీగారి గురుత్వానికి నమోవాకాలు అర్పిస్తూ.....

జయగురుదత్త

భవదీయుడు

మైసూరు
17.05.2017

కుప్పా వేంకటకృష్ణమూర్తి

పూర్ణవిద్యానిధి, జ్ఞానకులపతి, ఆచార్య కుప్పా వేంకటకృష్ణమూర్తి గారు సంస్కృతము, తెలుగు, ఆంగ్లభాషలలో పేరెన్నికగల నిష్ణాతులు మరియు వేదవేదాంగపారంగతులు. ఆయన గణపతి సచ్చిదానంద స్వాములవారి అవధూత దత్తపీఠములో విద్యాధికారి, భక్తిమాల అనే మాసపత్రికకు ముఖ్య సంపాదకులు మరియు **School of Vedic Research** లో ప్రాచార్యులు. ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి పురస్కారము మరియు ఎన్నియో పురస్కారములు స్వీకరించినారు. ఆయన శ్రీ గణపతి సచ్చిదానంద స్వాముల వారి జీవనచరిత్రతో పాటు సంస్కృతములో, తెలుగులో, ఆంగ్లములో **36** పుస్తకములు రచించిన మహానుభావులు.

SAUNDARYALAHARI - WAVE OF TRANSCENDENTAL BLISS & BEAUTY

I prostrate at the feet of my venerableparents. Fortunate to have been blessed with this physical body and then been given the spiritual birth too. I am indebted to my mother who initiated me into Devi worship. I am ever indebted to my father who initiated me further on this spiritual journey .Both of them have been instrumental in making my life purposeful. Each day I thank them for showering me with abundant love and grace and giving me the opportunity to serve and worship the divine mother LalithaMaha Tripura Sundari. The Lalithasahasranama says that there is absolute non duality between the Guru, deity and mantra, further it is for the shishya to identify this non duality and experience the bliss.

LAUHITYA NIRJITHA JAPAKUSUMANURAGAM,
PASHAMKUSHAM DHANURISHOONAPIDHARAYANTIM,
TAMREKSHANAAM ARUNAMALYA VISHESHABHUSHAM,
TAMBULA POORITHA MUKHEEM TRIPURAAM NAMAMI.

Endowed with the redness of a hibiscus flower defeating the red hue of a ruby ,
Bearing a Noose,Goad ,Sugarcane bow and arrows ,
Endowed with red lotus like eyes, adorning exquisite ornamental garlands bright red as the twilight Sun, Having the juice of piper betel leaves, catechu and Areca nuts brimming and over spread in her mouth which is the original source of utterances of all Mantras and Vedas, Residing in the trinities of

1. **The Mind which is the internal organ of perception & cognition, the Intellect which is perception and the Heart which is the seat of Intellect.**
2. **The Ida which is the Parasympathetic nerve, the Pingala which is the Sympathetic nerve and the Sushumna.**
3. **The Satva,Rajas and Tamas.**
4. **The Knowledge, Knower and that to be known.**
5. **The Meditation, meditative and meditator.**

I SURENDER MYSELF TO MOTHER TRIPURA.

The above meditative verse is the meditative verse of SAUNDARYALAHARI. Sri AdiShankara has extolled and invoked the divine mother Sri LalitaMahaTripurasundari in the Sri Saundaryalahari which is a divine hymn dedicated to the supremacy of the feminine aspect of the Parabrahman. This divine composition is an integral hymn for the shaakta cult and it expounds the worship of the Supreme Being in the form of the Mother of the Universe. Saundaryalahari is a hymn which consists of 100 slokas in two sets, the former set of 41 verses is known as the Anandalahari – Wave of transcendental bliss and the later 59 verses is familiarly known as Saundaryalahari- Wave of Transcendental beauty. The entire set of 100 shlokas is famously known as the Saundaryalahari. Amongst the many principle doctrines and formularies for the worship of ShriLalita Maha Tripura Sundari, Sri Saundaryalahari is pre-eminent one. This poetic invocation is exceedingly supreme and most elaborately praised. Sri Sankara has sketched the transcendental blissful beauty of divine mother in all shades, The Primordial Creatrix, Kundalini, Shodashi, Tuhinagirikanye- daughter, loving mother and Sadaashivakutumbini.

Divine Mother is worshipped and extolled by one & all, Able and Unable, Competent and Incompetent, Experts and Amateurs, Clever and Simpletons, Fit and Unfit, Knowledgeable and Ignorant, Scholars and Laymen, Righthand and Lefthand rituals. The Lalitasahasranama describes her as Dakshina-adakshinaraadhyaa. Singlepointed devotion of a sincere aspirant confers both Bhoga& Moksha, bestowing the four purushaarthas of life viz. Dharma, Artha, Kaama ,Moksha. It dispels all the ailments physical, emotional, mental and spiritual, blessing the aspirant with allround prosperity &fortune. Lastly it confers the status of the final emancipation which is the detachment of the Soul from the matter in identification of the Supreme spirit- Anarghyakaivalyapadam.

Divine Mother is the personification and embodiment of the Knowledge of the soul & supreme spirit – AATMAVIDHYA. She is SRIVIDHYA, BRAHMAVIDHYA, SRISHODASHAAKSHARIVIDHYA,Enlightening in the form of the sacred fifteen syllabled Panchadashaakshari which is the source of all mantras and the sacred doctrine in the worship of the SRICHAKRA.

The SriChakra is the diagrammatic ,geometric representation of Shiva - Shakti in the Macrocosm as well as the Microcosm. Divine Mother is Srichakrarajanilaya and it is her abode in the Yantric form. The Bindu

Chakra which is the innermost central point enclosed in an inverted triangle represents Shiva Shakti in union or stage of creation. Mother Mahatripurasundari is Vimarsharoopini and manifests as the Primordial Power of the Supreme spirit Pure Conciousness,Prakasha. Within him the indivisibly united power to objectify the Primordial Power, the deliberation –a change of successful progression which is the seed from which sprouts the entire creation of Universes. Hence, Shivashaktyayuktoitibeejam. The Primordial Mother Mahatripurasundari resides in the triads of Icchashakti, Gyanashakti&Kriyashakti; Nada, Bindu&Kala; Manas, chitta&buddhi; Ida, Pingala&Sushumna; Sattva , Rajas &Tamas; Gyana, Gyatru&Gneya ; Dhyana, Dhyatru and Dhyeya.

Worship of divine Mother LalitaMahaTripurasundari is both Bahiryaaga-external and Antaryaaga-internal.Bahiryaaga is through Upachara, mantrajapa and Srichakraarchana. Antaryaaga is above all the external rituals and involves paraamantrajapa and meditation on the energycenters or chakras of the body and Kundalini. The first 41 verses of the Wave of Transcendental bliss reflects Antaryaaga, meditative invocation in the heart chakra and awakening the kundalini from the serpentine slumber in the Root chakra/solar plexus , ascending to the thousand petalledSahasrara chakra while piercing through the six energy centers staging the union of Consciousness and Energy. Radiant as Conscious Energy in the thousand petalledSahasrarachakra , showering the rain of nectarine radiance and drenching the manifested body with the shower of liberating drink of eternal bliss fulfilling the purpose of life. Finally descends back to the root chakra. The Vidhya of Devi is revealed in verses 32 and 33 respectively. In the second segment of 59 verses, Wave of Transcendental beauty, Sri Shankara describes the inexplicable beauty of Mahatripurasundari for those who can't perform the Antaryaaga which is nirgunopasana. These 59 verses advocate sagunopasana. Mother Divine is beautifully described from head to toe –shikhanakhaparyantam. Every single verse of Saundaryalahari is a Mahamantra which is represented by its own mandala, beeja, prayoga and benefits.

Fortunate are those whom Mother Divine chooses to shower her blessings and eternal grace. Amma and Guruji are her ardently beloved chosen to worship, adore, extol and serve. Mother Divine is Samaganapriya and true to this,Amma has extolled her for many years, now through the Saundaryalahari, each shloka tuned in a different raga, a total of 100 shlokas in 100 ragas imparted to her by her guru. Amma is a fervent devotee of mother divine and lovingly offers her prayer seach day with singlepointed devotion. It seems

that Divine Mother chose to dwell in their residence in answer to the Samagaanayaaga of Amma and Vedantayaaga of Sri Guruji.

Saundaryalahari has been translated and commented on by many seers. It is a subject of depth and only learned, blessed few can even attempt to write about it. Sri Guruji is few of them who has translated the Saundaryalahari in both Telugu and English. He has put forth how the Divine Mother has manifested in his life through the authors note in 'TatankaMahima'.

Sri Guruji is a magician with his pen and translations both in Telugu and English is a flow of beautiful poems in language easily graspable, retaining the originality of the Sanskrit verses. Each verse is titled with a perfect, precise and eye catching heading. The heading itself explains the essence at the heart of each verse which is complimented by the original mandala with beeja mantra. Sri Guruji has explained pictorially the application of each mandala and created a practical yantra. Commencing from 42nd to 100th shlokas which describes the physical beauty of Divine Mother , Sri Guruji has surpassed great artists with his extraordinary paintings corresponding to each verse.

The eleventh verse of Saundaryalahari, chaturbihisrikanthaihi… explains the formation of the Srichakra which is the dwelling abode of Divine Mother Tripurasundari . Sri Guruji has explained theSupreme Cycle step by step. I am at loss of words to pen down how extraordinarily and creatively this has been achieved. I request all sincere aspirants to go through each and every illustration carefully, one will be bewildered and elated. Diagramatic explanation of the Supreme cycle –Srishti ,Stithi, Laya&Tirodhanamu and the bindumandala which is infinite is exeptional. The Srishti chakra darshana is the poetic expression of the Supreme cycle. Sri Guruji has explained lucidly the formation of Sri Chakra, the nine avarnas and the 108 yoginis stationed in there. He has beautifully correlated the Sri Chakra and it's reference in the LalitaSahasranama. The most authentic compilation of Sri Guruji is the Sri Chakra SamagraKiranaDarshanam which is a handy tool for a sincere aspirant. This tabulation is a compilation of the Bahiryaaga done in the Sri Chakra and the Sri Chakra Nyasa &Bhavanopanishad. One of the most practical applications of the Sri Chakra upasana is the DivyadarshanaSadhanaMargaAshtottaraShataMandaramulu. Sri Guruji has simply expressed that to experience the divine one has to become divine and listed 108 qualities that a sincere aspirant has to inculcate to experience the ultimate grace and love of Mahatripurasundari. At the conclusion

of the Anandalahari and prior to the commencement of Saundaryalahari ,SriGuruji has demonstrated the Sri ParameshwariKundaliniRoopaDarshanamu which elaborates on the Kundaliniswaroopa in the Lalitasahasranama. Also the tabulations of the shat chakras are insightful. The original text of Saundaryalahari has 100 verses but there are additional 4 verses composed which are not included in the hymn. Sri Guruji has composed additional 4 verses to make it 108 , a AshtottaraShataMandaramala. The correlation of AUM&UMA, Ardhanareeshwara & Ardhanareshwari and PoornaNariNareshwar is illustrated. Mother is neither male nor female or neuter but she is Parabrahmaswaroopini ,SriShivaa Shivashaktyai kyaroopiniLalitambika.

The translations in Hindi by Sri Piyushbhaiji Dave and in Gujarati by Sri Hasmukhbhaiji are beautifully versed. The translations are easily followed retaining the originality. SmtPadmaji has put in lot of hard work in editing and formatting it. Only blessed souls are chosen by the Divine Mother to accomplish her feat.

This authentic offering of Saundaryalahari by Sri Amma –Guruji at the lotus feet of the divine mother is a reflectionof Atmaarpana. Wishing all the readers a great transcendental journey in experiencing the bliss and beauty of Divine Mother LalitaMahatripurasundari.

Sarvam Sri Mahakali Mahalakshmi Mahasaraswati Trishaktiswaroopa Sri Lalita charanaravinda arpanamastu.

Sri Guru charanaravindaarpanamastu.

_ Shailaja Mahadev Suvarna

Smt. Shailaja Mahadev is a Post Graduate in the fields of Biological Science and Education. She has deep studies in Music, Vastu and Astrology. She is a practitioner of Sri Vidya and has written commentary on Sri Lalitha Sahasranama in English. She knows all 100 shlokas of Soundaryalahari by-heart alongwith the 100 ragas as learnt from her Gurus Smt. Rajalaxmi Srinivasan and her mother Smt. Sujanadevi.

27th February, 2017

GRACE OF DIVINE MOTHER

Salutations to my parents. Jagatah Pitarau Vande Paravati Parameshwarau. Om Shri Sainathaya Namah.

I bow to the Supreme Mother – The parashakti taking refuge in whom the divine trinity is able to carry out the activity of creation, sustenance and dissolution of the universe.

I am highly grateful to my father, Guruji Shri Narayana for giving me an opportunity to pen a foreword to his magnificent treatise on the Soundarya Lahiri. It is with a sense of humility and a full awareness of my limitations in terms of knowledge (Jnana), discipline (Sadhana) and devotion (Bhakti) that I approach this task.

Jagadguru Shri Adi Shankacharya was a propounder of the "Advaita" philosophy. Advaita preaches about the underlying non-dual reality which is the substratum on which the phenomenal world (characterised by diversity, movement and change) is superimposed. According to this philosophy, the phenomenal world is a "Mitthya" an illusion which persists as long as the individual soul is under the influence of "Avidya" (ignorance). The ultimate reality (the substratum) called "Brahman" on the other hand is changeless, formless, without attributes and beyond time. "Advaita" also goes one step further and states that in essence the individual soul is one with the ultimate reality. Difference of the individual soul and the ultimate reality is only an appearance which vanishes with the dawn of true knowledge.

Advaita with its emphasis on the underlying unity behind the diversity of the phenomenal world and the inherent divinity of the individual soul is intellectually appealing. However, it is a fact that all of us have to live our daily lives in the phenomenal world of movement, change, multiplicity and diversity with its attendant joys and sorrows where we are made aware of our limitations day in and day out. Also, there is an enticing pattern in the universe which is governed by stunningly elegant and precise natural laws which posit the existence of an"intelligent dynamic creative force" apart from the motionless, attributeless and timeless "Brahman". This creative force / energy is known as " Shakti". In the language of physics, "Brahman" can be thought of as "potential" which by itself is motionless and homogenous but is the source of all

motion and diversity. “Shakti” on the other hand is the “Kinetic Energy” which is characterised by motion, dynamism and change. As students of physics know, “potential” is a useful concept but it is kinetic energy and its effects which we experience. Paradoxically, the path of attaining the motionless, changeless and non-evolving Brahman involves a movement, change and evolution on the part of the individual soul to a higher spiritual plane from where he / she can experience the unity with divinity. This movement, evolution and change requires the full harnessing of the creative energy within us. The best way of harnessing the creative energy is by way of devotion and reverence to the creative energy. Devotion requires an object towards which the devotee can focus his attention. The “Shakta tradition” visualises the primal creative energy in the form of the divine mother, Parashakti.

The Saundarya Lahari of Jagadguru Shri Adi Shankara is an important tantric text which is an ode to the divine mother Shakti. The problem is that traditionally Shakti worship comprises of elaborate rituals, esoteric concepts, complex mechanisms called “yantras” and “ mandalas” which can confound scholars and laymen both. The Saundarya Lahari despite its lyrical poetry is no exception. This is the reason why this text has been confined to scholars and “Shri Vidya Upasakas” and has been beyond the reach of common folk like many of us who do not have the intellectual capability or devotion required for deriving the benefits of this work, as Sri Adi Shankaracharya states in the first verse of Saundarya Lahari, “pranantum stotum va katham akruta punyah Prabhavati – without meritorious deeds, who can extole the divine mother?. This is where the current work of Shri Guruji on Saundarya Lahiri is refreshingly different and fills an acute gap.

Firstly, this work like all of Guruji’s writings is rooted in personal experience which he has described vividly in the book. The fact that he has personally experienced the grace of the divine mother will be evident to anyone who reads the book with even a little care and attention.

It requires deep insight to express the meanings of the original text. Sh. Guruji comes forth with precise English equivalents for the Sanskrit terms of the original text. To cite an example, in verse seven, the divine mother is called the “Aaho purushika” of Shiva. This is normally translated as “pride of Shiva”. However, the translation given by Guruji is “alter ego personality of Shiva – the destroyer of three cities”. This translation of “Aaho purushika” strikes one by its sheer impact. Similarly in the second verse, “Pankey Ruha” is translated as “Elemental Dust”. Hence the translation of the first paragraph of the verse reads

"Wearing an element of dust authors the worlds, creator the great". We see how apt the translation "Elemental Dust" is in the context of creation.

2. ఆది యుండునూ, మధ్య యుండునూ
అంతముండునూ, దేహానికెప్పుడూ
3. జరిగిపోయినా, జరుగుచుండెడి
జరుగపోయెడి, చరిత్రయుండునూ
4. తామసముండునూ, రాజసముండునూ
సత్త్వముండునూ, నీదు యందునా
5. నీకు శక్తి కలదురా, మూడు గుణములా
చైతన్యముండురా, మూడు రీతులా
6. నీదు యందునా, సౌభాగ్యముండునూ
బుద్ధి యుండునూ, బలము ఉండునూ
7. నీదు యందునా, తెలివి కలదురా
ఎరుక కలదురా, స్ఫూర్తి కలదురా
8. ఆ విధముగా, నీవు చూడగా
మూడు శక్తులా, త్రికోణమౌదురా
9. నీ శక్తి యందునా, చైతన్యముండురా
చైతన్యమందునా, శక్తియుండురా
10. చైతన్య శక్తులందునా, మూడు ఉండురా
మూటి యందునా, నాల్గు ఉండురా
11. నీ శక్తి యందునా, మూడు శక్తులు
మూటి మధ్యను, చైతన్యముండురా
12. లక్ష్మికలదురా, విద్యకలదురా
బలము కలదురా, నీవె పరమ పురుషుడు
13. నీ చైతన్యమందునా, మూడు ఎరుకలు
మూటి మధ్యనా, శక్తి యుండునూ
14. కర్తనీవయా, విష్ణునీవయా
శివుడు నీవయా, పరమశక్తి నీవయా
15. పరమ శక్తిగా, నాల్గు నీవయా
పరమ పురుషుడై, నాల్గు నీవయా
16. నీదు శాంతిలో, జగము కంతకూ
స్ఫూర్తి వచ్చినా, జగము స్ఫూర్తిరా
17. జగము కొరకును, మంచి చేయరా
మంచి చేయగా, మేలు కలుగురా
18. మేలు చేయుచూ, వేల్పు కొలవరా
మేలు చేసినా, వేల్పు నీవయా

IV
అనుకృతి

1. మూడు శక్తులా, పొందవేలరా
మూడు చిత్తులా, చెందవేలరా
2. కర్మతోడనే, సౌభాగ్యమబ్బునూ
మంచి చేయరా, లక్ష్మినందరా
3. నేర్పుతోడనే, బుద్ధివచ్చుగా
చాల నేర్చుచూ, విద్యనందుమా
4. ఆరోగ్యమందినా, బలము ఉండునూ
మంచి నడతతో, శక్తినందరా
5. సాధన వల్లనే, తెలివి వచ్చురా
తెలివి వచ్చినా, బ్రహ్మ నీవయా
6. ఉపకృతి చేసినా, ఎరుకవచ్చురా
ఎరుక వచ్చినా, విష్ణు నీవయా
7. శాంతమందినా, స్ఫూర్తి వచ్చురా
స్ఫూర్తి వచ్చినా, శివుడు నీవయా
8. మూడు శక్తులా, కలుపుగోలులో
పరబ్రహ్మ యుండురా, మూడు కలుపరా
9. మూడు చిత్తులా, కలుపుగోలులో
పరబ్రాహ్మి యుండురా, కలిసి కలుపరా
10. నీ నాల్గు శక్తులు, నాల్గు చిత్తులూ
కలసి వెలిగినా, అష్టమూర్తివీ
11. నాల్గు శక్తులు, నాల్గు చిత్తులూ
సరిగ కలిసినా, పరాపరమవూ నీవయా
12. పరమ పరమువై, అష్టమూర్తివై
లోకసేవకై, అవతరించుమా

ఇదియె నదియ
ఈ (పరమ సేవయే) ఆ (పరమాత్మ)

శ్రీచక్రరూప దర్శనము

శ్రీచక్రము ఒక అద్భుతమైన విశ్వరూపదర్శనరూపమైన, సర్వోత్తమ యంత్రరాజము. శ్రీచక్రము గూర్చి మొదలు ఉపనిషత్తులలో బాగుగా వివరించబడినది. త్రిపురోపనిషత్తు, త్రిపురతాపినీ ఉపనిషత్తు, భావనోపనిషత్తు శ్రీచక్రము గూర్చి చాలా బాగుగ వివరించినవి. శ్రీచక్రము సాక్షాత్తు శ్రీదేవి స్వరూపమే. తొమ్మిది ఆవరణలు కల్గి, 108 శక్తులతో పరివేష్టించబడి, సర్వమంత్ర, సర్వయంత్ర, సర్వతంత్రముల సమ్మేళనమై పరమచైతన్యానుభూతికి మార్గదర్శన దర్పణమైనది శ్రీచక్రము. మండలస్వరూపములలో ఉత్తమ మండలము శ్రీచక్రము. యంత్రములలో ఉత్తమ యంత్రము శ్రీచక్రము. గ్రాఫిక్ డిజైనులలో ఉత్కృష్ట డిజైను శ్రీచక్రము.

శ్రీచక్రము సాక్షాత్తు శ్రీత్రిపురసుందరీ స్వరూపము మరియు త్రిపురామయము.

"ఏవమేతన్మహాచక్రం మహాశ్రీత్రిపురామయమ్" (వామకేశ్వరతంత్రము-ప్రథమ పటలము-41)

శ్రీచక్రము గూర్చి ఎందరో మహానుభావులు బోధించినారు. ఆ ఎందరో మహానుభావులలో ఎందరు ఏవిధంగా చెప్పినారో చూతాము రండి.

మొదలు శ్రీ ఆదిశంకరాచార్యులు వివరించిన విధము:

సౌ॥ చతుర్భిః శ్రీకంఠైః శివయువతిభిః పంచభిరపి
ప్రభిన్నాభిఃశంభో ర్నవభిరపి మూలప్రకృతిభిః
చతుశ్చత్వారింశ ద్వసుదళకళాశ్రత్రివలయ
త్రిరేఖాభిఃసార్ధం తవ శరణకోణాః పరిణతాః (సౌందర్యలహరి-11)

సౌ॥ నల్గురు శ్రీకంఠులు శివయువతులు ఏవురు చూడన్
శంభునికి భిన్నులైనవారు, మూలప్రకృతులు తొమ్మిదిగూడన్
అష్టదళ, షోడశదళములు, వలయములు మూడిటితోడన్
భూపురములు మూడు నలుబదినాల్గంచులు నీ స్థానమెంచగన్

శ్రీ ఆదిశంకరాచార్యుల వారు ఈ శ్లోకములో శ్రీచక్రములో 44 త్రికోణముల అంచులు కలవు అని అన్నారు కదా. లెక్కపెడితే చతుర్దశారములోని 14 కోణములు, బహిర్దశారములోని 10, అంతర్దశారములోని 10, అష్టారములోని 8, మూలత్రికోణములోని 1 త్రికోణము కలిసి 43 త్రికోణముల అంచులు అవుతాయి. మరి ఇంకొక త్రికోణము ఎక్కడ వున్నది? కొందరి అభిమతము ప్రకారము బిందువే ఒక త్రికోణము. అయితే మూలత్రికోణములోని మహాకామేశ్వరి, మహావజ్రేశ్వరి, మహాభగమాలిని అను త్రికోణదేవతలతో (▽) బాటు ఉన్న బ్రహ్మ, విష్ణు, రుద్రులు ఉన్నారుకద. వారు ముగ్గురు కూడ ఒక త్రికోణము అవుతారు (△). అపుడు 44 అంచులు అవుతాయి. రెండు త్రికోణములు

కలిపి (✡) అవుతుంది. ఈ యంత్రము శ్రీచక్ర సారము.

ఐదు శక్తికోణములు (అధోముఖమైనవి) నాల్గు శివకోణములు (ఊర్ధ్వముఖములు) పరస్పరము పెనవేసుకోటము వలన శ్రీచక్రము యొక్క కోణ నిర్మాణము అవుతుంది. (శ్రీచక్ర పరిలేఖనము గూర్చి ఉపనిషత్తులలో, జ్ఞానార్ణవములోని తృతీయ పటలములో వివరముగా చెప్పబడినది.)

ఈ పరస్పరాలింగిత నవకోణ వ్యవస్థ చుట్టూ అష్టదళ పద్మము, షోడశదళ పద్మము, వృత్తత్రయము, చతురస్రాకార భూపురత్రయము ఉంటాయి. ఈవ్యవస్థలోని మధ్యలో ఉన్న త్రికోణాంశము మధ్యన బిందువు నుంచటము వలన శ్రీచక్రము సిద్ధము అవుతుంది. ఐదు శక్తికోణములు, నాల్గు శివకోణములు అంటే ఏమి? ఈ ప్రపంచము పంచప్రకృతి యుతము. పంచభూతములు, పంచతన్మాత్రలు, పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు, పంచప్రాణములు ఈ ప్ర-పంచము యొక్క పంచవిధానములు. ప్రకృతియే శక్తి. ఆ విధంగా ఐదు శక్తికోణములు యోని స్వరూపములో క్రిందిముఖమై కలవు.

1. చతుర్భిః శివచక్రైః శక్తిచక్రైశ్చ పంచభిః। నవచక్రైశ్చ సంసిద్ధం శ్రీచక్రం శివయోర్వపుః॥ *(రుద్రయామళము)*
(నాల్గు శివచక్రములు ఐదు శక్తిచక్రములు కలిసి నవచక్రములతో సంసిద్ధమైన శ్రీచక్రము శివశక్తి యుగళ స్వరూపము.)

2. త్రిధా చ నవధా చైవ చక్రసంకేతకం పునః। *(యోగినీ హృదయము)*
(మూడు విధములు మరియు తొమ్మిది విధములు శ్రీచక్రము యొక్క సంకేతములు.)

ప్రపంచాతీత చైతన్యము చత్వారి రూపము. 'అయమాత్మాచతుష్పాద్' (ఈ ఆత్మ నాలుగు పాదములు కలది). తురీయుడు అని పురుషునకు నాలుగు అవస్థలు. (ఓంకారము) అ, ఉ, మ, బిందువు నాలుగు పదములు. దేహము, మనస్సు, బుద్ధి, ఆత్మ నాలుగు పదములు. ధర్మార్థ కామ మోక్షములు చతుర్విధ పురుషార్థములు. వైశ్వానరుడు, తేజసుడు, ప్రాజ్ఞుడు, తురీయుడు అని పురుషుడు నాలుగు విధములు. ఆ విధంగా నాలుగు శివకోణములు పై ముఖమై ఉన్నాయి. ప్రకృతి పంచస్వరూపము. పురుషుడు చత్వారి స్వరూపము. ప్రకృతి పురుషుల సమాగమము నవాత్మకము. ఆ విధగా శివశక్తుల కలయిక నవాత్మకము.

ఈ శ్రీచక్రమును మొదలు లోపల నుంచి వెలుపలకు బిందువు నుండి భూపురము వరకు తరువాత వెలుపల నుంచి లోపలికి భూపురము నుండి బిందువు వరకు ఈ క్రింది రెండు శ్లోకములలో వివరించినారు.

1. బిందు-త్రికోణ-వసుకోణ-దశార యుగ్మ-మన్వస్ర-నాగదళసంయుత-షోడశారం।
వృత్తత్రయంచ-ధరణీసదనత్రయంచ శ్రీచక్రమేతదుదితిం పరదేవతాయాః॥ ॥1॥

2. ఆదౌదశాష్టదశ-షోడశకాఽష్టకాసి పశ్చాచ్చతుర్దశ దశాఽసి తతో దశాఽష్టౌ।
పశ్చాచ్చతుష్టయమసి త్రితయంచ షట్కం సప్తోత్తరా శతమయీ త్వమసి త్వమేకా॥ ॥2॥

ఈ రెండు శ్లోకాల అర్థము తెలుసుకుందాము.

1. శ్రేష్ఠదేవతా భగవతీ లలితాదేవి శ్రీచక్రము (శ్రీయంత్రము) యొక్క వర్ణన ఈ ప్రకారము చేయబడినది. కేంద్రము నుండి ప్రారంభించి (1) బిందు (2) ఒక త్రికోణము, (3) ఎనిమిది త్రికోణముల సమూహము, (4-5) 10 త్రికోణముల రెండు సమూహములు, (6) పదునాలుగు త్రికోణముల సమూహము, (7) అష్టదళ కమలము, (8) షోడశదళ కమలము మరియు వీని నావృతము చేయు మూడు వృత్తములు, (9) అపుడు వాని కన్నింటికావల నాలుగు దిశల ద్వారములు కల మూడు వర్ణముల భూపురములతో పరదేవత శ్రీ లలితాదేవి శ్రీచక్రము విరాజిల్లుచున్నది.

2. ఓ తల్లీ! సర్వ ప్రథమము భూపురము యొక్క మూడు రేఖలలో క్రమముగ 10, 8 మరియు 10 శక్తుల రూపములో తరువాత షోడశదళ కమలము అష్టదళ కమలములో క్రమముగ 16 మరియు 8 శక్తుల రూపములో, అటులే చతుర్దశారములో 14 త్రికోణములలో 14 శక్తుల రూపములో, దశత్రికోణ సమూహముల రెండింటిలో 10, 10 శక్తుల రూపములో, మూల త్రికోణము యొక్క నాలుగు దిశలలో 4 ఆయుధ శక్తుల రూపములో, మరియు మూలత్రికోణము యొక్క మూడు కోణములలో 3 శక్తుల రూపములో, మరియు మూలత్రికోణము నందు మధ్యలో 6 అంగశక్తుల రూపములో నీవే యున్నావు.

ఈ ప్రకారముగ పైన వర్ణించిన శ్రీచక్రము యొక్క 107 శక్తుల రూపములో ఓ తల్లీ! నీవై విరాజమానమై బిందువులో విరాజమానమై యున్న నీతోకూడి అష్టోత్తరశత శక్తి సమూహ రూపములో ప్రకాశించుచున్నావు.

భూపురము (10+8+10=28)	=	28 శక్తులు
షోడశదళము	=	16 శక్తులు
అష్టదళము	=	8 శక్తులు
చతుర్దశారము	=	14 శక్తులు
బహిర్దశారము	=	10 శక్తులు
అంతర్దశారము	=	10 శక్తులు
అష్టారము	=	8 శక్తులు
ఆయుధశక్తులు	=	4 శక్తులు
త్రికోణశక్తులు	=	3 శక్తులు
శ్రీదేవి అంగశక్తులు	=	6 శక్తులు
శ్రీమత్త్రిపురసుందరి	=	1 శక్తి
మొత్తము	=	108 శక్తులు

అయితే షోడశారము బయట మూడు వృత్తములు ఉన్నాయికద. అన్ని ఆవరణములలో దేవతలు, శక్తులు ఉన్నారు. ఈ వృత్త త్రయములో

దేవతలు శక్తులు లేరు. అలా ఎందుకు? ఈ మూడు వృత్తములలో ఎవరు ఉన్నారు? శ్రీచక్రము ఒక ఆలయము. భూపుర చతురస్రములు ప్రహారీగోడల వంటివి. ఈ మూడు వృత్తములు మనము లోపలి గుడిలో ప్రవేశించకముందు చేసే ప్రదక్షిణావలయములు. అవి మనను భౌతికంగా, మానసికంగా, బౌద్ధికంగా లోపలి దర్శనానికి సిద్ధం చేస్తాయి. ఈ మూడు ప్రదక్షిణా వృత్తములు మానవ ప్రయత్నము కనుక దేవతలు లేరు.

మానవ ప్రయత్నము దైవీ కృపల కలయికయే శ్రీచక్రము.

శ్రీ లలితా సహస్రనామములలో శ్రీచక్రము గూర్చి ఎన్నియోసార్లు ఈ క్రింది నామములలో చెప్పబడినది.

సుమేరుమధ్య శృంగస్థా(55), శ్రీమన్నగరనాయికా(56), చింతామణీ గృహాంతస్థా(57), మహాపద్మాటవీసంస్థా(59), సర్వయంత్రాత్మికా(205), మహేశ్వరీ (208), మహలక్ష్మీ(210), మహాత్రిపురసుందరీ(235), మహాచతుష్షష్టి యోగినీగణ సేవితా(237), చక్రరాజ నికేతనా(245), భగమాలినీ(277), విజయా(346), విమలా(347), వహ్నిమండలవాసినీ(352), బిందుమండలవాసినీ(380), షడంగ దేవతాయుక్తా(386), నిత్యాషోడశికారూపా(391), వజ్రేశ్వరీ(468), దండనీతిస్థా (608), ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి స్వరూపిణీ(658), బ్రాహ్మీ(675), మాహేశ్వరీ(750), త్రిపురేశీ(787), బైందవాసనా(905), త్రిపురాంబికా(976), దశముద్రాసమారాధ్యా(977), త్రిపురశ్రీ వశంకరీ(978), యోనిముద్రా(982), త్రిఖండేశీ(983), త్రిగుణాంబా(984), త్రికోణగా(985), శ్రీచక్రరాజనిలయా(996), శ్రీమత్త్రిపురసుందరీ(997), శివశక్తైక్యరూపిణీ(999), లలితాంబికా 1000)

శ్రీచక్రము యొక్క సంపూర్ణ దివ్యస్వరూపము వక్కనున్న మొదటి పటములోని శ్రీయంత్రములో, శ్రీచక్రము యొక్క వివరములు-భావములు-అర్థములు రెండవ పటములోని శ్రీచక్ర సమగ్ర రహస్య కిరణదర్శన మండలములో కలవు. దీనిలో క్రమసంఖ్య, ఆవరణ నామము, ఆవరణ రూపము, చక్రనామము, యోగినుల స్వభావము, శక్తి యోగినుల సంఖ్య, చక్రమునందలి క్రమసంఖ్య, బీజాక్షరము, చక్రము యొక్క లక్షణములు, దేవతల నామములు, చక్రము యొక్క త్రిపురాదేవి, కూట వివరము, మంత్రభాగము, శక్తుల సృష్టిభాగ స్వరూపములు, చక్రముల జీవనాంశరూపములు, చక్రములందలి సిద్ధి మార్గ అంతరార్థము, శబ్దస్వరూపము. శక్తుల యొక్క దేవి అంగాంగరూపములు అను వివరములు కలవు.

ఈ మండల పటము శ్రీచక్రము యొక్క విశ్వరూప దర్శనస్వరూపము.

ఈ శ్రీచక్రమండల పటము అనేక శ్రీచక్రములను పరిశీలించి ముఖ్యముగా బరోడాలోని జ్యోతి లిమిటెడ్ వారు ముద్రించిన సుందరమైన శ్రీయంత్రము, శ్రీ సద్గురు పబ్లికేషన్స్ వారి ప్రొఫెసర్ ఎస్.కె. రామచంద్రరావు గారు రచించిన శ్రీవిద్యాకోశము నందు గణితశాస్త్ర ప్రకారము కంప్యూటరు లెక్కల ప్రకారము మరియు ఆధునికశాస్త్ర ప్రకారము నిర్మించిన శ్రీచక్రము మరియు సంప్రదాయ ప్రకారముగా నున్న గీతా ప్రెస్ వారి హిందీలో నున్న శ్రీయంత్రముల సమన్వయము చేసి సర్వమత సమ్మతముగా నున్న సమగ్ర శ్రీచక్ర దర్శనము.

శ్రీచక్రము పరమపావనమైన అద్భుతమైన దివ్యమండలము. దీనిని దినమున ఒకసారియైన దర్శించిన చాలా శుభము కలుగును. దీనిని కొంతైనను అర్థము చేసుకొనిన పరమ అనుగ్రహము అందును.

శ్రీయంత్రము



శ్రీ గట్టు నారాయణ గురూజీ గారిచే పరిశోధించబడి దర్శించబడి
శ్రీ బొడ్డు వేంకటరమణ గారిచే చిత్రీకరించబడి, ఆచార్య శ్రీ హరి శివ కుమార్ గారు
బ్రహ్మశ్రీ మంగళంపల్లి వేణుగోపాలశర్మ గారు మరియు ఆచార్య సార్వభౌమ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారిచే
సిద్ధాంతీకరించబడిన ఈ శ్రీయంత్రము పరమపవిత్రము పరమసౌభాగ్యదాయకము

శ్రీ సీతారామ సేవాసదన్ - మంథని-505 184, జి॥ కరీంనగర్. (ఆం.ప్ర.) ఫోన్: 08729-258439

శ్రీ చక్ర సమగ్ర రహస్య కిరణ దర్శనము

108	(o)					1	శ్రీం	(o) బిందు-చక్ర-నవయోన్యాత్మక-శుద్ధ-శాంత	మహా త్రిపుర సుందరి		పరమ చైతన్య శక్తి	1. అణిమ	స్వ శుభము	స్వాత్మాలోకితముండి	అక్షరమంత్ర చైతన్యము	మంత్ర చైతన్యము నుండి	లలితాంబిక	1	108
107	9. నవమావరణము	బిందువు	సర్వానందమయ చక్రము	షరాషర రహస్య యోగినులు 7(6+1)	సహజస్ఫార కాంతి, సర్వాభరణశోభిత, పరమేశ్వరి స్వరూపము, షడంగదేవతా యుక్తము 4 శేషలు (పాశము, అంకుశము, వెరుకవిల్లు, బాణము)	6	ఐం	అస్త్ర దేవి (అనంత)			సామర్థ్యము						అస్త్రము	6	107
106						5	క్లీం	నేత్ర దేవి (అలుప్త)			దృష్టి						నేత్రము	5	106
105						4	సౌః	కవచ దేవి (స్వతంత్ర)			స్వరక్షణ						కవచము	4	105
104						3	సౌః	శిఖా దేవి (అనాదిబోధ)			వివేకము						శిఖ	3	104
103						2	క్లీం	శిరో దేవి (నిత్యతృప్త)			బుద్ధి						శిరము	2	103
102						1	ఐం	హృదయ దేవి (సర్వజ్ఞ)			కరుణ						హృదయము	1	102
101	8. అష్టారావరణము (ఎ)	త్రికోణము	సర్వసిద్ధిప్రద చక్రము	అతిరహస్య యోగినులు 7(4+3)	లలితాదేవి సమాన బలులు, లలితాదేవి అంతరంగకులు, 8 శేషలు (ధనుర్బాణము, పాణిపాత్రము, పాశీబలము, ఖడ్గము, ఫలకము, దాలు, నాగపాశము, ఘంటి)	3	సౌః	క్రియాశక్తి మహా భగమాలిని - రుద్ర	త్రిపురాంబ	వాగ్దేవ కూటము	అహంకారము	2. ఖండాకృతి	మనోన్మీతము త్రిగుణాతీతము	మనసు గుణముల దాటి	అక్షర మంత్రములు	మంత్రశక్తి నుండి	హృదయ వామ కోణము	3	101
100						2	క్లీం	జ్ఞానశక్తి మహావజ్రేశ్వరి - విష్ణు			మహత్						హృదయ దక్షిణ కోణము	2	100
99						1	ఐం	ఇచ్ఛాశక్తి మహాకామేశ్వరి - బ్రహ్మ			అవ్యక్తము						హృదయ త్రికోణము	1	99
98						4	క్రోం	అంకుశిని			ద్వేషము						హృదయ త్రికోణ వామ భాగము	4	98
97						3	హ్రీం	పాశిని			రాగము						హృదయ త్రికోణ మధ్య భాగము	3	97
96						2	థం	చాపిని			మనస్సు						హృదయ త్రికోణ దక్షిణ భాగము	2	96
95						1	ద్రాం-ద్రీం-క్లీం-బ్లూం-సః	బాణిని			తన్మాత్రలు						హృదయ త్రికోణాధో భాగము	1	95
94	7. సప్తమావరణము (ఖ)	అష్టారము	సర్వరోగహర చక్రము	రహస్య యోగినులు (8)	రక్తాశోక వస్త్రసంవృతము, కనకవర్ణాలంకారములు, 4 వేషలు (బ్రాణము, ధనువు, వీణ, వస్త్రకము)	8	షం	కాళిని	త్రిపుర శ్రీ	(ధర్మ నిష్ఠ)	తమస్సు	3. ఏకజాతి	వ్యవధానాతీతము	వ్యవధానముల దాటి	అక్షర మూలమంత్రములు	మూలాక్షరముల పిలుపులు తెలిసి	చిబుక వామ భాగము	8	94
93						7	యం	సర్వేశ్వరి			రజస్సు						కంఠ వామ భాగము	7	93
92						6	పం	జయిని			సత్వము						హృదయ వామ భాగము	6	92
91						5	తం	అరుణ			ఇచ్ఛ						నాభి వామ భాగము	5	91
90						4	టం	విమల			దుఃఖము						నాభి దక్షిణ భాగము	4	90
89						3	చం	మోదిని			సుఖము						హృదయ దక్షిణ భాగము	3	89
88						2	కం	కామేశ్వరి			ఊష్ణము						కంఠ దక్షిణ భాగము	2	88
87						1	అం	వశిని			శీతము						చిబుక దక్షిణ భాగము	1	87

86	6. షష్ఠావరణము (ర)	దశారము	సర్వరక్షాకర చక్రము	నిగర్భ యోగినులు (10)	ఎరుపు ముత్యాలహార వర్ణము, దీప్త విగ్రహాలు, 4 చేతులు (వజ్రము, శక్తి, తోమరము, చక్రము)	10	ళం క్షం	ర – వైశ్వానర – సర్వమహాంకుశ క్రోం – క్రోధ – రౌద్ర	సర్వేప్సిత ఫలప్రద	త్రిపుర మాలిని	కామ రాజ కూటము	హసకహల హ్రీం	మోహక	4. ఐ ఔ చ్	జఠరాగ్ని శమనము	కడుపు చల్ల చేసుకొని	హల్లులు – అక్షర బీజములు – ముగింపు		నాసాగ్రము	10	86
85						9	హం		సర్వ రక్షా స్వరూపిణి				జృంభక						వామనాసా	9	85
84						8	సం		సర్వానందమయి				క్షోభకము						వామసృక్కి	8	84
83						7	షం		సర్వ పాపహర				ఉద్గారకము						వామస్తనము	7	83
82						6	శం		సర్వాధార స్వరూప				క్షారకము						వామ వృషణము	6	82
81						5	వం		సర్వ వ్యాధి వినాశిని				పావకము						సీవని	5	81
80						4	లం		సర్వ జ్ఞానమయి				దాహకము						దక్షిణ వృషణము	4	80
79						3	రం		సర్వైశ్వర్య ప్రదాయిని				శోషకము						దక్షిణ స్తనము	3	79
78						2	యం		సర్వ శక్తి				పాచకము						దక్షిణ సృక్కి	2	78
77						1	మం		సర్వజ్ఞ				రేచకము						దక్షిణ నాసా	1	77
76	5. పంచమావరణము (ఏ)	దశారము	సర్వార్థసాధక చక్రము	కులోత్తీర్ణ యోగినులు (10)	స్ఫటిక నిర్మల కాంతి, దయగలవారు, కుటిలమైన కనుబొమ్మలవారు, 4 చేతులు (పరుశు, పాశము, ఘంట, మణి)	10	భం	ఏ – దశావతార – సర్వోన్మాదిని సః – జుగుప్సా – బీభత్స	సర్వ సౌభాగ్య దాయిని	త్రిపురా శ్రీ			ధనంజయము	5. హ య వ ర ట్	ప్రాణాయామము	ప్రాణాయామము బాగుగ అభ్యసించి	హల్లులు – అక్షర బీజములు – చలనము	సామర్థ్యముల తెలిసి	కుక్షి వహ్ని కోణము	10	76
75						9	బం		సర్వాంగ సుందరి				దేవదత్తము						కుక్షి నిరృతి కోణము	9	75
74						8	ఫం		సర్వ విఘ్న నివారిణి				కృకరము						దక్షిణ జానువు	8	74
73						7	పం		సర్వ మృత్యు ప్రశమని				కూర్మము						గుదము	7	73
72						6	నం		సర్వ దుఃఖ విమోచని				నాగము						వామజానువు	6	72
71						5	ధం		సర్వ కామ ప్రద				సమానము						కుక్షి వాయు కోణము	5	71
70						4	దం		సర్వమంగళ కారిణి				ఉదానము						కుక్షీశ కోణము	4	70
69						3	థం		సర్వ ప్రియంకరి				వ్యానము						వామ నేత్రము	3	69
68						2	తం		సర్వ సంపత్ప్రద				అపానము						నాసా మూలము	2	68
67						1	ణం		సర్వసిద్ధి ప్రద				ప్రాణము						దక్షిణాక్షము	1	67

66	లలాట పృష్ఠ భాగము	14	66	సుషుమ్నా
65	లలాట వామ భాగము	13	65	పింగళా
64	వామ గండము	12	64	ఇడా
63	వామాంసము	11	63	సరస్వతీ
62	వామపార్శ్వము	10	62	శంఖినీ
61	వామోరువు	9	61	పూషా
60	వామ జంఘా	8	60	గాంధారీ
59	దక్షిణ జంఘా	7	59	పయస్వినీ
58	దక్షిణోరువు	6	58	యశోవతి
57	దక్షిణ పార్శ్వము	5	57	హస్తిజిహ్వా
56	దక్షిణాంసము	4	56	వారణా
55	దక్షిణ గండము	3	55	విశ్వోదరా
54	లలాట దక్షిణ భాగము	2	54	కుహూ
53	లలాట మధ్య భాగము	1	53	అలంబుసా

52	వామ శంఖము	8	52	ఉపేక్షా బుద్ధి
51	వామ జత్రువు	7	51	ఉపాదాన బుద్ధి
50	వామోరువు	6	50	హాన బుద్ధి
49	వామ గుల్ఫము	5	49	ఆనందము
48	దక్షిణ గుల్ఫము	4	48	విసర్గము
47	దక్షిణోరువు	3	47	ఆగమనము
46	దక్షిణ జత్రువు	2	46	ఆదానము
45	దక్షిణ శంఖము	1	45	వచనము

66	4. చతుర్థావరణము (ఈ) చతుర్దశారము సర్వసౌభాగ్యదాయక చక్రము సంప్రదాయ యోగినులు (14)	జడలనారు, కోపమంగలనారు, సింధూర తిలకము, కాలాగ్ని వర్ణము, 4 చేతులు (అగ్నిబాణము, అగ్ని ధనువు, అగ్ని ఖడ్గము, అగ్ని ఫలకము)	14	ధం	ఈ - చతుర్దశ భువన - సర్వోన్మాశంకరి బ్లూం - భయము - భయానకము	త్రిపుర గౌరీ
65			13	డం		సర్వ మంత్రమయి
64			12	ఠం		సర్వసంపత్తి పూరిణి
63			11	టం		సర్వార్థ సాధిని
62			10	ఞం		సర్వోన్మాదిని
61			9	ఝం		సర్వరంజని
60			8	జం		సర్వవశంకరి
59			7	ఛం		సర్వజృంభిణి
58			6	చం		సర్వస్తంభిని
57			5	ఙం		సర్వసమ్మోహిని
56			4	ఘం		సర్వాహ్లాదిని
55			3	గం		సర్వాకర్షిణి
54			2	ఖం		సర్వవిద్రావిణి
53			1	కం		సర్వసంక్షోభిణి

52	3. తృతీయావరణము (హ్రీం) అష్టదళ పద్మము సర్వసంక్షోభణ చక్రము గుప్త తర యోగినులు (8)	జపాకుసుమ వర్ణము (ఎర్రని రంగు), సర్వాభరణ శోభితులు, 4 చేతులు (పెరుకు విల్లు, పుష్పబాణము, పూలబంతి, కలువపువ్వు)	8	ళం క్షం	ఈ - అష్టమూర్తి, సర్వాకర్షిణి - హ్రీం - శోకము - కరుణ	త్రిపుర సుందరి
51			7	శం షం సం హం		అనంగాంకుశ
50			6	యం రం లం వం		అనంగవేగిని
49			5	పం ఫం బం భం మం		అనంగరేఖ
48			4	తం థం దం ధం నం		అనంగమదనాతుర
47			3	టం ఠం డం ఢం ణం		అనంగమదన
46			2	చం ఛం జం ఝం ఞం		అనంగమేఖల
45			1	కం ఖం గం ఘం ఙం		అనంగకుసుమ

44	2. ద్వితీయావరణము (క)	షోడశ దళ పద్మము	సర్వాశాపరిపూరక చక్రము	గుప్త యోగినులు (16)		దివ్యకాంతి, చిరునవ్వు, పగడపు రంగు, 3 కన్నులు, 4 చేతులు (ధనుస్సు, బాణము, పద్మము, ఖడ్గము)	16	అః	క – మంత్ర – సర్వావిద్రావిణీ – ద్రీం – ఉత్సాహము – ధైర్యము	శరీరాకర్షిణి (మహా నిత్య)	త్రిపురేశి			మనోవికారము	8. ఝ ఖ ణ	పంచభూతములు / పంచేంద్రియములు	పంచభూతములు మరియు పంచేంద్రియముల బంధనము విడి	అమ్మలు – అక్షర రహస్యం		అమ్మల సౌందర్యముల క్రియాశక్తిని తెలిపి	వామశ్రోత్ర పృష్ఠము	16	44
43							15	అం		అమృతాకర్షిణి (చిత్రా నిత్య)				ఉపస్థ							వామాంసము	15	43
42							14	ఔం		ఆత్మాకర్షిణి (జ్వాలామాలిని నిత్య)				పాయు							వామ కూర్పరము	14	42
41							13	ఓం		బీజాకర్షిణి (సర్వమంగళ నిత్య)				పాదములు							వామకర పృష్ఠము	13	41
40							12	ఐం		నామాకర్షిణి (విజయా నిత్య)				పాణి							వామోరువు	12	40
39							11	ఏం		స్మృత్యాకర్షిణి (నీలపతాక నిత్య)				వాక్కు							వామజానువు	11	39
38							10	ౡం		ధైర్యాకర్షిణి (నిత్యా నిత్య)				ఘ్రాణము							వామ గుల్ఫము	10	38
37							9	ఌం		చిత్తాకర్షిణి (కులసుందరి నిత్య)				జిహ్వ							వామపాద తలము	9	37
36							8	ౠం		గంధాకర్షిణి (త్వరితా నిత్య)				చక్షు							దక్షిణపాద తలము	8	36
35							7	ఋం		రసాకర్షిణి (శివదూతీ నిత్య)				త్వక్							దక్షిణ గుల్ఫము	7	35
34							6	ఊం		రూపాకర్షిణి (మహావజ్రేశ్వరీ నిత్య)				శ్రోత్రము							దక్షిణ జానువు	6	34
33							5	ఉం		స్పర్శాకర్షిణి (వహ్నివాసినీ నిత్య)				ఆకాశము							దక్షిణోరువు	5	33
32							4	ఈం		శబ్దాకర్షిణి (భేరుండా నిత్య)				వాయువు							దక్షిణ కరపృష్ఠము	4	32
31							3	ఇం		అహంకారాకర్షిణి (నిత్యక్లిన్నా నిత్య)				అగ్ని							దక్షిణ కూర్పరము	3	31
30							2	ఆం		బుద్ధ్యాకర్షిణి (భగమాలినీ నిత్య)				జలము							దక్షిణాంసము	2	30
29							1	అం		కామాకర్షిణి (కామేశ్వరీ నిత్య)				పృథివీ							దక్షిణ శ్రోత్ర పృష్ఠము	1	29
28					ముద్రలు (10)	పీతాంబరములారు, దానిమ్మ రంగు, 4 చేతులు (పద్మము, ఖడ్గము, రెండు చేతులలో ముద్రలు)	10	హ్స్ఖ్ఫ్రేం	శృంగార … – (రసము)	సర్వత్రిఖండ		శక్తి కూటము	సకల హ్రీం (సర్వక్షోభిణి)	సర్వ సమష్టి (ఆధారనవకము)	12. కమఠ 11. ఖఘటథవట 10. జబగడద 9. ఘడధణ	జాగ్రతి మార్గము			శబ్దార్థములు		ద్వాదశాంతము	10	28
27							9	ఐం		సర్వయోని				ఊర్ధ్వ సహస్రదళ కమలము							ద్వాదశాంతము	9	27
26							8	హసౌః		సర్వబీజ				ఆజ్ఞా							వామాంతరాంసము	8	26
25							7	హసఖ్ఫ్రేం		సర్వఖేచరి				త్రియోని							దక్షిణాంతరాంసము	7	25
24							6	క్రోం		సర్వమహాంకుశ				విశుద్ధి							దక్షిణ జానువు	6	24
23							5	సః		సర్వోన్మాదిని				అనాహతము							వామ జానువు	5	23
22							4	బ్లూం		సర్వవశంకరి				మణిపూరము							వామ పార్శ్వము	4	22
21							3	క్లీం		సర్వాకర్షిణి				స్వాధిష్ఠానము							మూర్ధము	3	21
20							2	ద్రీం		సర్వవిద్రావిణి				మూలాధారము							దక్షిణ పార్శ్వము	2	20
19							1	ద్రాం		సర్వసంక్షోభిణి				అధః సహస్రదళ కమలము							పాదాంగుష్ఠ ద్వయము	1	19

సంఖ్య	అవయవము	రూపము	భక్తి	యోనులు	యోనీ రూపము	వశిన్యాది వాగ్దేవతలు	బీజము	లక్షణము	దేవత	దేవీనామము/మంత్రభాగము	సృష్టి భాగము	మహేశ్వర మూర్తము	జీవనము	ప్రపంచ నిష్ఠులు - రసములు	శబ్ద విశ్వము	దేవీ అవయవము	వశిన్యాది వాగ్దేవతలు	సంఖ్య
18	1. ప్రథమావరణము (ల)	భూ పురము	త్రైలోక్య మోహన చక్రము	ప్రకట యోగినులు	శక్తులు (8)	ఎర్రని వీరలనారు, ఎర్రని వర్ణము 2 చేతులు (భక్తి, కలువ)	8 అఃఔం	ఓం - స్థూల - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	మహాలక్ష్మి శక్తి	త్రిపుర	పాపము	13. శ్వసనం	నాసనలు	ప్రపంచ నాసనల నుండి జాగృతి నంది	శబ్దములు	శబ్ది శక్తులు	వామ బహిరంసము	8	18
17							7 ఔం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	చాముండా శక్తి		పుణ్యము					శబ్ది నిష్ఠులు	దక్షిణ బహిరంసము	7	17
16							6 ఐం	ఓం - కారణ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	మహేంద్రీ శక్తి		మాత్సర్యము					శబ్ది శక్తుల నుండి శబ్ది నిష్ఠులు	దక్షిణ జానువు	6	16
15							5 శ్రీం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	వారాహీ శక్తి		మదము						వామ జానువు	5	15
14							4 ఐూం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	వైష్ణవీ శక్తి		మోహము						వామ పార్శ్వము	4	14
13							3 ఈం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	కౌమారీ శక్తి		లోభము						మూర్ధము	3	13
12							2 ఈం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	మాహేశ్వరీ శక్తి		క్రోధము						దక్షిణ పార్శ్వము	2	12
11							1 ఆం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	బ్రాహ్మీ శక్తి		కామము						పాదాంగుష్ఠ ద్వయము	1	11
10					సిద్ధులు (10)	దయగలనారు, యోగులచే సేవించబడునారు ఎర్రని వర్ణము, నాలుగు చేతులు (చింతాముద్ర, కపాలము, త్రిశూలము, పిడి కలువ)	10 సంఓం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	సర్వకామ సిద్ధి		నియతి	14. మూల	ప్రపంచ నిష్ఠులు - రసములు			శబ్ది నిష్ఠులు	చూలీ పృష్ఠము	10	10
9							9 ప్రాం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	ప్రాప్తి సిద్ధి		శృంగారము						చూలీ మూలము	9	9
8							8 ఇం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	ఇచ్ఛా సిద్ధి		భయానకము						వామాంస పృష్ఠము	8	8
7							7 భుం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	భుక్తి సిద్ధి		రౌద్రము						వామ పాణ్యాంగుల్యగ్రము	7	7
6							6 ప్రాం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	ప్రాకామ్య సిద్ధి		బీభత్సము						వామ స్ఫిక్	6	6
5							5 వం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	వశిత్వ సిద్ధి		హాస్యము						వామ పాదాంగుల్యగ్రము	5	5
4							4 ఈం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	ఈశిత్వ సిద్ధి		వీరము						దక్షిణ పాదాంగుల్యగ్రము	4	4
3							3 మం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	మహిమా సిద్ధి		కరుణము						దక్షిణ స్ఫిక్	3	3
2							2 లం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	లఘిమా సిద్ధి		అద్భుతము						దక్షిణ పాణ్యాంగుల్యగ్రము	2	2
1							1 అం	ఓం - సూక్ష్మ - సర్వ సంక్షోభిణి - క్రౌం - రతి - (స్త్రీ)	అణిమా సిద్ధి		శాంతము						దక్షిణాంస పృష్ఠము	1	1

శ్రీచక్రము - ఒక ఆలయము

శ్రీచక్రము ఒక మూడు కొలతల ఆలయముగా దర్శించినచో పరమానందము కలుగును.

ఆలయము చుట్టూ నాలుగు ద్వారములు కల మూడు వరుసల చతురస్ర ప్రాకారము కలదు. దాని తరువాత వృత్తత్రయము మూడు వృత్తములు కలవు. ఈ మూడు వృత్తములు భావనాయుత వలయములు. తరువాత **16** దళముల చక్రము, తరువాత **8** దళముల చక్రము, తరువాత **14** త్రికోణములు కల చక్రము, తరువాత **10** త్రికోణముల చక్రము, మరల **10** త్రికోణముల చక్రము, తరువాత **8** త్రికోణముల చక్రము, తరువాత **4** దేవతల ప్రదేశము, తరువాత ఒక త్రికోణము, తరువాత మధ్యన ఒక బిందుపీఠము కలదు. ఇది **9** ఆవరణములు. ఇవి లోలోపలికే కాక పైపైకి గూడా వస్తున్నవి. రండి తొమ్మిది ప్రదక్షణములు చేసి దేవతల మరియు మహాత్రిపురసుందరిని దర్శించుదాము.

శ్రీచక్ర ఆలయంలో ప్రవేశించే సమయములో శ్రీమత్త్రిపురసుందరీదేవిని, ఆరుగురు షడంగదేవతలను, శ్రీదేవి కళాస్వరూపములైన పదునారు నిత్యాదేవతలను తలచి ప్రణమిల్లి తరువాత దివ్య, సిద్ధ, మానవ గురువులైన దివ్యౌఘ, సిద్ధౌఘ, మానవౌఘ గురువుల సమష్టి రూపమైన గురుమండలానికి సర్వగురుపరంపరకు నమస్కరించి శ్రీచక్రములో ప్రదేశించుదాము.

I. ముందున్న మూడు వరసల చతురస్రాకార చక్రము త్రైలోక్యమోహన చక్రము, భూపురము. ఇది పృథివీ తత్త్వము. దీనిలో ఉన్న దేవతలు ప్రకట యోగినులు.

a) మొదటి వరుసలో **10** సిద్ధి దేవతలు అణిమ, లఘిమ, మహిమ, ఈశిత్వము, వశిత్వము, ప్రాకామ్యము, భుక్తి, ఇచ్ఛ, ప్రాప్తి, సర్వకామము అనువారు వున్నారు. వారికి అభివాదము చేసి

b) రెండవ వరుసలో ఉన్నవి ద్వారశక్తి దేవతలైన బ్రహ్మీ, మహేశ్వరీ, కౌమారీ, వైష్ణవీ, వారాహీ, మాహేంద్రీ, చాముండా, మహాలక్ష్మీ అనువారల అనుమతి తీసుకొని

c) మూడవ వరుసలో నున్న **10** ముద్రా దేవతలు సర్వసంక్షోభిణి, సర్వవిద్రావిణి, సర్వాకర్షిణి, సర్వవశంకరి, సర్వోన్మాదిని, సర్వమహాంకుశ, సర్వఖేచరి, సర్వబీజ, సర్వయోని, సర్వత్రిఖండ అను కుండలినీ శక్తులైన పది దశముద్రాదేవతల ధ్యానము చేసి రెండవ ఆవరణములో ప్రవేశించుదాము.

II. రెండవ ఆవరణకు ముందు చతురస్రము, గోపురాకార ఆలయము మధ్యన మూడు వృత్తములు కలవు. దీనిలో దేవతలు లేరు. ఇవి ప్రదక్షిణా వృత్తములు. ఇవి మనను భౌతికంగా, మానసికంగా, బౌద్ధికంగా దేవి దర్శనానికి సిద్ధము చేస్తాయి. (హయగ్రీవ సంప్రదాయము ప్రకారము వృత్తత్రయ లేఖనము చేసే అవసరములేదు. ఆనందభైరవ సంప్రదాయం ప్రకారము వృత్తత్రయలేఖనము చేసినను వానిలో అర్చన ఉండదు. దక్షిణామూర్తి సంప్రదాయము ప్రకారము వృత్తత్రయ లేఖనము చేయవలయును మరియు అందుండు దేవతల అర్చన కూడ చేయవలయును. ఈ సంప్రదాయము ప్రకారము త్రివర్గసాధక చక్రమనబడు వృత్తత్రయములో

అమృత నుండి క్షమావతి వరకు **50** కుండలినీదళ దేవతలు, **16** నిత్యాదేవతలు మరియు కామేశ్వరి, మొత్తము **67** దేవతలు కలరు.)

రెండవ ఆవరణము షోడశదళ పద్మము సర్వాశా పరిపూరక చక్రము చంద్రతత్త్వము కలది ఉన్నది. దీనిలో **16** గుప్తయోగినులైన నిత్యా దేవతలు - కామేశ్వరి, భగమాలిని, నిత్యక్లిన్న, భేరుండ, వహ్నివాసిని, మహావజ్రేశ్వరి, శివదూతీ, త్వరిత, కులసుందరి, నిత్య, నీలపతాక, విజయ, సర్వమంగళ, జ్వాలామాలిని, చిత్ర, మహానిత్య అనేవారు, కామాకర్షిణి, బుద్ధ్యాకర్షిణి, అహంకారాకర్షిణి, శబ్దాకర్షిణి, స్పర్శాకర్షిణి, రూపాకర్షిణి, రసాకర్షిణి, గంధాకర్షిణి, చిత్తాకర్షిణి, ధైర్యాకర్షిణి, స్మృత్యాకర్షిణి, నామాకర్షిణి, బీజాకర్షిణి, ఆత్మాకర్షిణి, అమృతాకర్షిణి, శరీరాకర్షిణి అని వరుసగా అనబడేవారు ఉన్నారు. ఈ **16** నిత్యాదేవతలు **16** నిత్యాతిథుల కళల వెలుగుతో శోభిస్తున్నారు. షోడశకళలైన అమృతము, మానదము, పూష, తుష్టి, పుష్టి, రతి, ధృతి, శశిని, చంద్రిక, కాంతి, జ్యోత్స్న, శ్రీ, ప్రీతి, అంగద, పూర్ణ, పూర్ణామృతము అను **16** కళలతో వెలిగే **16** ఆకర్షిణీ రూపములైన నిత్యాదేవతలకు తలయొగ్గి మూడవ ఆవరణలో ప్రవేశించుదాము.

III. మూడవ ఆవరణము అష్టదళపద్మము సర్వసంక్షోభణ చక్రము. అష్టమూర్తి తత్త్వము కలిగి ఉన్నది. దీనిలో **8** గుప్తతరయోగినులైన అనంగ దేవతలు- అనంగకుసుమ, అనంగమేఖల, అనంగమదన, అనంగమదనాతుర, అనంగరేఖ, అనంగవేగిని, అనంగాంకుశ, అనంగమాలిని అనువారు వర్ధిల్లుచుందురు. అనంగములు అంటే భౌతిక అంగములు లేని మానసిక క్రియలు. అనంగుడైన మన్మథుని క్రియలే.

ఈ **8** అనంగ దేవతలకు మనసా నమస్కారము చేసి నాలుగవ ఆవరణములోకి ముందుఅడుగు పైఅడుగు వేతాము.

IV. నాలుగవ ఆవరణము చతుర్దశారము సర్వసౌభాగ్యదాయక చక్రము చతుర్దశ భువన తత్త్వము కలది ఉన్నది. దీనిలో **14** సంప్రదాయ యోగినులు- సర్వసంక్షోభిణి, సర్వవిద్రావిణి, సర్వాకర్షిణి, సర్వాహ్లాదిని, సర్వసమ్మోహిని, సర్వస్తంభిణి, సర్వజృంభిణి, సర్వవశంకరి, సర్వరంజని, సర్వోన్మాదిని, సర్వార్థసాధిని, సర్వసంపత్తిపూరిణి, సర్వమంత్రమయి, సర్వద్వంద్వక్షయకరి అనే సౌభాగ్య దేవతలు ఉన్నారు. వారికి వందనములు చేసి ధన్యవాదములు చెప్పి మరింత ముందుకు మరింత పైకి వెళ్లి ఐదవ ఆవరణములోనికి చేరుదాము.

V. ఐదవ ఆవరణ బహిర్దశారము సర్వార్థసాధక చక్రము. దశావతార తత్త్వము కలిగి ఉన్నది. దీనిలో కులోత్తీర్ణ యోగినులు-సర్వసిద్ధిప్రద, సర్వసంపత్ప్రద, సర్వప్రియంకరి, సర్వమంగళకారిణి, సర్వకామప్రద, సర్వదుఃఖ విమోచని, సర్వమృత్యుప్రశమని, సర్వవిఘ్న నివారిణి, సర్వాంగసుందరి, సర్వార్థసాధక అను అనుగ్రహము నిచ్చే వారు పదుగురు ఉన్నారు. వారిని ప్రార్థించి సాధనాశక్తి నంది ఆరవ ఆవరణములోనికి పైకి పురోగమించుదాము.

VI. ఆరవ ఆవరణము అంతర్దశారము సర్వరక్షాకర చక్రము వైశ్వానర (అగ్ని) తత్త్వము కలది ఉన్నది. ఇందులో **10** నిగర్భ యోగినులు-సర్వజ్ఞ, సర్వశక్తిమయి, సర్వైశ్వర్యప్రద, సర్వజ్ఞానమయి, సర్వవ్యాధివినాశిని, సర్వాధారస్వరూప, సర్వపాపహర, సర్వానందమయి, సర్వరక్షాస్వరూపిణి, సర్వేప్సితఫలప్రద అను అన్ని వైపుల అన్ని విధముల సురక్ష కల్గించేవారు ఉన్నారు. వారి

సంరక్షణను పొంది ఏడవ ఆవరణను ప్రవేశించుదాము.

VII. ఏడవ ఆవరణము అష్టారము సర్వరోగహర చక్రము. ప్రకృతి తత్త్వము కలది ఉన్నది. దీనిలో **8** రహస్య యోగినులైన వాగ్దేవతలు వశిని, కామేశ్వరి, మోదిని, విమల, అరుణ, జయిని, సర్వేశ్వరి, కౌళిని అను అన్ని రోగములను, అన్ని దోషములను, అన్ని తాపములను హరింపచేసి పూర్ణశుద్ధత్వము ప్రసాదించువారు ఉన్నారు. వారి నుండి దేహ, మనో, వాక్శుద్ధులను గ్రహించి ఎనిమిదవ ఆవరణము లోనికి శుభప్రవేశము చేతాము.

VIII. ఎనిమిదవ ఆవరణము త్రికోణము సర్వసిద్ధిప్రదచక్రము త్రిగుణాత్మక తత్త్వము కలది ఉన్నది. ఇచట అతిరహస్య యోగినులు ఉన్నారు. ఈ త్రికోణము వెలుపల చుట్టూ నలుగురు ఆయుధ దేవతలు మహాదుష్ట వినాశక శిష్టరక్షక శక్తులు బాణిని, చాపిని, పాశిని, అంకుశిని అనువారు ఉన్నారు. త్రికోణములో ముగురమ్మలు-ఇచ్ఛాశక్తి, మహాకామేశ్వరి (శ్రీ బ్రహ్మతో కూడి)-క్రియాశక్తి, మహావజ్రేశ్వరి (శ్రీవిష్ణువుతో కూడి)-జ్ఞానశక్తి మహాభగమాలిని (శ్రీ రుద్రుని కూడి) అను త్రివిధములైన సర్వసిద్ధులను ప్రసాదించే వారు ఉన్నారు.

ఈ ఎనిమిదవ ఆవరణములోనే త్రికోణము వెలుపలిపైన సమానాంతర చతుర్భుజములో గురుమండలము కూడా కలదు. ఈ మండలములో **7** గురు దివ్యౌఘ సమూహము (దేవగురువులు) (పరమేశ్వరపరమేశ్వరి, మిత్రేశమయి, షష్ఠీశమయి, ఉడ్డీశమయి, చర్యానాథమయి, లోపాముద్రామయి, అగస్త్యమయి అనువారు), **4** గురు సిద్ధౌఘ గురుసమూహము (కాలతాపనమయి, ధర్మాచార్యమయి, ముక్తకేశీశ్వరమయి, దీపకళానాథమయి అనువారు) మరియు **8** గురు మానవౌఘగురు సమూహము (విష్ణుదేవమయి, ప్రభాకరదేవమయి, తేజోదేవమయి, మనోజదేవమయి, కల్యాణదేవమయి, వాసుదేవమయి, రత్నదేవమయి, శ్రీరామానందమయి అనువారు) కలరు. ఈ **19** గురువులను లయాంగ దేవతలంటారు. సప్తమావరణలోని వాగ్దేవతలు కీర్తించిన లలితా సహస్రనామ గానమును ఆమోదించినవారు వీరే.

ఈ గురుమండలానికి ప్రణమిల్లి ఆయుధ శక్తుల స్వీకరించి దేవీత్రయము నుండి సర్వసిద్ధుల నందుకొని ముందుకువెళ్లి తొమ్మిదవ ఆవరణమును దర్శించి అనుభూతి చెందుదాము రండి.

IX. తొమ్మిదవ ఆవరణము బిందువు, సర్వానందమయ చక్రము సర్వయోని తత్త్వము గలది విరాజమానమై వెలుగుతున్నది. ఇది పరాపరరహస్య యోగినీ మందిరము. దీని అంచులో ఆరుగురు శ్రీదేవి వారి షడంగ దేవతలు-హృదయదేవి, శిరోదేవి, శిఖాదేవి, కవచదేవి, నేత్రదేవి, అస్త్రదేవి అను శ్రీ మహాత్రిపురసుందరీదేవి అంగభూతమైనవారు ఉన్నారు.

బిందువు కేంద్రమున దేదీప్యమానమై, సర్వశక్తుల మూలశక్తి, సర్వదేవతల అధిదేవత, ముగురమ్మల మూలపుటమ్మ త్రిపుర, త్రిపురేశీ, త్రిపురసుందరి, త్రిపురవాసిని, త్రిపురాశ్రీ, త్రిపురమాలిని, త్రిపురసిద్ధ, త్రిపురాంబ అను రూపములలో, మొదటి ఎనిమిది ఆవరణలకు అధిదేవి సౌందర్యలహరి, పరమానందలహరియై, అద్వితీయ సౌందర్యముతో, అనంతసూర్యుల వెలుగుతో, చిరునవ్వు ముఖముతో, దయాకరుణాసాగర స్వరూపములో ప్రకాశమైన శ్రీ మహాత్రిపుర సుందరి శ్రీ లలితాంబిక పరమచైతన్యప్రభతో దర్శనము, అనుగ్రహము, అభయము, ఆనందమును ఇస్తూ ఉన్నారు.

శ్రీచక్ర భావార్థము-సిద్ధిమార్గము

1. భూపురములో:

a) నియతి, శృంగారము, భయానకము, రౌద్రము, భీభత్సము, హాస్యము, వీరము, కరుణము, అద్భుతము, శాంతములనెడు **10** రసముల రుచిని మరియు అణిమ, లఘిమ, మహిమ, ఈశిత్వము, వశిత్వము, ప్రాకామ్యము, భుక్తి, ఇచ్ఛ, ప్రాప్తి, సర్వకామసిద్ధి అను **(10)** సిద్ధులను దాటి

b) కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము, పుణ్యము, పాపము అను **8** ఆటంకములను దాటి, **(8)**

c)మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరము, అనాహతము, విశుద్ధి, ఆజ్ఞ, ఊర్ధ్వసహస్రారము, అధః సహస్రారము, లంబికాగ్రము, సర్వసమష్టి అను **10** కుండలీని చక్ర శక్తులను జాగృతి చేసి పురోగమించి **(10)**, **(10+8+10=24)**,

II. షోడశదళ పద్మమున: పృథివి, జలము, అగ్ని, వాయు ఆకాశము అను పంచభూతముల శాంతినంది, శ్రోత్రము, త్వక్, చక్షు, జిహ్వా, ఘ్రాణములు అను పంచ జ్ఞానేంద్రియముల తృష్ణను అధిగమించి, వాక్కు, పాణి, పాదములు, పాయు, ఉపస్థలను పంచ కర్మేంద్రియములను శుద్ధముగ ఉంచి, మనస్సును పరిశుద్ధము చేసుకొని ముందుకు సాగి **(16)**

III. అష్టదళ పద్మమున: వచనము, ఆదానము, ఆగమనము, విసర్గము, ఆనందము, హానబుద్ధి, ఉపాదానబుద్ధి, ఉపేక్షాబుద్ధి అను **8** క్రియలను సత్క్రియలుగా పరిణామము చేసి **(8)**

IV. చతుర్దశారములో: అలంబుస, కుహు, విశ్వోదర, వారణ, హస్తిజిహ్వా, యశోవతి, పయస్విని, గాంధారి, పూష, శంఖిణి, సరస్వతి, ఇడ, పింగళ, సుషుమ్న అను **14** నాడులను ధ్యానములో ప్రాణాయామముతో చైతన్యవంతము చేసి **(14)**

V. బాహ్యదశారమున: ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము, నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయము అను (పంచ + పంచ) **10** ప్రాణవాయువులను ప్రాణాయామముతో శుద్ధచైతన్యశక్తులుగా ప్రణీతము చేసి **(10)**

VI. **అంతర్దశారమున:** రేచకము, పాచకము, శోషకము, దాహకము, పావకము, క్షారకము, ఉద్గారకము, క్షోభకము, జృంభకము, మోహకము అను పది జఠరాగ్నులను ఉద్వేగరహిత శాంతిలో చల్ల చేసి

VII. **అష్టారమున:** శీతము, ఉష్ణము, సుఖము, దుఃఖము, ఇచ్ఛ, సత్వము, రజస్సు, తమస్సు అను (8) ద్వందములు (4), కోరిక (1) మరియు గుణముల (3) కతీతమగుచు (8)

VIII. **త్రికోణము వెలుపలలోపల:** తన్మాత్రలు, మనస్సు, రాగము, ద్వేషముల (4) పూర్ణశుద్ధి చేసి, సర్వగురువుల ఆశీస్సులు అనుజ్ఞనంది అవ్యక్తము, మహత్, అహంకారము అను 3 ప్రకృతి రూపముల శుద్ధ చైతన్యానుగ్రహమునంది (3) (4+3=7)

IX. **బిందువునందు:** కరుణ, బుద్ధి, వివేకము, స్వరక్షణ, దృష్టి, సామర్థ్యముల పూర్ణముగా గ్రహించి స్వయము చైతన్య స్వరూపమగుచు పరమశక్తి చైతన్యములో లీనము కావటమే మహాత్రిపురసుందరి సదాశివుల సాయుజ్యమందుట (1) (మొత్తము 108).

ఇది శ్రీచక్ర భావార్థము

దివ్యదర్శన సాధనామార్గ అష్టోత్తర శత మందారమాల

శ్రీ చక్రములలోని నవావరణముల చైతన్యార్థము ఈ క్రింది విధము :

1. a) వినయము పెంపొందించి, అహంకారము తగ్గించి, సహకారము చేసి, జనుల కాపాడి, ప్రేమ ప్రసరించి, ధృఢనిశ్చయముతో నుండి, కార్యనిరతత పొంది సాధన చేయుచు ప్రయత్నించి, ఆశీస్సులంది (10)

   b) విద్యనభ్యసించి, ఆరోగ్యముగ నుండి, బాధ్యత నిర్వహించి ప్రజల రక్షించి మరియు దుష్టుల శిక్షించి, సకారాత్మకముల పెంపొందించి మరియు నకారాత్మకముల నిర్మూలించి, అధర్మముల మసిచేసి, సంపద పెంపొందించి పంచుకొని (8)

   c) వాస్తవము ఆధారముగా చేసుకొని, సమైక్య సంతోషమున నుండి, కార్యములను బలముతో చేయుచు, ప్రేమ ప్రసరించి, జ్ఞానయుతమైన సంభాషణలతోనుండి, ఏకాగ్రతను అంది, చైతన్యానుభూతినంది, సంకల్ప బీజశుద్ధినంది, సృజనశక్తినంది, సమష్టి చైతన్యము ననుభవించి, (10)

II. కరుణతో అమృతత్వమ్మునంది, మన్నించి మాన్యత పొంది, జీవులను పోషించి, తుష్టిచెంది, ఆహ్లాదమున రతి నంది, ధృతినిలిపి, నవ్వు వెన్నెల వలె విరియగా, మైత్రిలో వెలుగుచు, జ్ఞానముతో కాంతినంది, విజ్ఞానజ్యోతిని వెలిగించి, స్వార్జిత శ్రీ సంపాదించి, ప్రీతినిచ్చి, అంగములు శోభిల్లగా నిరహంకారముతో పూర్ణత నంది, సర్వజనసేవతో పూర్ణామృతము నంది, (16)

III. వాక్పుష్పముల సుగంధమును ప్రసరించి, సమర్పణగా ఆదానము చేసి, గమనము ప్రదక్షిణమువలె కాగా, త్యాగభావముతో విడుపు చేసుకొని, సద్భావ సంతోషములు పంచి, బంధముల తలుపులు వీడి, ఇవ్వటము నేర్చుచు, ఉపేక్షతో స్థిరముగా నుండి,(8)

IV. కరుణతో క్షోభలను తగ్గించి, సౌజన్యముతో హృదయముల కరిగించి, మంచితనముతో నుండి, సహాయముతో ఆహ్లాదమునిచ్చి, దరహాసముతో సమ్మోహనము చేసి, ధైర్యముతో స్తంభమువలె నిలిచి, కాపాడుటకు విజృంభించి, మైత్రితో వశము చేసుకొని, కళలతో రంజింపచేయుచు, వాక్ప్రతిభతో ఉత్తేజపరచుచు, ప్రయత్నముతో సర్వార్థముల సాధించి, శుద్ధి సాధనలతో సంపదలను అంది, సత్యముతో వాక్కులను మంత్రములుగా చేసి, అన్ని ద్వంద్వములను దాటి, (14)

V. ఉద్యమముతో, సత్త్వములో అన్ని సిద్ధులంది, ఉన్నది పంచుకొని సంపత్తిని పెంచి, ప్రేమించి ప్రియమంది, శుభసంకల్పములు చేసి, శ్రమించి, తృష్ణ తీసివేసి, బాధ్యతలు పూర్తిచేసి, ప్రేమనిచ్చి, బుద్ధిసిద్ధుల సహితమై సకారాత్మకతో అంగసౌందర్యమంది, ఋణములు లేక సంతృప్తి పడుచు, (10)

VI. సాక్షియై సర్వము తెలిసి, అనన్య భక్తిలో నుండి, 'విషము' త్రాగి 'అమృత'మిచ్చి, నేర్చి నేర్పి సత్‌జీవనముతో వ్యాధుల నివారించి, నిరాధారులకు చేయూత విచ్చి, పశ్చాత్తాపాదులు చేసి, యోగానందమంది, అభయమిచ్చి, ఆశీస్సులంది, **(10)**

VII. ప్రియవచనములతో, అభినందనలతో, తీయని పలుకులతో, సత్యవాక్కులతో, సౌందర్యానంద వచనములతో, బుద్ధి నిండిన సూక్తులతో, వివేకవచనములతో, వాక్కులను జ్ఞానవిజ్ఞానముతో దివ్యము చేసి అభ్యాసముతో ప్రావీణ్యముతో భాషణా కౌశల్యము నంది,**(8)**

VIII. ధ్యాన బాణమును క్రియాయోగ చాపముతో సంధించి చేసి, ధైర్యనిశ్చిత దృష్టితో దుష్టశక్తుల కట్టివేసి, దుశ్చర్యల నంకుశముతో నాపి **(4)**

ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తుల ప్రత్యక్షానుభూతి నంది **(3) (4+3=7)**

IX. కరుణా హృదయముతో నుండి, బుద్ధి వెలిగి, వివేకము ప్రకాశించి, భక్తి కవచమంది, దర్శనభాగ్యమునంది, అస్త్రశరణ్యమంది **(6)**

శ్రీమహాత్రిపురసుందరిలో త్వమేవాహమను అద్వైతానందానుభూతి యగుచు సౌందర్యానందరూప పూర్ణదేవీదేవానుభవమే పరమసాయుజ్యము. **(1) 108**

ఇది దివ్యదర్శన సాధనామార్గ అష్టోత్తర శత మందారమాల.

12

त्वदीयं सौन्दर्यं तुहिनगिरिकन्ये तुलयितुं
कवीन्द्राः कल्पन्ते कथमपि विरञ्चिप्रभृतयः ।
यदालोक्यौत्सुक्यादमरललना यान्ति मनसा
तपोभिर्दुःप्रापामपि गिरिशसायुज्यपदवीम् ॥१२॥

త్వదీయం సౌందర్యం తుహినగిరికన్యే! తులయితుం
కవీంద్రాః కల్పంతే కథమపి విరించిప్రభృతయః
యదాలోకౌత్సుక్యాదమరలలనా యాంతి మనసా
తపోభిర్దుష్ప్రాపామపి గిరిశ సాయుజ్యపదవీమ్॥ 12

12. నీ సౌందర్యమ్ము, తుహినగిరికన్య! తులవేయ గలరు యెవరు
విరించి మొదలైన కవీంద్రులు గూడ తులవేయలేరు
నీయందము చూచి అమరకాంతలు మనమునందు
తపమున గూడ యందలేని గిరీశ సాయుజ్యము చెందుచుంద్రు.


अरे ओ हिमालयपुत्री ! सौन्दर्य की उपमा देने में आपको, ब्रह्माप्रभृति कविश्रेष्ठ्यादि तक सामर्थ्यता नहीं कीसी ओरकी पर अतिकष्टमय तपसे प्राप्त दुर्लभ शिवसायुज्य पदवी, हा मनोमन प्राप्त कर लेती है देवस्त्रियाँ सौंदर्य आपका ॥१२॥

કેમ વર્ણવું અતુલ્ય સૌંદર્ય તારૂં હે હિમાલય કન્યા ! બ્રહ્માદિ કવિશ્રેષ્ઠો મહાયત્નેય વિફળ રહેતા,
અતિકષ્ટમય તપેય દુર્લભ દેવાંગનાઓ એકાગ્ર ચિત્તે ધ્યાન કરતાં સહજ પ્રાપ્ત કરતી સૌંદર્ય આપનું ॥૧૨॥

12. Tvadīyaṃ saundaryaṃ tuhina-giri-kanye tulay-
ituṃ
kavīndrāḥ kalpante katham api viriñci-
prabhṛtayaḥ;
Yad-ālokautsukyād amara-lalanā yānti manasā
tapobhir duṣ-prāpām api giriśa-sāyujya-
padavīm.

12. Matchless Beauty

Your beauty, O' Daughter of the Snow Mountains,
is matchless
Brahma and other poets struggle, but are success-less
To gain oneness with Shiva, mentally, being feeling-full
This is hard to attain even through penance, painful!



Self Expression



13

नरं वर्षीयांसं नयनविरसं नर्मसु जडं
तवापाङ्गालोके पतितमनुधावन्ति शतशः ।
गलद्वेणीबन्धाः कुचकलशविस्रस्तसिचया
हठात्त्रुट्यत्काञ्च्यो विगलितदुकूला युवतयः ॥१३॥

నరం వర్షీయాంసం నయనవిరసం నర్మసు జడం
తవాపాంగాలోకే పతితమనుధావంతి శతశః
గళద్వేణీబంధాః కుచకలశవిస్రస్తసిచయా
హఠాత్త్రుట్యత్కాంచ్యో విగళితదుకూలా యువతయః॥ 13


13. వయసు ముదిరి తల నెరసి కాళ్లు కదలనివాడైన గూడ
నీ దయా దృష్టి వలన అందగాని వలె వెలుగుచుండు
వందల కొలది సుందరులు వాని మైత్రి కొరకు
నేను నేననుచు ప్రేమతోడ పరిగెత్తి వచ్చుచుంద్రు
అయినకూడ నీ దయవలననతడు చలించకుండు.

आपकी एक कृपादृष्टि मात्रसे नामर्द-वृद्ध-कुरुप नर, अंश बनता कामदेवका रूप लावण्यमयी प्राप्त कर ।
हुइ युवतियाँ कइ बावरी गिरती-पडती पीछा करती, भूली भान सब तनका वस्त्रविहीन होने पर भी दौडती ॥१३॥

સહજ તવ કૃપાદૃષ્ટિ થકી નામર્દ-વૃદ્ધ-કુરૂપ નર એ કામદેવના એ લાવણ્યમયી રૂપનો અંશ પામી જતા તરત,
બાવરી બની કૈં સેંકડો તરૂણીઓ પ્રેમવશ ભાન ભૂલી,પડતી આખડતી વસ્ત્રવિહિન થવા છતાં પીછો કરતી ॥૧૩॥

13. Naraṃ varṣīyāṃsaṃ nayana-virasaṃ narmasu jaḍaṃ
tavāpāṅgāloke patitam anudhāvanti śataśaḥ;
Galad-veṇī-bandhāḥ kuca-kalaśa-visrasta-sicayā
haṭhāt truṭyat-kāñcyo vigalita-dukūlā yuva-tayaḥ.

13. Transforming Glance
Even an old, ugly, decrepit and powerless man!
Will be transformed by Your kind glance as a handsome one!
After him hundreds of damsels will run,
Will compete for his association and attention!
Even then, by your grace, he remains a stable one


WINNING HARMONIOUS RELATIONS
ACTIONS
FEELINGS
THOUGHTS
Success
Success
Success
POSSIBLE
Success
Success
Success
Body
Mind
Intellect

14

क्षितौ षट्पञ्चाशद् द्विसमधिकपञ्चाशदुदके
हुताशे द्वाषष्टिश् चतुरधिकपञ्चाशदनिले ।
दिवि द्विः षट्त्रिंशन् मनसि च चतुःषष्टिरिति ये
मयूखास् तेषामप्युपरि तव पादाम्बुजयुगम् ॥१४॥

క్షితౌ షట్పంచాశద్ద్విసమధికపంచాశదుదకే
హుతాశే ద్వాషష్టిశ్చతురధికపంచాశదనిలే
దివి ద్విషట్త్రింశన్మనసి చ చతుష్షష్టిరితి యే
మయూఖాస్తేషామప్యుపరి తవ పాదాంబుజయుగమ్॥14

14. ఏబదియారు భూమియందు ఏబదిరెండు జలమునందు
అరువదిరెండు వహ్నియందు ఏబదినాల్గు వాయువందు
దెబ్బదిరెండు ఆకాశమందు అరువదినాల్గు మనమునందు
మున్నూట అరువది కిరణములు వెలుగుచుండు షట్చక్రమ్ములందు
వాటిపైన సహస్రారమున నీపాదాంబుజయుగమువుండు


पृथ्वीतत्त्वरूप मूलाधार में ५६, जलतत्त्वरूप मणिपूरमें ५२, अग्नितत्त्वरूप स्वाधिष्ठानमें ६२, वायुतत्त्वरूप अनाहतमें ५४ ।
आकाशतत्त्वरूप विशुधाक्षमें ७२, मनतत्त्वरूप आज्ञाचक्र ६४, मयूखा-३६० पर विराजमान है चरणयुग्म आपका ॥१४॥
(हे भगवति ! शिवशक्ति युग्मसे उत्पन्न ३६० ये किरणों का)

પૃથ્વી પર છપ્પન, બાવન જલમાં મણિપૂરે, અગ્નિમાં બાસઠ સ્વાધિષ્ઠાને, વાયુરૂપ અનાહતમાં ચોપન,
આકાશરૂપ વિશુધાક્ષે બોતેર, મન મહીં આજ્ઞાએ ચોસઠ,મળી(૩૬૦) કિરણો પર સદા ચરણકમલ રહે આપનો ॥૧૪॥

14. Kṣitau ṣaṭ-pañcāśad dvi-samadhika-pañcāśad
udake
hutāśe dvā-ṣaṣṭiś catur-adhika-pañcāśad anile;
Divi dviḥ-ṣaṭtriṃśan manasi ca catuḥ-ṣaṣṭir
iti ye
mayūkhās teṣām apy upari tava pādāmbuja-
yugam.

14. Lotus Feet
Fifty-six in Earth, the Moolaadhaara
Fifty-two in Water, Manipoora
Sixty-two in Fire, Swadhishtana
Fifty-four in Air, Anahata
Seventy-two in Space, Vishudhdhi chakra
Sixty-four in Mind, Agna
In all six chakras are three hundred sixty light rays
Above these consciousness light rays
Are Your glorious lotus feet always!

14



శ్రీ చక్ర ఆవరణములు - కుండలినీ షట్చక్రములు - వివిధతత్త్వములు - మయూఖములు - కిరణములు

శ్రీమాత అసీమిత మహా దివ్యకాంతి స్వరూపము. అమ్మవారు వెలిగే దివ్యస్థానము బిందువు అనగా సహస్రారము. ఈ సహస్రారము అతీతమైన దేవి స్వరూపమైతే దాని క్రిందన వున్న షట్చక్రములు సీమితకాంతి కలిగిన జగద్రూపము, శరీరరూపము. అయితే శ్రీదేవి యొక్క చైతన్య ప్రకాశము అనంతకిరణ సహితమైనదైనను, ఈ ఆరుచక్రములలో సీమిత కిరణయుతమై వెలుగుచుండును. అమిత తేజోరాశియైన శ్రీ మహాత్రిపురసుందరి కిరణములు షట్చక్రములలో వివిధ తత్త్వములైన పంచభూతములు, పంచకర్మేంద్రియములు, పంచజ్ఞానేంద్రియములు, పంచతన్మాత్రలు, దశేంద్రియార్థములు (విషయములు, కార్యములు), ప్రకృతి, పురుషుడు కాలము, మనస్సు, మహత్తు మొదలైన వాని రూపములో వుంటాయి. ఆయాచక్రముల తత్త్వములు, కిరణములు, మయూఖములు ఈ విధము :

1. **మూలాధారము, భూపురము, త్రైలోక్యమోహన చక్రము:** పద-పాద-ఊరు-కట్యధోభాగ ప్రదేశము, పృథివీతత్త్వము. పంచతన్మాత్రలు (5), పంచభూతములు (5), పంచ జ్ఞానేంద్రియములు (5), పంచ కర్మేంద్రియములు (5), అంతఃకరణములు (4), కాల పురుష, ప్రకృతి మహత్తులు (4) = మొత్తము 28, శివశక్తులకు రెంటికీ వర్తిస్తాయి. మొత్తము కిరణములు, మయూఖములు, రశ్మలు 28 × 2 = 56

2. **మణిపూరకము (స్వాధిష్ఠానము) షోడషదళ పద్మము, సర్వాశాపరిపూరక చక్రము :** కటి నుండి నాభి వరకుండు ప్రదేశము, జలతత్త్వము. పంచభూతములు (5), పంచ జ్ఞానేంద్రియములు (5), పంచకర్మేంద్రియములు (5), జ్ఞానేంద్రియ కర్మేంద్రియార్థములు (5 + 5), మనస్సు (1). మొత్తము 26. శివశక్తులకు అన్వయమైనవి = 26 × 2 = 52 కిరణములు, మయూఖములు.

3. **స్వాధిష్ఠానము (మణిపూరకము), అష్టదళ పద్మము, సర్వసంక్షోభణచక్రము, నాభి ప్రదేశము, అగ్ని తత్త్వము :** పంచభూతములు (5), పంచతన్మాత్రలు (5), జ్ఞానేంద్రియములు (5), కర్మేంద్రియములు (5), జ్ఞానేంద్రియార్థములు (5),

కర్మేంద్రియార్థములు (5) మనస్సు (1) మొత్తము 31 కిరణములు. శివశక్తులకు అన్వయమైనవి = 31 × 2 = 62 కిరణములు.

4. **అనాహతము, చతుర్దశారము, సర్వసౌభాగ్యదాయక చక్రము :** కుక్షిప్రదేశము, వాయుతత్త్వము. పంచభూతములు (5), పంచతన్మాత్రలు (5), పంచజ్ఞానేంద్రియములు (5), పంచకర్మేంద్రియములు (5), అంతఃకరణములు (4), కాల, పురుష, ప్రకృతులు (3). మొత్తము కిరణములు = 27. శివశక్తులకు అన్వయమైనవి = 27 × 2 = 54 కిరణములు.

5. **విశుద్ధి, బహిర్దశారము, సర్వార్థసాధక చక్రము :** కంఠప్రదేశము, ఆకాశతత్త్వము. శివ, శక్తి, సదాశివ, ఈశ్వర, శుద్ధ విద్యా, మాయా, కలా, విద్యా, రాగ, కాల, నియతి, పురుష, ప్రకృతి, అహంకార, బుద్ధి, మనస్సు అనునవి (16) + జ్ఞానేంద్రియములు (5) కర్మేంద్రియములు (5) + పంచతన్మాత్రలు (5) + పంచభూతములు (5) = మొత్తము 36. శివశక్తులకు అన్వయమైనవి 36 × 2 = 72 కిరణములు.

6. **ఆజ్ఞాచక్రము, అంతర్దశారము, సర్వరక్షాకర చక్రము :** భ్రూమధ్య ప్రదేశము, మానస తత్త్వము :

1. పరాతత్త్వములు : పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీ
2. ఇచ్ఛాశక్తి తత్త్వములు : కర్తుం, కారయితుం, ఉపకర్తుం, ప్రతికర్తుం, ఉదాసీతుం (5)
3. జ్ఞానశక్తి తత్త్వములు : జ్ఞాతృ, జ్ఞేయ, జ్ఞప్తి (4)
4. క్రియాశక్తితత్త్వములు : ఇష్టం, పూర్తిం, స్వాధ్యాయం, జపం, పూజా, తపం, దానం (7)
5. కుండలికా భూవికా భేధములు : ఉన్మయ, లయ, ప్రత్యగ్వృత్తి, విశ్రాంతి (4)
6. మాతృకావర్ణాష్టక భేదములు (8)

మొత్తము తత్త్వములు : 4 + 5 + 4 + 7 + 4 + 8 = 32

శివశక్తి భేదము వలన తత్త్వములు = 64

మొత్తము కిరణములు :

1. మూలాధారము	=	56 +
2. మణపురము	=	52 +
3. స్వాధిష్ఠానము	=	62 +
4. అనాహతము	=	54 +
5. విశుద్ధి	=	72 +
6. ఆజ్ఞి	=	64 +
మొత్తము	=	360 కిరణములు

ఈ విధముగా షట్చక్రముల యందు 360 రశ్మలు, మయూఖములు కలవు.

ఇంకొక విధముగా చూస్తే : ఒక సంవత్సరమున వుండు 360 దినములకు రొజుకొక కిరణము చొప్పున 360 కిరణములుయగును.

1. మూలాధారములో వున్న 56 కిరణములు వసంత ఋతువులోని 56 దినములకు సరిపోవును.
2. మణిపూరకములోని 52 కిరణములు గ్రీష్మ ఋతువులో 52 దినములకు సరిపోవును.
3. స్వాధిష్ఠానములోని 62 కిరణములు వర్షఋతువులోని 62 దినములకు సరియగును.
4. అనాహతములోని 54 కిరణములు శరదృతువులోని 54 దినములకు సరియగును.
5. విశుద్ధిచక్రములోని 72 కిరణములు హేమంత ఋతువులోని 72 దినములకు సరియగును.
6. ఆజ్ఞాచక్రములోని 64 కిరణములు శిశిర ఋతువులోని 64 దినములకు సరియగును.

మూలాధారము మరియు మణిపూరకము కలసి అగ్నికాండ అని అనబడును. ఈ రెండు చక్రములకు సంధించినది బ్రహ్మగ్రంథి. స్వాధిష్ఠానము మరియు అనాహతముకలిగి సూర్యకాండ అని అనబడును. దీనికి సంబంధించినది విష్ణుగ్రంథి. విశుద్ధి మరియు ఆజ్ఞాచక్రములు కలిసి చంద్రకాండ అని అనబడెను. దీనికి సంబంధించినది రుద్రగ్రంథి.

అగ్నికాండలోని కిరణములు = **56 + 52 = 108**

సూర్యకాండలోని కిరణములు = **62 + 54 = 116**

చంద్రకాండలోని కిరణములు = **72 + 64 = 136**

మొత్తము = **360**

శ్రీదేవి ధామము అగ్ని, చంద్ర, సూర్యకాండలకు పైన, అతీతమై దివ్యముగా వెలుగుచుండును. పిండాండము, బ్రహ్మాండములకు సంబంధించిన అగ్ని, సూర్య, సోమాగ్నులకు అతీతమైన సహస్రకమలము జ్యోత్స్నామయలోకము. ఈ మూడు కాండల కిరణములలో వాటి స్వభావ భేదములు వున్నవి.


అగ్నిజ్వాలలోని కిరణములు జ్వాలలు. సూర్యకాండలోని కిరణములు కిరణములు. చంద్రకాండలోని కిరణములు కళలు.


(బ్రహ్మసూత్రముల ప్రకారము ఒక రోజులో పుట్టే ఆలోచనాభావాలను ఒక మనోవృత్తి అని అంటే సంవత్సరమునకు **360** మనోవృత్తులు అంటే మనశ్చితాలు అవుతాయి. ఇవియే అగ్నిరహస్యములో చెప్పబడిన అగ్నులు బ్ర.సూ. **III-3-44** బ్ర.సూ.బోధామృతలహరి పేజీ **289** చూడగలరు.)


ఇక షట్చక్రములకు మరియు షట్చక్రములకు పైన వున్న శ్రీదేవి ధామము గూర్చి ముందుకుసాగి తెలుసుకొందాము.

శ్రీ చక్ర నవ ఆవరణములు - కుండలినీ నవ చక్రములు - తత్త్వములు - కిరణములు - పూర్ణజ్యోత్స్న ధ్యానయోగము - ధ్యానము - దర్శనము - అద్వైతము

క్ర.సం.	చక్రములు	నామములు	యోగము	చైతన్యములు	స్థానములు	తత్త్వములు	వివరములు
9	బిందువు సర్వానందమయ	సహస్రార	ఖ్ష్రీఁ	ఆజ్ఞా చక్రము నుండి సహస్రారము వరకు	బ్రహ్మరంధ్ర	అద్వైతము	సర్వానందమయము అగుచునుండి శ్రీ పరమేశ్వరి అనుభూతి యగుచు సౌందర్యానందలహరి ప్రవహించుచు నిరంతర చైతన్య జ్యోత్స్న వెలుగుచుండి శివశక్తుల ఐక్యత్వమున అద్వైత అద్వితీయము వెలుగును.
8	త్రికోణము సర్వసిద్ధిప్రద	సోమ	ఖ్ష్రీఁ		మస్తక	త్రిగుణాధి పత్యము	సర్వసిద్ధిప్రదము, త్రిగుణాధిపత్యము, సర్వాయుధశక్తి లభ్యము, ఇచ్ఛాశక్తి-క్రియాశక్తి-జ్ఞానశక్తుల అనుగ్రహము, గురుమండల దర్శనము, పూర్ణవాక్సిద్ధి, శ్రీదేవి అపరోక్షానుభూతి.
7	అష్టారము సర్వరోగహర	మానస	ఖ్ష్రీఁ		లలాట	నిత్య శరద్జ్యోత్స్న	శ్రీదేవి పాదముల అనుగ్రహము, నిత్యశరద్జ్యోత్స్నానుభూతి, వాగ్దేవతలు-వశిని, కామేశ్వరి, మోదిని, విమల, అరుణ, జయిని, సర్వేశ్వరి, కౌళిని అనువారలు సర్వరోగహరణము
6	అంతర్దశారము సర్వరక్షాకర	ఆజ్ఞ	ఖ్ష్రీఁ	ఆజ్ఞా చక్రము నుండి షట్చక్రములు వరకు	భ్రూమధ్య	మానస తత్వము	64 మానసతత్త్వములు శిశిరఋతువులోని 64 దినములు. రేచక, పాచక, శోషక, దాహక, క్షారక, ఉద్ధారక, క్షోభక, జృంభక, మోహక అను 10 జఠరాగ్నులు. సర్వజ్ఞ మొదలైన 10 సర్వ రక్షాకర దేవతలు.
5	బహిర్ధశారము సర్వార్థ సాధక	విశుద్ధి	ఖ్ష్మ్రీఁ		కంఠ	ఆకాశ తత్వము	72 ఆకాశతత్త్వములు, హేమంత ఋతువు 72 దినములు. ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన, నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనంజయ అను 10 ప్రాణములు. సర్వసిద్ధి మొదలైన 10 యోగినీ దేవతలు.
4	చతుర్ధశారము సర్వసౌభాగ్యదాయక	అనాహత	ఖ్ష్మ్రీఁ		కుక్షి	వాయు తత్వము	54 వాయుతత్త్వములు, శరదృతువు 54 దినములు. అలంబుసానుండి ఇడ, పింగళ, సుషుమ్నా వరకు 14 నాడీ దేవతలు. వచన, ఆదాన, గమన, విసర్గ, ఆనంద, హానబుద్ధి, ఉపాదానబుద్ధి, ఉపేక్షాబుద్ధి అను 8 క్రియలు.
3	అష్టదళ పద్మ సర్వసంక్షోభణ	స్వాధిష్ఠాన (మణిపూరక)	ఖ్ష్మ్రీఁ		నాభి	అగ్ని తత్వము	62 అగ్నితత్త్వములు, వర్షఋతువు 62 దినములు. అనంగకుసుమ మొదలైన 8 అనంగదేవతలు, వచన, ఆదాన, గమన, విసర్గ, ఆనంద, హానబుద్ధి, ఉపాదాన, ఉపేక్ష అను 8 క్రియలు.
2	షోడషదళ పద్మ సర్వాశాపరిపూరక	మణిపూరక (స్వాధిష్ఠాన)	ఖ్ష్మ్రీఁ		కటి నుండి నాభి వరకు	జల తత్వము	52 జలతత్త్వములు, గ్రీష్మ ఋతువు 52 దినములు. కామేశ్వరి మొదలైన 16 నిత్యా దేవతలు, పంచభూతములు, కర్మేంద్రియములు, జ్ఞానేంద్రియములు.
1	భూపురము త్రైలోక్యమోహన	మూలాధార	ఖ్ష్మ్రీఁ		పద,పాద,ఊరు, కట్యధోభాగ	పృథివి తత్వము	56 పృథివితత్త్వములు, వసంతఋతువు 56 దినములు. అణిమాది 10 సిద్ధులు, బ్రాహ్మీ మొదలైన 8 ద్వారశక్తులు. సర్వసంక్షోభిణి మొదలైన 10 దేవతలు.






ALL ROUND PROSPIRITY
Prospirity Prospirity
Prospirity Prospiriny
Prospirity Prospirity

15

शरज्ज्योत्स्नाशुभ्रां शशियुतजटाजूटमकुटां
वरत्रासत्राण-स्फटिकगुटिका-पुस्तक-धराम् ।
सकृन्नत्वा नत्वां कथमपि सतां संनिदधते
मधुक्षीरद्राक्षामधुरिमधुरीणा भणितयः ॥१५॥

శరజ్జ్యోత్స్నాశుద్ధాం శశియుతజటాజూటమకుటాం
వరత్రాసత్రాణస్ఫటికఘుటికాపుస్తకకరామ్
సకృన్న త్వా నత్వా కథమివ సతాం సన్నిదధతే
మధుక్షీరద్రాక్షామధురి మధురీణాః ఫణితయః॥ 15


15. శరత్ జ్యోత్స్నవలె శుద్ధమైన తేజోరాశి, శశియుత జటాజూట మకుటము ధరించు దేవి వరము, త్రాసత్రాణముల రెంటి గూడి, స్ఫటిక మణిమాల పుస్తకము చేతుల ధరించు నిన్ను ఒకసారియైన మ్రొక్కినంత ద్రాక్ష మధు క్షీర ధారల తీపి కలుగు వాక్ ధురీణత్వము సరికలుగుచుండు.


पूर्णचन्द्ररोशनीसम धवलवदना, मुकुट दूजकाचांद मस्तकधारी, हस्तद्वय वर-अभय मुद्रा धारी अपर स्फटिकमाला-पुस्तकधारी ।
हे भगवति दर्शन करे साधक सौम्य स्वरूपका एक बार तो भी, कैसे न प्राप्त कर ले माधुर्यता मध्वादि मिश्रित पंचामृतका भी ॥१५॥

શરદચાંદની સમ ઉજ્જવળ, બીજચન્દ્ર મુકટથી શોભિત જટાઓ, ધરે અભયમુદ્રા-સ્ફટિકમાલા ને પુસ્તક કરે,
હે ભગવતિ દર્શન કરે સાધક એકવાર આ સૌમ્ય સ્વરૂપનું તો કેમ ન પામે માધુર્યતા મધમિશ્રિત પંચામૃતની ॥૧૫॥

15. Śaraj-jyotsnā-śubhrāṃ śaśi-yuta-jaṭā-jūṭa-
makuṭāṃ
vara-trāsa-trāṇa-sphaṭika-ghuṭikā-pustaka-
karām;
Sakṛn na tvāṃ natvā katham iva satāṃ saṃni-
dadhate
madhu-kṣīra-drākṣā-madhurima-dhurīṇā bha-
ṇitayaḥ.

15. Sweet Speech
Bright like pure autumnal moonlight You are!
Wonderful with curly plaited hair, with crown and crescent moon You are!
With fearlessness and plenty-fullness assuring hands, You are!
When, even once any one bows down to You
You grant him skillful speech, sweet like grapes, honey and milk, true!




COMPLETE KNOWLEDGE
FULL
FULL
FULL
FULL
FULL
FULL

16

कवीन्द्राणां चेतःकमलवनबालातपरुचिं
भजन्ते ये सन्तः कतिचिद् अरुणामेव भवतीम् ।
विरञ्चिप्रेयस्यास् तरलतरशृङ्गारलहरी-
गभीराभिर्वाग्भिर्विदधति सतां रञ्जनममी ॥१६॥

కవీంద్రాణాం చేతః కమలవనబాలాతపరుచిం
భజంతే యే సంతః కతిచిదరుణామేవ భవతీమ్
విరించిప్రేయస్యాస్తరుణతరశృంగారలహరీ
గభీరాభిర్వాగ్భిర్విదధతి సతాం రంజనమమీ॥ **16**


16. కవీంద్రుల మనఃకమలములకు బాలసూర్య ప్రభవైన నిన్ను
భజించుచుండు సత్పురుషులులైన వారు
శారదాదేవి తరుణ శృంగారలహరి వంటి
గంభీర వాక్ శోభతో సభారంజనము చేయుచుంద్రు.


भजे कदिक संतो बाल भगवति सूर्य सदृशा, करे जागृत चित्तकमलको भगवति तु अरुणा ।
गुंजत स्तुति वंदना मधुर शृंगाररसे ब्रह्माणिका, करत नंदन मा गभीरावाणि से रसिकजनोंका ॥१६॥

ભજે કદિક કવીન્દ્રો ઉદિત બાલસૂર્યને અરુણા નામે, કરે ચિત્તકમળને વિકસિત ભગવતિ તેના,
સરસ્વતીની મધુર તરુણતર શૃંગારરસ વહેતી ગભિરાવાણિથી રસિકજનોનું મનોરંજન કરે ॥૧૬॥

16. Kavīndrāṇāṃ cetaḥ-kamalavana-bālātapa-
rucim
bhajante ye santaḥ kati cid aruṇām eva
bhavatīm;
Viriñci-preyasyās taruṇatara-śṛṅgāra-laharī-
gabhīrābhir vāgbhir vidadhati satāṃ rañjanam
amī.

16. Morning Sunlight
For the lotus like hearts of poets, morning sunlight is You!
The blessed noble saints, whoever worship You
Will be granted with glory of speech and knowledge glow,
In the assemblies of people, like river of knowledge,
their speech will flow!


వం
వం
వం


KNOWLEDGE-UNDERSTANDING
PROTECTION
AWARE
PROTECTIN
KNOW
KNOW
ALERT
KNOW
AWARE
INTELLECT.
INTUTION
INSTINCT
PROTECTION

17

सवित्रीभिर्वाचां शशिमणिशिलाभङ्गशुचिभिर्
वशिन्याद्याभिस्त्वां सह जननि संचिन्तयति यः।
स कर्ता काव्यानां भवति महतां भङ्गिसुभगै-
र्वचोभिर्वाग्देवीवदनकमलामोदमधुरैः ॥१७॥

17

సవిత్రీభిర్వాచాం శశిమణిశిలాభంగరుచిభి
ర్వశిన్యాద్యాభిస్త్వాం సహ జనని! సంచింతయతి యః
స కర్తా కావ్యానాం భవతి మహతాం భంగిరుచిభి
ర్వచోభిర్వాగ్దేవీవదనకమలామోదమధురైః॥ 17


17. ఓ! వాగ్జనని! ఇందుకాంతమణి శిలల కాంతితో వెలుగుచుండునట్టి
వశిని మొదలైన శక్తులతో గూడి శోభిల్లుచుండు నిన్ను
తలచి చక్కగా భక్తి శ్రద్ధలతో చింతించి ధ్యానించు వారు
మహాకవులై వాగ్దేవి వదన కమలామోద కావ్యములు రచించుచుండ్రు.


मणिकान्तिको अतिक्रमण करती मा भगवति करे , जो आराधना तारी वशिन्यादि अष्टसावित्रियों सह ।
कर्ता भये महाकव्योंका नवरसयुता वैखरीशक्ति सह, रचे कविता मधुरशुद्धवदना मा आपके विग्रहकी ॥१७॥

વાક્શક્તિની પ્રેરક ચન્દ્રકાન્તમણિ કાન્તિથી પરે વશિન્યાદિ અષ્ટસાવિત્રિયોં સાથે આરાધના જે કરે તારી,
નવરસયુક્ત વૈખરીશક્તિથી મહાકાવ્યોનો કર્તા બની રચે કવિતા મધુર્યસભર આમોદપૂર્ણ તારા વિગ્રહની ॥૧૭॥

17. Savitrībhir vācāṃ śaśi-maṇiśilā-bhaṅgarucibhir
vaśinyādyābhis tvāṃ saha janani saṃcinta-
yati yaḥ;
Sa kartā kāvyānāṃ bhavati mahatāṃ bhaṅgi-
subhagair
vacobhir vāgdevī-vadana-kamalāmoda-madhu-
raih.

17. Pleasant Moonlight
O' Mother! shining along with Vashini and other Goddesses is You!
They are pleasantly bright like marble moonstone, true!
Whoever thinks, meditates in that way about You and on You
Becomes a great poet approved by lotus face of Saraswati, true!


మం
మం
మం


ART-CREATIVITY
IN
IN
IN
INTELLECT
INSTNCT
INTUTION

18

तनुच्छायाभिस्ते तरुणतरणिश्रीसरणिभिर्
दिवं सर्वामुर्वीमरुणिमनिमग्नां स्मरति यः।
भवन्त्यस्य त्रस्यद्वनहरिणशालीननयनाः
सहोर्वश्या वश्याः कतिकति न गीर्वाणगणिकाः ॥१८॥

తనుచ్ఛాయాభిస్తే తరుణతరణిశ్రీసరణిభి
ర్దివం సర్వాముర్వీమరుణిమనిమగ్నాం స్మరతి యః
భవంత్యస్య త్రస్యద్వనహరిణశాలీననయనా
స్సహోర్వశ్యా వశ్యాః కతికతి న గీర్వాణ గణికాః॥ 18

18. అరుణ కాంతివలె వెల్గు నీ తనూఛాయ వలన
భూమి ఆకాశములు గూడ అరుణిమతో వెల్గుచుండు
అట్లు నిన్ను ఎవరు ఎపుడు ధ్యానించుచుండ్రు
వారికి వనహరిణ నయనలగు అప్సరసలు, ఊర్వశినిగూడి, వశమగుచునుండ్రు


जब प्रभावित होती अरुणलालिमासे नभधरा सारी, पर स्मरण आपके दिव्यप्रकाशित विग्रह मात्र से
दीर्घनयना उर्वशी सह स्वर्ग की अप्सरायें सारी , प्रभावित होती है वनमें घबरायी हिरनियों जैसे ॥१८॥


ઉગતા સૂર્ય સમાન સુન્દર કાંતિ યુકત તમારા શરીરની છાયા નભધરાને અરુણાથી પ્રભાવિત કરે છે,
સ્મરણ આ સ્વરૂપ માત્રથી ઘબરાયેલી હિરણિયોં માફક ઉર્વશી સહ સ્વર્ગની અપ્સરાઓ વશ થઇ જાય છે ॥૧૮॥

18. Tanuc-chāyabhis te taruṇa-taraṇi-śrī-dharaṇibhir
divaṃ sarvām urvīm aruṇima-nimagnāṃ
smarati yaḥ;
Bhavanty asya trasyad-vana-hariṇa-śālīna-nayanāḥ
sahorvaśyā vaśyāḥ kati kati na gīrvāṇa-gaṇikāḥ.

18. Bright Light
As You shine like the sun's morning hue!
The earth and space too shine due to the hue of You
Whoever thinks, meditates in that way about You
Becomes beloved to deer eyed beautiful damsels, true
Including the most beautiful celestial Urvashi too!

18




18. HARMONIOUS RELATIONS
OBJECTIVES
ASPIRATIONS
MISSIONS
Success
Success
Success
Completion
Middle
start
AIMS
GOALS
INTENSINS

मुखं बिन्दुं कृत्वा कुचयुगमधस्तस्य तदधो
हरार्धं ध्यायेद् यो हरमहिषि ते मन्मथकलाम् ।
स सद्यः संक्षोभं नयति वनिता इत्यतिलघु
त्रिलोकीमप्याशु भ्रमयति रवीन्दुस्तनयुगाम् ॥१९॥

19

ముఖం బిందుం కృత్వా కుచయుగమధస్తస్య తదధో
హరార్ధం ధ్యాయేద్యో హరమహిషి! తే మన్మథకలామ్
స సద్యస్సంక్షోభం నయతి వనితా ఇత్యతిలఘు
త్రిలోకీమప్యాశు భ్రమయతి రవీందుస్తనయుగామ్॥ **19**


19. హరుని సామ్రాజ్ఞి! ముఖము బిందువుగా తలచుచుండి
కుచయుగమును దాని క్రిందుగ నిలిపి యుంచి
అట్టి త్రికోణమున నీకామకళని ధ్యానించునతడు
రవీందులు స్తనయుగముగ గల్గు త్రిలోకములను భ్రమ పరచుచుండ్రు
అపుడె అతడు వనితలకు క్షోభ కల్గించుననునది చిన్నమాట.

मुखारविन्द बिन्दु एक मध्यमें नीचे बिन्दुरूप दो स्तन, अधः अर्ध काया हराकी जो ध्यावे कामकला स्वरूप ।
क्षोभित करे शशीसूर्यसम स्तनन्धयी त्रिलोकी को, आमस्त्रियों के लिए तो अत्यन्त तुच्छ बात है वो ॥१९॥

હે હર મહિષિ ! મુખારવિન્દ બિન્દુ એક, નીચે કુચયુગ બિન્દુ બે, નીચે તેની હરાર્ધકાયાને જો ધ્યાવે,
કામકલા સ્વરૂપ, કરે શશીસૂર્યસમ સ્તન ધારી ત્રિલોકીને ક્ષોભિત, ત્યાં વનિતાની તો વાત જ શી કરવી ॥૧૯॥

19. Mukhaṃ binduṃ kṛtvā kucayugam adhas tasya tadadho
harārdhaṃ dhyāyed yo haramahiṣi te man-matha-kalām;
Sa sadyaḥ saṃkṣobhaṃ nayati vanitā ity atilaghu
trilokīm apy āśu bhramayati ravīndu-stana-yugām.

19. Creative Matrix
O' Empress of Hara! Contemplating on Your face as the point
And pair of breasts as positioned below that point,
In the triangle your Kama Kala, meditates who,
He not only deludes woman of the world, true!,
But deludes all the three worlds, with Sun and Moon as breasts of You!



19

VICTORY IN ALL DIRECTONS



VICTORY WITH ALL BEINGS

20

किरन्तीमङ्गेभ्यः किरणनिकुरम्बामृतरसं
हृदि त्वामाधत्ते हिमकरशिलामूर्तिमिव यः ।
स सर्पाणां दर्पं शमयति शकुन्ताधिप इव
ज्वरप्लुष्टान् दृष्ट्या सुखयति सुधासारशिरया ॥२०॥

కిరంతీమంగేభ్యః కిరణనికురంబామృతరసం
హృది త్వామాధత్తే హిమకరశిలామూర్తిమివ యః
స సర్పాణాం దర్పం శమయతి శకుంతాధిప ఇవ
జ్వరప్లుష్టాన్ దృష్ట్యా సుఖయతి సుధాధారసిరయా॥ **20**


20. అంగ కాంతి కిరణముల అమృత రసము నెపుడు
కురిపించు చంద్రకాంత శిల్ప రమణీయ మూర్తివైన నిన్ను
తమ హృదిని నిలిపి యెవరు ధ్యానించుచుంద్రు
వారు శకుంతాధిపువోలె సర్పదర్పము జయించుచుంద్రు
జ్వరపీడితులకు అమృతధార సిరగల దృష్టిచే సుఖమిచ్చుచుంద్రు


धवलवर्णा मणियों से निर्मित है जो मूर्ति आपकी, जो अङ्ग अङ्ग से अमृतरस की किरणें बरसाती ।
ध्यान भगवति हृदय में अहर्निश है जो धरनेवाला, अमीकृपादृष्टिसे हि गमनागमनके दुःखों हरनेवाला ॥२०॥


અંગ અંગથી અમૃતકિરણો વરસાવતી, આપની ચન્દ્રકાન્તમણિ નિર્મિત, મૂર્તિનું ધ્યાન હૃદયે જે ધરે,
ખંડન કરે સર્પના અભિમાનનું ગરુડરાજ જેમ, તેમ સુધાદૃષ્ટિએ જ્વરાદિ પીડાઓનું શમન કરે ॥૨૦॥


20. Kirantīm aṅgebhyaḥ kiraṇa-nikurumbāmṛta-rasaṃ
hṛdi tvām ādhatte himakara-śilāmūrtim iva yaḥ;
Sa sarpāṇāṃ darpaṃ śamayati śakuntādhipa iva
jvara-pluṣṭān dṛṣṭyā sukhayati sudhā-sārasirayā.

20. Beauty Light
Showering the nectar from the rays of Your body light You are,
Verily the beauty of form made of moonlight marbles, You are.
You, in this way, keeps in his heart and meditates, who
He, like Garuda, the king of birds, quells pride of serpents, true!
Cures all poisonous diseases, fevers too!


౨౦
కిం
కీ
కా
కా


20
ABSORBING
ALL
DIGEST
ABSORB


JYOTIR MANDALA
SAHASRARA
LIGHTNING
RUDRAGRANDHI
AJNA
VISUDDHI
VISHNUGRANDHI
ANAHATA
MANI PURA
BRAHMA GRANDHI
SWADHISTANA
MOOLADHARA
MOON
SUN
FIRE
M
U
A


SPARK IN THE HEAD
BRIGHTNESS IN THE FACE
HEET IN THE CHEST
FIRE IN THE BELLY

21

तडिल्लेखातन्वीं तपनशशिवैश्वानरमयीं
निषण्णां षण्णामप्युपरि कमलानां तव कलाम् ।
महापद्माटव्यां मृदितमलमायेन मनसा
महान्तः पश्यन्तो दधति परमाह्लादलहरीम् ॥२१॥

తటిల్లేఖాతన్వీం తపనశశివైశ్వానరమయీం
నిషణ్ణాం షణ్ణామప్యుపరి కమలానాం తవ కలామ్
మహాపద్మాటవ్యాం మృదితమలమాయేన మనసా
మహాంతః పశ్యంతో దధతి పరమానందలహరీమ్॥ 21


21. మెరుపు తీగ వోలె సూక్ష్మమై, సూర్యచంద్రాగ్నిమయమై తేజరిల్లు,
ఆరు తామరలపైన వెలయుచుండు, మహాపద్మాటవిని విలసిల్లియుండు
నీదు కళను నిర్మల మనముతోడ ధ్యానించు మహాత్ములైన వారు
నీ అనుగ్రహముతోడ పరమాహ్లాదలహరి నందుచుంద్రు


सूर्यसोमअग्निमयी बिजलीसी चमकती कला, षड्चक्र भेदन कर जब स्थिर हुए सहस्रार में ।
मनसे दूर करे साधकका अविद्यारूपी मलका, आनन्दानुभव करे भगवति आनन्द लहरीका ॥२१॥

સૂર્યચન્દ્રઅગ્નિની વીજરેખા સમ ચમકિલી ત્રિમયી કલા, ષડ્ચક્રને ભેદી થાય સ્થિર કમલવન સહસ્રારમાં,
અવિદ્યાદિ મલ માયા રહિત શુદ્ધ મનથી ત્યારે, આનન્દાનુભવ કરે સાધક ભગવતિ પરમાનન્દ લહરીએ ॥૨૧॥

21. Taḍil-lekhā-tanvīṃ tapana-śaśi-vaiśvānara-mayīṃ
niṣaṇṇāṃ ṣaṇṇāṃ apy upari kamalānāṃ tava kalām;
Mahā-padmāṭavyāṃ mṛdita-mala-māyena manasā
mahāntaḥ paśyanto dadhati paramāhlāda-laharīm.

21. Supreme Bliss
Glorious and subtle like the lightening spark line!
Bright like Sun, Moon and Fire with full shine!
Stationed above the six lotuses bright and fine!
Being in the great lotus forest too
Your splendor is transcendental, true!
The great souls who meditate on You in this way
Ride and experience wave of Supreme Bliss in every way!


21


21
OVERALL VICTORY
VICTORY
VICTORY
VICTORY

22

भवानि त्वं दासे मयि वितर दृष्टिं सकरुणां
इति स्तोतुं वाञ्छन् कथयति भवानि त्वमिति यः।
तदैव त्वं तस्मै दिशसि निजसायुज्यपदवीं
मुकुन्दब्रह्मेन्द्रस्फुटमुकुटनीराजितपदाम् ॥२२॥

భవాని! త్వం దాసే మయి వితరదృష్టిం సకరుణా
మితి స్తోతుం వాంఛన్ కథయతి భవాని త్వమితి యః।
తదైవ త్వం తస్మై దిశసి నిజ సాయుజ్యపదవీం
ముకుంద బ్రహ్మేంద్ర స్ఫుట మకుట నీరాజిత పదామ్॥ 22


**22. "భవాని త్వం దాసేమయి వితరదృష్టిం సకరుణాం",
"భవాని! నీ దాసుడగు నాపైన కరుణ చూపు"
అని నిన్ను వేడదలచి, "భవాని త్వం" అని పలుకగానె
హరి విరించి సురనాథుల కిరీటములు నివాళి చేయు
నీదు సాయుజ్య పదవిని నీవిచ్చుచుందు.**

करुणामयी दृष्टिसे हि स्तुति करता तेरे दासके, "भवानि त्वं" उच्चार मात्र से सायुज्यपद पाता ।
मातृभक्ति कि ये महिमा न्यारी हरिब्रह्मेन्द्रादि देवता, निराजत चरणकमल माँ मुकुटमणी की आभासे ॥२२॥

હે ભવાનિ ! તારા દાસ પર કૃપાદૃષ્ટિ કર કે જ્યાં, તને ઇચ્છતો "ભવાનિ તું" બોલે કે પામે તારા સાયુજ્યપદને,
એ દિનભાવ મહિમાએ કરી હરિબ્રહ્મેન્દ્રાદિ દેવતા રત્નજડિત મુકુટની આભાથી મા આરતી ઉતારે તારી ॥૨૨॥

22. Bhavāni tvaṃ dāse mayi vitara drṣṭiṃ sakaruṇām
iti stotuṃ vāñchan kathayati bhavāni tvam iti yaḥ;
Tadaiva tvaṃ tasmai diśasi nija-sāyujya-padavīṃ
mukunda-brahmendra-sphuṭa-makuṭa-nīrājita-padām.

22. Instant Grant
**"Bhavanee! Your servant is me! Please be kind to me!"
Thus, when I pray to You, as soon as I say "Bhavanee"
You instantly grant union with your glorious feet always
To which surrender crowns of Protector, Creator and
Leader of Gods!**


COMPLETE FULFILLMENT

23

त्वया हृत्वा वामं वपुरपरितृप्तेन मनसा
शरीरार्धं शंभोरपरमपि शङ्के हृतमभूत् ।
तथा हि त्वद्रूपं सकलमरुणाभं त्रिनयनं
कुचाभ्यामानम्रं कुटिलशशिचूडालमुकुटम् ॥२३॥

త్వయా హృత్వా వామం వపురపరితృప్తేన మనసా
శరీరార్ధం శంభోరపరమపి శంకే హృతమభూత్
యదేతత్త్వద్రూపం సకలమరుణాభం త్రినయనం
కుచాభ్యామానమ్రం కుటిలశశిచూడాలమకుటమ్॥ **23**


23. నీవు శంభుని వామభాగము అపహరించి గూడ
మనమున సంతృప్తి చెందక మిగిలిన సగముకూడ
హరించితివి యని అనుకొందు నేను
సకలము ఎర్రగవెలుచుండి, కుచ భారమున వంగుచుండి
కన్పింతువు ముక్కంటివై బాలజాబిల్లి మకుటమ్ము తోడ.


वामांगा अपितु अतृप्तमना प्रभुता वाँच्छे अपरतने, सकल अरुणमय शम्भो तव लालिमा जो छाये ।
दिसे भगवति त्रिनयना कंइक झुकी स्तन भारसे, शोभायमान है शिर भी द्वितीया की चन्द्रकलासे ॥२३॥

શિવ વામાંગને હરણ કરવા છતાં અતૃપ્તમના મા, હરે તારી અરુણામય કાન્તિની છાયા સકળ શિવતનને,
સ્તનભારથી કંઈક ઝુકી દિસે ત્રિનયના ભગવતિ શોભાયમાન છે મસ્તક બીજના ચન્દ્રની કળાએ ॥૨૩॥

23. Tvayā hṛtvā vāmaṃ vapur aparitṛptena manasā
śarīrārdhaṃ śaṃbhor aparam api śaṅke hṛtam abhūt;
Yad etat tvadrūpaṃ sakalam aruṇābhaṃ trinayanaṃ
kucābhyām ānamraṃ kuṭila-śaśi-cūḍāla-makuṭam.

23. Other Half
Even after stealing left-half of Shiva, You
Not satisfied in mind, might have filled the other half too!
Wholly bright with morning red hue, three eyes and the crescent moon on crown,
You seem, due to the weight of Your breasts, a little bent down!





OVERCOMING ALL DIFFICULTIES

24

जगत्सूते धाता हरिरवति रुद्रः क्षपयति
तिरस्कुर्वन्नेतत् स्वमपि पुनरीशस्तिरयते ।
सदापूर्वः सर्वं तदिदमनुगृह्णाति स शिवस्
तवाज्ञामालम्ब्य क्षणचलितयोर्भ्रूलतिकयोः ॥२४॥

జగత్సూతే ధాతా హరిరవతి రుద్రః క్షపయతే
తిరస్కుర్వన్నేతత్స్వమపి వపురీశస్తిరయతి
సదా పూర్వస్సర్వం తదిదమనుగృహ్ణాతి చ శివ
స్తవాజ్ఞామాలంబ్య క్షణచలితయోర్భ్రూలతికయోః॥ 24

24. జగముల సృష్టించు ధాత పాలించు హరి నశింపచేయు హరుడు
ఆ త్రిమూర్తుల లయింప చేసికొని ఈశ్వరుండు
వారితోపాటు తనను కూడ లయింపచేయు సదాశివునియందు
నీ కనుసన్ననంది అన్ని మరల సృష్టించుచుండు సదాశివుడు.

ब्रह्मा विष्णु महेश, रचत-रक्षत-संहारत इस सृष्टिके, ईश्वर स्वयं स्थिर, लीन कर त्रिदेवों को स्वस्वरूपमें ।
आदेश आपका जो हो क्षणिक भृकुटिसङ्केत मात्रसे, भगवति पुनः सदाशिव समर्थ होते है सृष्टिसर्जन में ॥२४॥

રચયિતા બ્રહ્મા-વિષ્ણુ પાલક- સંહારક મહેશ સૃષ્ટિ તણા, ત્રિદેવોને સ્વસ્વરૂપમાં સમાવી સ્થિર છે (મહાદેવ)ઈશ્વર,
ક્ષણિક ભૃકુટિ માત્ર તણા આદેશથી અનુગ્રહ કરે, સદાશિવ ફરીથી ભગવતિ નવીન સૃષ્ટિ સર્જન કરી ॥૨૪॥

24. Jagat sūte dhātā harir avati rudraḥ kṣapayate
tiraskurvann etat svam api vapur īśas tirayati;
Sadā-pūrvaḥ sarvaṃ tad idam anugṛhṇāti ca Śivas
tavājñām ālambya kṣaṇa-calitayor bhrūlati-kayoḥ.

24. Momentary Movement
Brahma creates three worlds, Rudra destroys, true Eashwara dissolves three of them too!
He merges, along with them, himself into Sadashiva
Receiving signal of momentary movement of Your eyebrows,
Everything, O' Mother! Sadashiva recreates!

REMOVAL OF ALL DANGERS

వా	యు	న	యఃక్ష్మ	శి
శి	వా	యు	న	యఃక్ష్మ
యఃక్ష్మ	శి	వా	యు	న
న	యఃక్ష్మ	శి	వా	యు
యు	న	యఃక్ష్మ	శి	వా

25

त्रयाणां देवानां त्रिगुणजनितानामपि शिवे
भवेत् पूजा पूजा तव चरणयोर्या विरचिता ।
तथाहि त्वत्पादोद्वहनमणिपीठस्य निकटे
स्थिता ह्येते शश्वन् मुकुलितकरोत्तंसमुकुटाः ॥२५॥

త్రయాణాం దేవానాం త్రిగుణజనితానాం తవ శివే!
భవేత్పూజా పూజా తవ చరణయోర్యా విరచితా
తథా హి త్వత్పాదోద్వహనమణిపీఠస్య నికటే
స్థితా హ్యేతే శశ్వన్ముకులితకరోత్తంసమకుటాః॥ 25


25. త్రిమూర్తులు త్రిగుణ జనితులైన వారు
నీ పాద పూజయె వారి పూజగ గ్రహించుచుండ్రు
అది యోగ్యమేకద, శివదేవి! నతమస్తకులగుచు వారు
మణి పీఠిక దరి నీ పాదముల సేవించుచుండ్రు.

पूजन भगवती आपके चरणोंका भये पूजन त्रिगुणज त्रिदेवका भी ।
क्योंकि मणिपीठासन्न चरणकमल समीप सदा अञ्जलिबद्ध खडे वहाँ त्रिदेव भी ॥२५॥


થતું પૂજન તારા ચરણોનું એ જ પૂજન બને ત્રિગુણજ ત્રિદેવોનું પણ,
કેમ રત્નજડીત તવ પાદપીઠ નિકટ સદા હાજર અંજલિબદ્ધ ઊભા ત્રિદેવ જો ॥૨૫॥

25. Trayāṇāṃ devānāṃ tri-guṇa-janitānāṃ tava śive
bhavet pūjā pūjā tava caraṇayor yā viracitā;
Tathā hi tvat-pādodvahana-maṇipīṭhasya nikaṭe
sthitā hy ete śaśvan mukulita-karottaṃsa-
makuṭāḥ.

25. Bent Heads
Threesome, creator, continuer and concluder too
Are born from Rajas, Sattva and Tamas, true!
Worship of Your feet as their worship, accept they
That is appropriate O' Shivadevi! With bent heads they
Prostrate to Your feet at diamond-footstool in humble way!


సౌ:

WINNIG SUPERIOR RESPECT



26

विरञ्चिः पञ्चत्वं व्रजति हरिराप्नोति विरतिं
विनाशं कीनाशो भजति धनदो याति निधनम् ।
वितन्द्रा माहेन्द्री विततिरपि संमीलित दृशां
महासंहारेऽस्मिन् विहरति सति त्वत्पतिरसौ ॥२६॥

విరించిః పంచత్వం వ్రజతి హరిరాప్నోతి విరతిం
వినాశం కీనాశో భజతి ధనదో యాతి నిధనమ్
వితంద్రీమాహేంద్రీవితతిరపి సమ్మీలితదృశా
మహాసంహారేఽస్మిన్విహరతి సతి! త్వత్పతిరసౌ॥ 26


26. విరించి పంచత్వమును పొందుచుండు, హరియు తప్పక విరతిని గాంచుచుండు
అంతకుడు దానంతము నందుచుండు, మహేంద్రుడు మందగిల్లి సమ్మీలన మగుచునుండు
ఓ సతీ! అంతయు సంహారమై అంతమొందుచుండ, నీ పతి సదాశివుడు విహరించుచుండు.

कृतान्त कुबेर कमलासन हरि प्रभृति देवता, लीन हो जाते हैं पञ्चमहाभूत में कल्पान्ते ।
देवराज इन्द्र भी निद्रा को प्राप्त हो जाते है, प्रभाव सतीत्वका सदाशिव तब भी बने रहते हैं ॥२६॥


કૃતાન્ત કુબેર કમલાસન હરિ આદિ દેવતાઓ, કલ્પાન્તે પંચમહાભૂતમાં લીન થઈ જાય છે,
અરે દેવરાજ ઈન્દ્ર પણ થાય નિદ્રામગ્ન ત્યારે સતીત્વ પ્રભાવે તારા શિવ સદા વિહરતા રહે ॥૨૬॥

26. Viriñciḥ pañcatvaṃ vrajati harir āpnoti viratiṃ
vināśaṃ kīnāśo bhajati dhanado yāti nidhanam;
Vitandrī māhendrī vitatir api saṃmīlati dṛśāṃ
mahā-saṃhāre 'smin viharati sati tvat-patir asau.

26. Without End
Creator joins five elements and disappears He!
Protector Hari with detachment ceases to be
Death, Antaka, meets His own end too!
Mahendra, great Lord, closes all his eyes forever, true!
Lord of wealth, Dhanada, Himself gets lost too!
O' Sati, even after great destruction, dissolution and end
Your consort, Shiva, alone lives happily without end!



26
VICTORY



27

जपो जल्पः शिल्पं सकलमपि मुद्राविरचनं
गतिः प्रादक्षिण्यक्रमणमदनाद्याहुतिविधिः ।
प्रणामः संवेशः सुखमखिलमात्मार्पणदृशा
सपर्यापर्यायस्तव भवतु यन्मे विलसितम् ॥२७॥

జపో జల్పశ్శిల్పం సకలమపి ముద్రావిరచనా
గతిః ప్రాదక్షిణ్యక్రమణమశనాద్యాహుతవిధిః
ప్రణామస్సంవేశః సుఖమఖిలమాత్మార్పణదృశా
సపర్యా పర్యాయస్తవ భవతు యన్మే విలసితమ్॥ 27

27. నా పలుకులు నీ మంత్ర జపమగును గాక, నా చేష్టలు నీముందు ముద్రలగును గాక
నా గమనములు నీకు ప్రదక్షిణలగును గాక, నా అశనాదులు నీకు ఆహుతి యగును గాక
నా సంవేశములు నీకు ప్రణామములగును గాక, నా సుఖ విలాసములు నీకు సపర్యలగును గాక
ఇట్లు నే జేయుపనులు ఏవైనగాని ఆత్మార్పణములే నీకవి యగునుగాక


जपसमान हो व्यर्थ भाषण मेरा, क्रिया सारी मुद्रायें, खाना-पीना भगवति आहुतियाँ, गति प्रदक्षिणा क्रम ।
सोना-लेटना वही तो प्रणाम, आनन्दब्रह्म हि सुखभये, पर्याय ये पूजन का मेरा, शरणागत का है जो भाव ॥२७॥

બકવાસ મારો બને જપ તારો, ચેષ્ટાઓ બધી અર્ચનમુદ્રાઓ, ભોજન આહુતિરૂપ ગતિ મારી પ્રદક્ષિણા ક્રમ,
સાષ્ટાંગ પ્રણામ સમ સૂવાનું , વિલાસ એજ આનન્દબ્રહ્મ, પર્યાય આ પૂજાનો મારો શરણાગતનો ભાવ ॥૨૭॥

27. Japo jalpaḥ śilpaṃ sakalam api mudrā-viracanā
gatiḥ prādakṣiṇya-kramaṇam aśanādy āhuti-vidhiḥ;
Praṇāmaḥ saṃveśaḥ sukham akhilam ātmārpaṇa-daśā
saparyā-paryāyas tava bhavatu yan me vilasitam.

27. Full Offerings
Let my words become recitation mantras to You!
Let my activities become mudra postures to You!
Let my walks become parikramas around You!
Let my food become an offering to You!
Let my laying downs, turnings become prostrations to You!
Let my pleasures, enjoyments become worship to You!
Let whatever I do become soulful offering to You!

27



27



28

सुधामप्यास्वाद्य प्रतिभयजरामृत्युहरणीं
विपद्यन्ते विश्वे विधिशतमखाद्या दिविषदः ।
करालं यत्क्ष्वेडं कवलितवतः कालकलना
न शंभोस्तन्मूलं तव जननि ताटङ्कमहिमा ॥२८॥

సుధామప్యాస్వాద్య ప్రతిభయ జరామృత్యు హరిణీం
విపద్యంతే విశ్వే విధిశతమఖాద్యా దివిషదః
కరాళం యత్ క్ష్వేళం కబళితవతః కాలకలనా
న శంభో స్తన్మూలం తవ జనని! తాటంక మహిమా॥ 28


28. అమృతము ద్రావి గూడ అమరులమృతత్వ మంద లేదు
విషము ద్రావి గూడ శంభుడమృతత్వమందినాడు
ఈ వింత యెట్లయ్యెనో మరి తరచి చూడ
ఓహో! తెలిసె! జననీ! అది నీ తాటంక మహిమ!

तृप्त अमृतपानसे ब्रह्मेन्द्रादिदेव भले हो समर्थ भय-जरा-मृत्यके निवारणमें पर नहीं अविनाशी
महिमा भगवति ये सौभाग्य चिन्ह कर्णफूलोंकी, विष पान के बाद भी कलना नहीं सदाशिव की ॥२८॥


અમૃતથી તૃપ્ત બ્રહ્મેન્દ્રાદિદેવગણ, ભલે ભય-જરા-મૃત્યુ હરે, પર નહીં અવિનાશી અમર્ત્ય,
વિષપાન પછી પણ કાલ-કલના નહીં શિવ કેરી,મહિમા મા મહાન સુહાગ ચિન્હ કર્ણફૂલોનો ॥૨૮॥

28. Sudhām apy āsvādya pratibhaya-jarā-mṛtyu-hariṇīm
vipadyante viśve vidhi-śatamakhādyā divişadaḥ;
Karālaṃ yat kṣvelaṃ kabalitavataḥ kāla-kalanā
na śaṃbhos tan-mūlaṃ tava janani tāṭaṅka-mahimā.

28. Great Earrings
Even after consuming nectar Brahma, Indra and other Gods
Did not become immortal and deathless
Even after consuming poison Shambu, Shiva, is deathless
O' Mother! That is because of greatness of Your auspicious earrings!


28

28



29

किरीटं वैरञ्च्यं परिहर पुरः, कैटभभिदः
कठोरे कोटीरे स्खलसि, जहि जृम्भारिमुकुटम् ।
प्रणम्रेष्वेतेषु प्रसभमभियातस्य भवनं
हरस्याभ्युत्थाने तव परिजनोक्तिर्विजयते ॥२९॥

కిరీటం వైరఞ్చ్యంచం పరిహర పురః కైటభభిదః
కఠోరే కోటీరే స్ఖలసి జహి జంభారిమకుటమ్
ప్రణమ్రేష్వేతేషు ప్రసభముపయాతస్య భవనం
భవస్యాభ్యుత్థానే తవ పరిజనోక్తిర్విజయతే॥ 29


29. విరించి హరి ఇంద్రులు నీకు నమస్కరించుచుండ, నీ కడకేతెంచు నీ పతి ఎదురుకోలు కొరకు వారి శిరములు దాటి త్వరగ వచ్చుచుండు నిన్ను "బ్రహ్మ కిరీటము భద్రముగ దాటిరమ్ము" "కైటభారి కిరీటము కౌశలముగ దాటిరమ్ము", "జంభారి మకుటము జాగ్రత్తగ దాటిరమ్ము" అని నీపరిజనులు చక్కగ గుర్తు చేయుచుండ్రు, నీ పాదముల సున్నితత్వమ్ము దలచి.

सहसा चले आये हरके स्वागतार्थ उठी व्यग्र हुइ आप, पर हरिब्रह्मेन्द्र देवता साष्टाङ्ग प्रणाम कर रहे आपसे ।
तब विजयघोषसे सावधान करती परिचारीकायें आपको, कहीं हरि-हर-इन्द्रके मुकुटसे टक्कर न लग जाय ॥२९॥

સહસા આવી ચઢ્યા શિવજી અધિરાઇથી દોડ્યાં સ્વાગત કરવા પર નમસ્કાર કરી રહ્યા હતા દેવો,
વિજયઘોષ સહ સાવધાન કરે પરિચારીકાઓ કંઇ હરિ-હર-ઇન્દ્રના મુકુટની ઠોકર ન વાગી જાય ॥૨૯॥


29. Kirīṭaṃ vairiñcaṃ parihara puraḥ kaiṭabha-
bhidaḥ
kaṭhore koṭīre skhalasi jahi jambhāri-makuṭam;
Praṇamreṣv eteṣu prasabham upayātasya bhava-
naṃ
bhavasyābhyutthāne tava parijanoktir vijayate.

29. Hurry to Welcome!
While Hari, Brahma and Indra prostrate to You
When Your Lord Shiva suddenly comes to meet You
You hurry to cross over their crowns to welcome Shiva, then!
To alert You Your attendant damsels call again and again
"Be careful while crossing over Hari's crown"!
"Be aware while crossing over Creator's crown"!
"Be safe while crossing over Indra's crown!"


29

29

POWER FOR DESTROYING WICKED



30

स्वदेहोद्भूताभिर्घृणिभिरणिमाद्याभिरभितो
निषेव्ये नित्ये त्वामहमिति सदा भावयति यः।
किमाश्चर्यं तस्य त्रिनयनसमृद्धिं तृणयतो
महासंवर्त्ताग्निर्विरचयति नीराजनविधिम् ॥३०॥

స్వదేహోద్భూతాభిర్ఘృణిభిరణిమాద్యాభిరభితో
నిషేవ్యే నిత్యే! త్వామహమితి సదా భావయతి యః
కిమాశ్చర్యం తస్య త్రినయనసమృద్ధిం తృణయతో
మహాసంవర్తాగ్నిర్విరచయతి నీరాజనవిధిమ్॥ 30

**30. నీ శరీరోద్భూతములైన కిరణములతో వెల్గు నిన్ను
నిత్యా! అణిమాది ఐశ్వర్యములతో గూడియున్న నిన్ను,
"నీవె నేన"ను భావముతో కొలుచుచుండు నెవడు
ముక్కంటిని మించి ప్రళయాగ్ని నీరాజనమందుచుండు.**

अष्ट सिद्धियों के पुंजप्रकाश से घिरी ओ नित्य सेव्या, मा "अहं त्वं त्वां अहं" भाव से सेवन साधक जो करता ।
त्रिनयना शिव समृद्धि को भी वह तुच्छ समझने लगता, संवर्ताग्नि आरती उतारे उसकी तो आश्चर्य क्या है मा ॥३०॥


અષ્ટસિદ્ધિઓના પુંજપ્રકાશથી ઘેરાયેલી નિત્ય સેવન કરવા યોગ્ય અદ્વૈત ભાવથી સેવન કરે સાધક તારૂં,
ત્રિનયના શિવ સમૃદ્ધિને પણ તુચ્છ ગણે ત્યારે, મા કાલાગ્નિ આરતી ઉતારે તેની તેમાં નવાઇ શેની ?॥૩૦॥


30. Sva-dehodbhūtābhir ghṛṇibhir aṇimādyābhir abhito
niṣevye nitye tvām aham iti sadā bhāvayati yaḥ;
Kimāścaryaṃ tasya tri-nayana-samṛddhiṃ tṛṇa-yato
mahā-saṃvartāgnir viracayati nīrājana-vidhim.

30. Eternal Light

**Nitya! Eternal! Shining with light rays emenating from You
Surrounded by eight Siddhis beginning with Aruna is You
Whoever worships You with the spirit of "me is You"
For him the wealth of Eashwara becomes small, true!
There is no surprise at all in this, very true!
For him is ever great fire of destruction is as Aarti lamp, how true!**

30




30
CYCLE OF CREATION
CONSCIOUSNESS
AUM
ENERGY

31

चतुःषष्ट्या तन्त्रैः सकलमभिसन्धाय भुवनं
पुरस्तात् तत्सिद्धिं प्रसभपरतन्त्रः पशुपतिः ।
पुनस्त्वन्निर्बन्धाद् अखिलपुरुषार्थैकघटना-
स्वतन्त्रं ते तन्त्रं क्षितितलमवातीतरदिदम् ॥३१॥

చతుష్షష్ట్యా తంత్రైస్సకలమతి సంధాయ భువనం
స్థితస్తత్తత్సిద్ధిప్రసవ పరతంత్రైః పశుపతిః
పునస్త్వన్నిర్బంధాదఖిలపురుషార్థైకఘటనా
స్వతంత్రం తే తంత్రం క్షితితలమవాతీతరదిదమ్॥ **31**


31. అరువదినాల్గు తంత్రముల పశుపతి రచియింపచేసి
సర్వభువనముల మోహింపచేసి స్థిరమందినాడు
ఆ తంత్రములు కేవలము వివిధ సిద్ధుల లభింపచేయు కనుక
మరల నీ నిర్బంధము వలన అఖిల పురుషార్థమిచ్చు
నీ శ్రీతంత్రమును స్వతంత్రమైన దాని రచియించినాడు.


चौसठ तन्त्रोंसे रचा संसार सारा पर निष्क्रिय रहे शिवसदा, तन्त्रोपासना करे जिस कामनाकी फल मात्र देत उसका ।
फिर आपके अनुरोध से अवतरण हुआ स्वतन्त्र श्रीयंत्रका, साधनचतुष्टय पुरुषार्थका फल प्रदान करने में जो समर्थ ॥३१॥


સુયોજના કરી સકળ ભુવન રચ્યાં ચોસઠ તન્ત્રો થકી પણ રહ્યા સદાશિવ નિષ્ક્રિય,
પુરૂષાર્થો ઘટાવવા સઘળાં તારા અનુરોધ પરે શિવજીએ સ્વતંત્ર શ્રીયંત્ર ઘડ્યું ભૂપરે ॥૩૧॥

31. Catuḥ-ṣaṣṭyā tantraiḥ sakalam atisaṃdhāya bhuvanaṃ
sthitas tat-tat-siddhi-prasava-para-tantraiḥ paśupatiḥ;
Punas tvan-nirbandhād akhila-puruṣārthaika-ghaṭanā-
svatantraṃ te tantraṃ kṣiti-talam avātītarad idam.

31. Best of All
Lord of beings, having authored sixty-four tantras
Became stable after deluding all the worlds!
Because thonse Tantras grant only material success
On Your insistence created Your own Shree Tantra, best of all
Which is unique, independent and fulfilling life's objectives all!


31
HIGH POWER
SUCCESS


31
ALL EDUCATION
ఓం
యుం
ఓం


31
CONSCIOUS
WORLD
CONSCIOUS

32

शिवः शक्तिः कामः क्षितिरथ रविः शीतकिरणः
स्मरो हंसः शक्रस्तदनु च परा-मार-हरयः।
अमी हृल्लेखाभिस्तिसृभिरवसानेषु घटिता
भजन्ते वर्णास्ते तव जननि नामावयवताम् ॥३२॥

శివశ్శక్తిః కామః క్షితిరథ రవిశ్శీత కిరణః
స్మరో హంసశ్శక్రస్తదను చ పరామారహరయః
అమీ హృల్లేఖాభిస్తిసృభిరవసానేషు ఘటితా
భజంతే వర్ణాస్తే తవ జనని! నామావయవతామ్॥ 32

32. శివుడు, శక్తి, కాముడు మరియు క్షితుల తోడి, కఏఈల యనుచు
రవి చంద్రులు మారుడు హంస శక్రు తోడి, హసకహల యనుచు
పరాశక్తి మారుడు హరియు గూడ తోడి, సకల యనుచు
ప్రతిసారి హ్రీంకారము కలియ జనని! నీ నామమవతరిల్లు.

शिव-शक्ति-काम-क्षिति के बीजाक्षर--क ए ई ल:रवि-चन्द्रमा-स्मर-हंस-शक्र के बीजाक्षर--ह स क ह ल,
परा-मार-हरि के बीजाक्षर--स क ल : बीज ह्रींकार को जोड साधक भजे यह मन्त्र हादि विद्याका ॥३२॥
(पञ्चदशाक्षरी मंत्र- क ए ई ल ह्रीं ह स क ह ल ह्रीं स क ल ह्रीं)

શિવ શક્તિ કામ ધરા, રવિ ચન્દ્રમા: સ્મર હંસ શક્ર અને પરા માર હરિ , પદ ત્રણ આ સાથે,
બીજ હ્રીં કાર વર્ણો જોડી ભજે સાધક હે મા ! તારા નામરૂપ પંચદશાક્ષરી (હાદી)વિદ્યાના મંત્રને ॥૩૨॥

32. Śivaḥ śaktiḥ kāmaḥ kṣitir atha raviḥ śītakiraṇaḥ
smaro haṃsaḥ śakras tadanu ca parā-māra-harayaḥ;
Amī hṛllekhābhis tisṛbhir avasāneṣu ghaṭitā
bhajante varṇās te tava janani nāmāvayavatām.


32. Fifteen Lettered
With Shiva, Shakti, Kama and Earth too,
Ka, yey, eee, la, hreem as the first part
With Sun, Moon, Mara, Swan and Shakra too,
Ha, sa, ka, ha, la, hreem as the second part
With Paraa Shakti, Mara and Hari, true,
Sa, ka, la, hreem as the third part too
When Hreem is joined, for each of them emerges the name of You!
This Fifteen lettered mantra shines as name of You!

32(1)


కపీశులహ్రీం మొదటి భాగమగుచు
హసకహల హ్రీం రెండవ భాగమగుచు
సకలహ్రీం మరి మూడవ భాగమగుచు
పంచ దసాక్షరి నామమైపాలుసచుండు


(ఇది కాళీవిద్య)


32 (2)



(దీనిపూర్తిచేయాలి)






CONSCIOUS ENERGY

పంచ దశాక్షరి మంత్రము

ఇప్పుడు శ్రీదేవి స్వరూపము, మహామంత్రము, మూల మంత్రము ఐన పంచదశీ మంత్రము గూర్చి తెలుసుకొందాము.

కఏఈలహ్రీం హసకహలహ్రీం సకలహ్రీం. ఇది పంచదశాక్షరి మంత్రము. మహావిద్య. ఇది కాదివిద్య. ఎందుకనగా 'క'తో మొదలవుతుంది. దీనిలో **15** అక్షరాలు ఉన్నాయి కద.

ల=మూడుసార్లు, క=మూడుసార్లు, ఏ=ఒకసారి, ఈ=ఒకసారి, స=రెండుసార్లు. ఇవికాక హ్రీం మూడుసార్లు.

హ్రీంలో హ, ర, ఈ, ఁ (నాదరూపము) మరియు బిందువు ఉన్నాయి. అనగా పంచదశీ మంత్రము. ల, స, హ, ఈ, ఏ, ర, క, ఁ , ం అనే తొమ్మిది వర్ణముల వివిధ కలయికలతో పదునేను అక్షరముల పంచదశీ మంత్రము అవుతుంది.

ఈ తొమ్మిది వర్ణములే శ్రీచక్రము యొక్క తొమ్మిది ఆవరణములు. అది ఎలాగో చూతాము రండి. ఇవియే నవార్ణ మహామేరు వర్ణములు. మహాత్రిపురసుందరి మంత్రములు అన్నియు వీనినుంచే వచ్చినవి.

ల = భూమి పృథివీరూపము → భూపురము
స = చంద్రుడు = **16** కళలు → షోడశదళ పద్మము
హ = హరుడు, శివుడు = అష్టమూర్తి → అష్టదళ పద్మము
ఈ = ప్రకృతి, మాయ = చతుర్దశభువనములు → చతుర్దశారము
ఏ = విష్ణువు = దశావతారములు → బహిర్దశారము
ర = అగ్ని = దశ అగ్నిరూపములు → అంతర్దశారము
క = కామేశ శివుడు = అష్టమూర్తి → అష్టారము
ఁ = నాదరూపము = గుణత్రయము → త్రికోణము
ం = బిందువు = కేంద్రము → బిందువు

ఈ విధంగా పంచదశీ మంత్రము ఏ తొమ్మిది వర్ణములతో నిర్మించబడినదో అవే వర్ణములు శ్రీచక్రము యొక్క తొమ్మిది ఆవరణములు. పంచదశీ మహామంత్రము శ్రీచక్రము యొక్క తాదాత్మ్యము, ఏకాత్మకత ఈ విధము.

పంచదశీ మహామంత్రము, శ్రీచక్రము రెండూ దేవి స్వరూపములు. శ్రీదేవీ స్వరూపము, శ్రీచక్రము మరియు పంచదశీ

వివిధ విద్యాస్వరూపములు

1. కామరాజవిద్య	కఏఈలహ్రీం - హసకహలహ్రీం - సకలహ్రీం	కాదివిద్య
2. లోపాముద్రార్చితావిద్య	హసకలహ్రీం - హసకహలహ్రీం - సకలహ్రీం	హాదివిద్య
3. మనువిద్య	కహఏఈలహ్రీం - హకఏఈలహ్రీం - సకఏఈలహ్రీం	కాదివిద్య
4. చంద్రవిద్య	సహకఏఈలహ్రీం - సహకహఏఈలహ్రీం - హసకఏఈలహ్రీం	సాదివిద్య
5. కుబేరవిద్య	హసకఏఈలహ్రీం - హసకహఏఈలహ్రీం - హసకఏఈలహ్రీం	హాదివిద్య
6. అగస్త్యవిద్య	కఏఈలహ్రీం - హసకహలహ్రీం - సహసకలహ్రీం	కాదివిద్య
7. నందివిద్య	సఏఈలహ్రీం - సహకహలహ్రీం - సకలహ్రీం	సాదివిద్య
8. ఇంద్రవిద్య	కఏఈలహ్రీం - హసకహలహ్రీం - సకలహ్రీం	కాదివిద్య
9. సూర్యవిద్య	కఏఈలహ్రీం - సహకలహ్రీం - సకహలహ్రీం	కాదివిద్య
10. చతుష్కటాశాంకరీవిద్య	కఏఈలహ్రీం - హసకహలహ్రీం - సహసకలహ్రీం - కఏఈలహసకహలసహసకలహ్రీం	కాదివిద్య
11. షట్కటావైష్ణవీవిద్య	కఏఈలహ్రీం - హసకహలహ్రీం - సహసకలహ్రీం - సఏఈలహ్రీం - సహకహలహ్రీం - సకలహ్రీం	కాదివిద్య
12. దూర్వాసవిద్య	కఏఈలహ్రీంహ్రీం - హసకహలహ్రీంహ్రీం - సకలహ్రీంహ్రీం	కాదివిద్య

కాదివిద్య సమయ మార్గము - హాదివిద్య కౌళ మార్గము - సాదివిద్య మిశ్రమ మార్గము

మంత్రము ఒకే దివ్యరూపమును ప్రకాశము చేస్తున్నాయి.

లలితా త్రిశతీస్తోత్రము మూలమంత్రము యొక్క విస్తారరూపము. "కఏఈలహ్రీం, హసకహలహ్రీం"లో 15 అక్షరములలోని ప్రతి అక్షరమునకు 20 నామములతో 300 నామములు కల ఈ స్తోత్రము చాలా ఆహ్లాదదాయకము.

ఇది స్తోత్రముచేస్తే లలితాదేవి యొక్క అందము దివ్యమైన 300 నామములు ఉచ్చరించటమేకాక మూలమంత్రము 20 సార్లు జపించినట్లు అవుతుంది.

మూల మంత్రము పంచదశీ మంత్రము కాదివిద్య.

ఇక వివిధ విద్యలు ఎలా ఉన్నాయో పక్క పేజీలో ఉన్న పటములో చూడవచ్చును. దీనిలో వున్న 12 మంత్రములు పైన చెప్పిన నవావర్ణములతోనే రూపొందించబడినాయి. ఈ పన్నెండు మంత్రములు వేరు వేరు రీతులుగా శ్రీదేవి స్వరూపము.

మూలమంత్రమైన పంచదశీ మంత్రము వలెనె చాలా ముఖ్యమైన బాలామంత్రము ఈ విధముగా వున్నది.

ఐం - క్లీం - సౌః

ఈ ఐం - క్లీం - సౌః లో శ్రీ మహాకామేశ్వరీ, శ్రీ మహావజ్రేశ్వరీ, శ్రీ మహాభగమాలినీ వెలుగులు ప్రకాశిస్తున్నాయి.

పంచదశీ మంత్రము 15 అక్షరాలలో ఉంటె బాలామంత్రము 3 అక్షరములలో ఉన్నది.

శ్రీ బాలామంత్రము పంచదశీ మంత్రతుల్యము.

ఇక శ్రీచక్రములోని 9 ఆవరణముల మంత్రములు ఈ విధముగా వున్నాయి.

1. అం - ఆం - సౌః - త్రిపురా
2. ఐం - క్లీం - సౌః - త్రిపురేశీ
3. హ్రీం - క్లీం - సౌః - త్రిపురసుందరీ
4. హైం - హ్స్క్రీం - హౌస్ః - త్రిపురవాసినీ
5. హ్సైం - హ్స్క్లీం - హౌస్ః - త్రిపురాశ్రీ
6. హ్రీం - క్లీం - బ్లేం - త్రిపురామాలినీ
7. హ్రీం - శ్రీం - సౌః - త్రిపురాసిద్ధా
8. హ్సైం - హ్స్క్లీం - హ్రౌస్ః - త్రిపురాంబా
9. కఈలహ్రీం - హసకహలహ్రీం - సకలహ్రీం - శ్రీ మహాత్రిపురసుందరి

ఈ మంత్రముల గురించి వివిధ గ్రంథములలో కొంత కొంత భేదములు కలవు. ఈ పై మంత్రములు యోగినీ రహస్యము ప్రకారము.

శ్రీదేవి మహామంత్ర స్వరూపము అనంతము. ఏవిధంగా 50 మాతృకా బీజముల నుండి అనంతమైన భాషా జ్యోతిః

కిరణాలు, సమస్త పదజాలము, వాక్యములు, సాహిత్యము వెడలి విస్తరించి భాషా ప్రపంచాన్ని ప్రకాశమానము చేస్తాయో, అనంతశబ్ద, అక్షర, పద, వాక్య, శ్లోక, నామ రూపమంత్రములు ధ్యాన ప్రపంచాన్ని నింపగలవు.

ఆ పరమ జ్యోతి యొక్క కొన్ని కిరణములు చూసినాము. మంత్రములను గురు ముఖమున స్వీకరించవలసినది.

ఇక పంచదశీ మంత్రము యొక్క తత్త్వార్థము తెలుసుకొందాము. ఈ అద్భుతమైన అగస్త్య మహర్షి చేసిన అర్థ వివరణము పరమపూజ్య గురువర్యులు శ్రీ అద్వయానంద భారతీస్వాములవారు తమ లలితామోదిని అనే శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర భాష్యములో (శ్రీ అద్వయానంద ట్రస్టు వారి ప్రచురితము) చాలా బాగుగా తెలుగులో తెలిపినారు.

గురువుగారు శ్రీ అద్వయానంద భారతీస్వాములవారు తెలిపిన అర్థాన్ని స్వానుభవ ప్రకారము క్లుప్తముగా సారభూతంగా తెలుసుకుందాము రండి.

పంచదశీ మంత్రము (కాదివిద్య) : కఏఈలహ్రీం హసకహలహ్రీం సకలహ్రీం

I. వాగ్భవకూటము : క ఏ ఈ ల హ్రీం.


1. క – కనదీప్తౌ. శబ్దార్థజాలమంతయు ప్రకాశవంతమగుచున్న ప్రకృతి రూపము.
2. ఏ – ఇక్ స్మరణే. సకల వేదశాస్త్రాది కళలు స్మరణ అధ్యయనము చేయబడుచున్నవి.
3. ఈ – ఈ వ్యాప్తౌ. ప్రకాశమగుచున్న బుద్ధి యొక్క వ్యాప్తి.
4. ల, హ్రీ – లహరియై ప్రవహించుచున్నది.
5. మ్ – మాఙ్. స్వయముగా అవబోధనము అగుచున్నది.

సమష్టిగా 'కఏఈలహ్రీం' అంటే చతుర్విధ పురుషార్థములందు ధర్మమను పురుషార్థ సాధనచేత లభించిన పరబ్రహ్మవర్చస్సు వలన సమ్యక్ బుద్ధి వెలుగును అని భావము.

II. కామరాజకూటము : హసకహలహ్రీం

1. హ – హన్ హింసాగత్యోః ఐహిక ఆముష్మికములైన తాపత్రయమును నివారించుట.
2. స – సీయంతే. సకల ధన కనక వాహన భూమ్యాది ఐశ్వర్య సంపత్తి అనుభవము అగును.
3. క – కము – కాంతౌ. సకల విషయానందము కలుగును.
4. హ – హీయతే. పొందబడును.

షోడశ ధ్యానము
పంచదశాక్షరీ కవచము
చతుర్విధ పురుషార్థసిద్ధి మార్గము



5. ల హ్రీం – ప్రవహించును.

సమష్టిగా కామరాజకూటమైన "హసకహలహ్రీం" అంటే అర్థ కామ పురుషార్థములు లభించును అని భావము.

III. శక్తికూటము : సకలహ్రీం.

సకల – సకళ. అన్ని అవయవములచే ఒప్పునది. **64** కళలు కలిగినది. కలిగించునది.

హ్రీం – సంధింపచేయును.

సమష్టిగా 'సకలహ్రీం' అనగా సర్వకళలు సంధించును అని భావము.

IV. సంపూర్ణ సమిష్టి పంచదశీ మంత్రము వాగ్భవకూటము, కామరాజకూటము, శక్తికూటము కలిస్తే వలన ధర్మము, అర్థము, కామము, మోక్షము అనే నాలుగు పురుషార్థములేకాక జ్ఞానము, ఆనందము అను రెండు అతీత పురుషార్థములు కూడి షడ్విధ పురుషార్థములు సిద్ధించును.

ఇట్లు పంచదశీ మంత్రము వలన చతుర్విధ పురుషార్థములందు ధర్మ పురుషార్థ సాధనచేత లభించు బ్రహ్మవర్చస్సు వలన సమ్యక్ బుద్ధి వెలిగి, కామ పురుషార్థము లభించి, సర్వకళలు ప్రకాశించి శివశక్తుల అనుగ్రహము లభించి మోక్షద్వారము తెరిచికొనును.

నవార్ణ మంత్రము :

నవార్ణ మంత్రము చాలా ముఖ్యమైన మంత్రము. తొమ్మిది వర్ణములు ఈ విధముగా వున్నాయి.

"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే."

ఈ మంత్రము యొక్క భావము ఈ విధముగా నున్నది.

"ఓ చిద్రూపమైన మహాసరస్వతీ (ఐం)

సద్రూపమైన మహాలక్ష్మీ (హ్రీం)

ఆనందరూపమైన మహాకాళీ (క్లీం)

చాముండా స్వరూపమైన పరమేశ్వరీ (చాముండాయై)

మిమ్ము బ్రహ్మవిద్య ప్రాప్తి కొరకు ధ్యానించుచున్నాము (విచ్చే)."

ఇక సౌభాగ్య విద్యా మంత్రము ఇలా వున్నది.

ఐం కఏఈల హ్రీం, క్లీం హసకహలహ్రీం, సౌః సకలహ్రీం.

అంటే బాలా మంత్రము యొక్క మూడు కూటములు మరియు పంచదశీ మంత్రము యొక్క మూడు కూటములు కలిస్తే **18** అక్షరముల అష్టాదశాక్షరముల సౌభాగ్య విద్యా మంత్రము విరాజిల్లుతుంది.

మాలా మంత్రము :

శ్రీదేవి ఖడ్గమాలా స్తోత్రము మాలా మంత్రము. **108** శక్తి దేవతల అద్భుత నామ మంత్రమే మాలా మంత్రము.

తొమ్మిది ఆవరణలలో ఉన్న శక్తుల, అంగ దేవతల మరియు శ్రీదేవి స్వరూపము ఈ మాలా మంత్రము.

శ్రీదేవి ఖడ్గ మాలా స్తోత్రము సాక్షాత్ శ్రీచక్ర స్వరూపము.

శ్రీదేవి నామమమంత్రము :

వేయి వెలుగుల శ్రీ లలితా సహస్రనామములే దేవి యొక్క సహస్రనామ మహా మంత్రము. ప్రతి నామము ఒక దివ్య జ్యోతియే. ఈ సహస్ర నామములలో శ్రీదేవి సర్వస్వరూపములు వేయి వెలుగులుగా వెలుగుచున్నాయి.

శ్రీదేవి బోధామృతలహరి స్వరూపము :

వేయి వెలుగుల పేర్లు, అర్థములు, ఓంకారస్వరూపము అన్ని రూపముల సంక్షిప్త వివరణతోపాటు ప్రతి నామ వివరణ చివరన 'లలిత' విరాజమానమై ఉన్న ఈ బోధామృతలహరి శ్రీదేవి అమృత మహామంత్రము.

శ్రీదేవి విశ్వమంత్రము :

పురుషుడు ప్రకృతి, చైతన్యము శక్తి మరియు శివశక్తుల ఐక్యరూపముగా వెలసిన ఈ ప్రపంచమే శ్రీదేవి యొక్క "శివశక్తైక్య రూపిణి" అవతరణ. విశ్వమే శ్రీదేవి మంత్రము, తంత్రము, యంత్రము.

स्मरं योनिं लक्ष्मीं त्रितयमिदमादौ तव मनोर्
निधायैके नित्ये निरवधिमहाभोगरसिकाः।
जपन्ति त्वां चिन्तामणिगुणनिबद्धाक्षवलयाः
शिवाग्नौ जुह्वन्तः सुरभिघृतधाराहुतिशतैः॥३३॥

33

స్మరంయోనిం లక్ష్మీం త్రితయమిదమాదౌ తవ మనో
ర్నిధాయైకే నిత్యే! నిరవధి మహాభోగరసికాః
భజంతి త్వాం చింతామణిగుణనిబద్ధాక్షవలయాః
శివాగ్నౌ జుహ్వంతః సురభిఘృతధారాహుతిశతైః॥ **33**

33. క్లీంహ్రీంశ్రీం యను స్మరయోనీ లక్ష్మీ బీజములను ముందు చేర్చి
నిత్యా! నీ పంచదశాక్షరి మంత్రమును దలచి
చింతామణిమాల ధరించి పరమానంద రసికులైన వారు
శివాగ్నియందు నీ ధ్యాన హోమమును చేసి భజించుచుండ్రు.

मन्त्र के प्रारंभ में क्लीं-ह्रीं-श्रीं तीनों बीजको जोडकर, सुरभिघृतधारा से शिवाग्नि में आहुतियों को छोडकर।
उपासना करे चिन्तामणियों से गुथी रूद्राक्षमणिमालासे, हे आदि नित्या ! निरवधि भोग और मोक्ष प्रदान करे ॥३३॥
(कामदेव बीज क्लीं - योनि बीज ह्रीं - लक्ष्मी बीज श्रीं)

મન્ત્ર પ્રારંભે બીજ ક્લીં-હ્રીં-શ્રીં સ્મર-યોનિ-લક્ષ્મી નામવર્ણ સાથે જોડી, ચિંતામણીએ ગુંથી રુદ્રાક્ષમાળા થકી મંત્રજાપે,
શિવાગ્નિમાં ધેનુઘીની આપી આહુતિ ભજે સાધક જે, હે નિત્યા ! થાય નિરવધિ ભોગ-મોક્ષનો એ રસિયો ॥૩૩॥

33. Smaraṃ yoniṃ lakṣmīṃ tritayam idam ādau tava manor
nidhāyaike nitye niravadhi-mahā-bhoga-rasikāḥ;
Bhajanti tvāṃ cintāmaṇi-guṇa-nibaddhākṣa-valayāḥ
śivāgnau juhvantaḥ surabhi-ghṛta-dhārāhuti-śataiḥ.

33. Unlimited Joy
Prefixing Smara (kleem), Yoni (hreem), Laxmi (shreem) too
Nitya! Contemplates fifteen lettered mantra who
Wears chintamani mala and experiences unlimited joy who,
They offer Your meditation in the fire of Shiva, true!

33 (1)

స్మరం హ్రీం శ్రీం క్రోం మను బీజాక్షరములను మంత్రముగా చేర్చి
కవీంద్రుల హ్రీం మహాకవుల హ్రీం సకలహ్రీం మంత్రమును మీరు
చింతామణితో మూలధారలో పరమానంద రసికులైనవారు
శివాగ్నికుండము నిధ్యాస యజ్ఞమును చేసి భావించుచున్నారు


(రసికారాధ్యులు)


33(2)

క్లీం హ్రీం శ్రీం అను బీజములను మంత్రముగా చేర్చి
సకలహ్రీం సకలకులహ్రీం సకలహ్రీం మంత్రములను చదివి
చింతామణిమాలను ధరించి పరమానందరసికుడైనవాడు
శివాగ్నియందు నేత్రాహుతిని చేసి భూపాలుంచు చుండును

(ఇది పూర్తి విద్య)

33




33
WEALTH
PROSPIRITY

34

शरीरं त्वं शंभोः शशि-मिहिरवक्षोरुहयुगं
तवात्मानं मन्ये भगवति भवात्मानमनघम् ।
अतः शेषः-शेषीत्युभयमपि साधारणतया
स्थितः सम्बन्धो वां समरसपरानन्दपरयोः ॥३४॥

శరీరం త్వం శంభోశ్శశిమిహిర వక్షోరుహయుగం
తవాత్మానం మన్యే భగవతి! నవాత్మానమనఘమ్
అతశ్శేషశ్శేషిత్యయముభయ సాధారణతయా
స్థితస్సంబంధో వాం సమరస పరానంద పరయోః॥ **34**

34. భగవతీ! సూర్యచంద్రులు స్తనములై వెలుగు నీవు
శంభునికి శరీరమై తేజరిల్లుచుందు వెపుడు
మరి నీ దేహము అనఘుడైన శివుడని తలతు నేను
అట్లు మీరు పరస్పర శేషశేషీత్వముతో ఐక్యమందుదురునెపుడు.


शोभे उर पर शशिसूर्य दोनों, युग्मस्तनरूप आपका, आत्मा विशुद्ध नवव्यूहा, साक्षात् दिसे तन शंभुका ।
भगवति भासे विग्रह ये, साधारणतयारूप आपका, संबन्ध है अभिन्नताका, शेषशेषीवत् शिवशक्तिका ॥३४॥


તન શંભુનું શશિસૂર્યસમ સ્તન ઉરે, નવવ્યૂહાત્મક અનઘ આત્મા ભગવતિ આપનો,
ભલે ભાસે સાધારણસ્વરૂપે, અભિન્નતાનો એ સંબન્ધ, સમરસ આનન્દે શિવશક્તિનો ॥૩૪॥

34. Śarīraṃ tvaṃ śaṃbhoḥ śaśi-mihira-vakṣoruha-yugaṃ
tavātmānaṃ manye bhagavati navātmānam anagham;
Ataḥ śeṣaḥ śeṣīty ayam ubhaya-sādhāraṇatayā
sthitaḥ saṃbandho vāṃ samarasa-parānanda-parayoḥ.

34. Whole and Part
Bhagavatee! With Sun and Moon as breasts,
ever shines You
Becoming body of Shiva ever bright is You!
Your body as great Navaatma Shiva,
thinks me, true!
As mutual whole and part stay together You Two!

34




34
INTELLECT, CLARITY
ENERGY

35

मनस्त्वं व्योम त्वं मरुदसि मरुत्सारथिरसि
त्वमापस्त्वं भूमिस्त्वयि परिणतायां न हि परम्।
त्वमेव स्वात्मानं परिणमयितुं विश्ववपुषा
चिदानन्दाकारं शिवमहिषिभावेन बिभृषे ॥३५॥

మనస్త్వం వ్యోమ త్వం మరుదసి మరుత్సారథిరసి
త్వమాపస్త్వం భూమిస్త్వయి పరిణతాయాం న హి పరమ్
త్వమేవ స్వాత్మానం పరిణమయితుం విశ్వవపుషా
చిదానందాకారం శివయువతి భావేన బిభృషే॥ 35


35. ఓ! శివయువతి! మనసు నీవు వ్యోమమ్ము నీవు
వాయువు నీవు వాయుసఖుడైన అగ్ని నీవు
జలము నీవు భూమి నీవు నిజము ఆత్మ నీవు
స్వయము జగద్రూపముగ పరిణమించు కొరకు
చిదానందాకారము శివయువతి భావమున ధరింతు వీవు.


पृथ्वीअब्वायुतेजआकाश तत्व साथ में शशीसूर्य मन, पूर्ण विकसित रूपसे मूर्ति, पर कोइ अन्य न आपकी विराट अखिल विश्व स्वरूप तव परिणामका रूप ही , भगवति चिदानन्दकार भाव से स्वयं को व्यक्त करती ॥३५॥

પાંચ ભૌતિક તત્ત્વ સહિત શશી સૂર્યને મન પૂર્ણ વિકસિત અષ્ટ મૂર્તિ બની આપની,
કારણ આ અખિલવિશ્વ પરિણામનું શિવપ્રિયે ! ચિદાનન્દભાવે સ્વને જ વ્યક્ત કરતી॥૩૫॥

35. Manas tvaṃ vyoma tvaṃ marud asi marut-sārathir asi
tvam āpas tvaṃ bhūmis tvayi pariṇatāyāṃ na hi param;
Tvam eva svātmānaṃ pariṇamayituṃ viśva-vapuṣā
cidānandākāraṃ śiva-yuvati bhāvena bibhṛṣe.

35. Consciousness Bliss
O' Lady of Shiva! Mind is You, Space is You
Air is You, friend of air, Fire is You
Water is You, Earth is You! Soul is You!
For transforming Yourself into Universe, You
Assume the form of consciousness bliss,
O' Lady of Shiva, true!




35
HEALTH
DISTRUCTION
OF
EVIL

36

तवाज्ञाचक्रस्थं तपनशशिकोटिद्युतिधरं
परं शंभुं वन्दे परिमिलितपार्श्वं परचिता ।
यमाराध्यन् भक्त्या रविशशिशुचीनामविषये
निरालोके लोको निवसति हि भालोकभवने ॥३६॥

తవాజ్ఞాచక్రస్థం తపనశశికోటిద్యుతిధరం
పరం శంభుం వందే పరిమిళితపార్శ్వం పరచితా
యమారాధ్యన్ భక్త్యా రవిశశిశుచీనామవిషయే
నిరాలోకేఽలోకే నివసతి హి భాలోకభువనే॥ 36


36. నీ యాజ్ఞాచక్రస్థుడై కోటి సూర్య చంద్రులవలె వెలుగుచున్న
చిచ్ఛక్తి పరిమిళిత పార్శ్వభాగము కల శంభు గూర్చి దలతు
నట్టి శివు గూర్చి ధ్యానించువారు రవి శశులకును గూడ
నగోచరమైన నిరాలోక నిజకాంతితో వసియించుచుంద్రు.


कोटि कोटि सूर्यचन्द्रसे प्रकाशमय आज्ञाचक्रमें, प्रकाशित वामपार्श्व में पराचितिसह स्थित परं शंभुका उपासक।
शशीसूर्यअग्निसे भी न कदा प्रकाशित होता, ऐसे प्रकाशमय लोकमें भगवति निवास करता हि सदा ॥३६॥

કોટિ સૂર્યચન્દ્ર તેજ યુક્ત વામાઙ્કે પરાચિતિ સહ આજ્ઞાચક્રમાં પરમ શિવની કરે જે ઉપાસના,
સંસારથી પર એકાન્તે વસે દિવ્ય લોકમાં જે વિષય નથી સૂર્યચન્દ્રઅગ્નિનો તેને પ્રકાશિત કરવા ॥૩૬॥

36. Tavājñā-cakrastham tapana-śaśi-koṭi-dyuti-dharaṃ
paraṃ śaṃbhuṃ vande parimilita-pārśvaṃ paracitā;
Yam ārādhyan bhaktyā ravi-śaśi-śucīnām aviṣaye
nirātaṅke loko nivasati hi bhā-loka-bhavane.

36. Beyond Sun and Moon
Shining like a crore of suns and moons in Your Agna chakra
The consciousness energy, permeated the two sides of Shiva
Let me salute that effulgent great Shiva!
Whoever meditates on Shiva that way
He shines beyond the sun and moon in sahasrara, all the way!


36
HEALTH.
ధూత
ధ్యంయ
ధ్యంగ


36
HEALTH
THOUGHT HEALTH
MIND HEALTH
BODY HEALTH

37

विशुद्धौ ते शुद्धस्फटिकविशदं व्योमजनकं
शिवं सेवे देवीमपि शिवसमानव्यसनिनीम् ।
ययोः कान्त्या यान्त्या शशिकिरणसारूप्यसरणिं
विधूतान्तर्ध्वान्ता विलसति चकोरीव जगती ॥३७॥

విశుద్ధౌ తే శుద్ధస్ఫటిక విశదం వ్యోమజనకం
శివం సేవే దేవీమపి శివసమాన వ్యవసితామ్
యయోఃకాంత్యా యాంత్యాశశికిరణసారూప్య సరణిం
విధూతాంతర్ధ్వాంతా విలసతి చకోరీవ జగతీ॥ 37

37. నీ విశుద్ధ స్థానమందు శుద్ధ స్ఫటికము వోలె తేజరిల్లు
వ్యోమ జనకుడైన శివుని, శివ సమాన దేవివైన నిన్ను
సేవించుచుందు, అట్టి శివ శక్తుల నుండి వచ్చు చంద్రకాంతి వలన
అజ్ఞానాంధకారము ఎగుర కొట్టబడుచు
జగత్తు ఆడ చకోర పక్షివలె విలసిల్లుచుండు


विशुधाक्षके शुद्ध स्फटिकमय आकाश तत्त्व के कारण, शिव और आपके समान व्यवहार करने वाली देवी के ।
चन्द्रकिरणों सम कान्तिमय ज्ञानप्रकाशसे, प्रकाशित जग, अज्ञानसे मुक्त, प्रमुदित हो मा भगवति आपको नमस्कार ॥३७॥


વિશુદ્ધિમાં નિર્મળ સ્ફટિકમય આકાશતત્વના જનક શિવ ને શિવ-સમ દેવીની કરે જે ઉપાસના,
શશીકિરણશી ઉભરતી ઉભયની જ્યોત્સના લહરી, તિમિર હરે અજ્ઞાનના, જગ ચકોરી જેમ આનંદ કરે ॥૩૭॥

37. Viśuddhau te śūddha-sphaṭika-viśadaṃ vyoma-janakaṃ
śivaṃ seve devīm api śiva-samāna-vyavasitām;
Yayoḥ kāntyā yāntyā śaśikiraṇa-sārūpya-saraṇiṃ
vidhūtāntar-dhvāntā vilasati cakorīva jagatī.

37. Rejoicing World
Shining like a pure crystal in Your Vishuddhi Chakra
Shiva the father of Space, and You Devi, same as Shiva!
Let me worship! The moonlight from the
Lord and Lordess of space
Evaporating the darkness of ignorance; world
rejoices like female partridge!

37
FREEDOM FROM TERRIBLE DANGERS




37
FREEDOM FROM TERRIBLE
DANGERS
SAFE

38

समुन्मीलत्संवित्कमलमकरन्दैकरसिकं
भजे हंसद्वन्द्वं किमपि महतां मानसचरम् ।
यदालापाद् अष्टादशगुणितविद्यापरिणतिर्
यदादत्ते दोषाद् गुणमखिलमद्भ्यः पय इव ॥३८॥

సమున్మీలత్సంవిత్కమలమకరందైకరసికం
భజే హంసద్వంద్వం కిమపి మహతాం మానసచరమ్
యదాలాపాదష్టాదశగుణితవిద్యాపరిణతి
ర్యదాదత్తే దోషాద్గుణమఖిలమద్భ్యః పయ ఇవ॥ 38

38. సమున్మీలిత అనాహత జ్ఞాన కమల మకరంద రసభరము నైన
యోగీంద్ర మానస సరోవరమునందు విహరించు
శివశక్తి హంసద్వయమును భజియించుచుందు
ఆ జోడు ఆలాపముల నుండి అష్టాదశ విద్యలుద్భవించు
హంసరాజములు నీటి నుండి పాల వేరుచేయునట్లు
ఆ హంసద్వయము దోషముల నుండి గుణముల వేరు చేయు.


कमलदलके मधुर ज्ञानरस के रसिक मनीषीयों के, मानसपट में विचरण करता हंस युगल को प्रणाम ।
आलापमात्रसे हुआ प्रादुर्भाव अष्टादश विद्या का ये, अखिल दोष दूर कर गुणग्रहण करती नीरक्षीरन्याये ॥३८॥
(हंसेश्वर -हं शिव, तथा हंसेश्वरी-शक्ति-स--हंस)

અનાહતકમલદલે આનંદરૂપ મકરંદ રસિક યોગીઓના માનસપટે વિચરતા હંસ યુગલની ઉપાસના જે કરે,
મધુર શબ્દમાત્રથી પ્રાદુર્ભાવ એ અષ્ટાદશ વિદ્યાનો થતાં અમારા દોષ દૂર કરી ગ્રહણ કરે ગુણોને નીરક્ષીરન્યાયે॥૩૮॥


38. Samunmīlat-saṃvit-kamala-makarandaika-rasikaṃ
bhaje haṃsa-dvandvaṃ kim api mahatāṃ mānasa-caram;
Yadālāpād aṣṭādaśa-guṇita-vidyā-pariṇatir
Yad ādatte doṣād guṇam akhilam adbhyaḥ paya iva.

38. Pair of Swans
Interested for honey in blooming lotus of Anahata Chakra
And wading in the minds of great yogis too
Is the pair of swans which is indescribable, true!
Let me worship that pair of swans as Energy and Consciousness!
Like swans separating milk and water, this divine pair of swans too
Separates noble qualities from defects of devotees too!

38
FREEDOM FROM INITIAL OBSTACLES



38
FREEDOM FROM INITIAL OBSTACLES



39

तव स्वाधिष्ठाने हुतवहमधिष्ठाय निरतं
तमीडे संवर्त्तं जननि महतीं तां च समयाम् ।
यदालोके लोकान् दहति महति क्रोधकलिले
दयार्द्रया दृष्टिः शिशिरमुपचारं रचयति ॥३९॥

39

తవ స్వాధిష్ఠానే హుతవహమధిష్ఠాయ నిరతం
తమీడే సంవర్తం జనని! మహతీం తాం చ సమయామ్
యదాలోకే లోకాన్ దహతి మహతి క్రోధకలితే
దయార్ద్రా యా దృష్టిశ్శిశిరముపచారం రచయతి॥ 39

39. నీ స్వాధిష్ఠాన మందు హుతవహుని యధిష్ఠించి
నిరతము సంవర్తుడై వెలుగు శివుని కొలుతు నేను
శివసమానవై సమయవై వెలుగు నిన్ను కూడ కొలతు నేను
సంవర్త క్రోధాగ్ని లోకముల దహించుచుండ
నీ సమయ శీతల దయార్ద్రదృష్టి చల్లగ చేయుచుండు.


स्वाधिष्ठानस्थित अग्नितत्त्वाश्रित संवर्ताग्नि एवं, हे, जननि ! महासमया देवीकी, मैं निरंतर स्तुति करता हूँ ।
जब रुद्रक्रोधसे आलोकको दहन करता ये अग्नि तब, आप दयादृष्टिसे शान्त कर पुनःविविध रचना करती ॥३९॥


સ્વાધિષ્ઠાન સ્થિત અનલાશ્રિત સંવર્તાગ્નિ એવં મહામયી સમયાસ્વરૂપ દેવીની ઇપાસના કરે,
રુદ્રક્રોધનો એ અગ્નિ દહન કરે આલોકને, ભગવતિ દયાર્દ્રદૃષ્ટિએ શાંત કરી પુનઃ લોકાનુગ્રહ કરે ॥૩૯॥

39. Tava svādhiṣṭhāne hutavaham adhiṣṭhāya niratam
tam īḍe saṃvartaṃ janani mahatīṃ tāṃ ca samayām;
Yad-āloke lokān dahati mahati krodha-kalite
dayārdrā yad-dṛṣṭiḥ śiśiram upacāraṃ racayati

39. Heating and Cooling
Me worships, ever shining Samvarta Shiva
Seated on the fire in Your Swadhistana Chakra!
Me also Worships, You as Samaya same as Shiva!
While Samvarta anger fire heats, worlds all
Your Samaya cool kind glances comfort all!

39
ELIMINATION OF BAD DREAMS




39
ELIMINATION OF BAD DREAMS
UNDERSTANDING CLARITY GOODWILL
PEACE HARMONY

40

तडित्वन्तं शक्त्या तिमिरपरिपन्थिस्फुरणया
स्फुरन्नानारत्नाभरणपरिणद्धेन्द्रधनुषम् ।
तमःश्यामं मेघं कमपि मणिपूरैकशरणं
निषेवे वर्षन्तं हरमिहिरतप्तं त्रिभुवनम् ॥४०॥

తటిత్వంతం శక్త్యా తిమిరపరిపంథిస్ఫురణయా
స్ఫురన్నానారత్నాభరణపరిణద్ధేంద్రధనుషమ్
తవ శ్యామం మేఘం కమపి మణిపూరైకశరణం
నిషేవే వర్షంతం హరమిహిరతప్తం త్రిభువనమ్॥40


40. హరుడను సూర్యునిచే తపింపబడిన ముల్లోకముల చల్లని వర్షధారలచే తడుపుచుండు, తిమిరమంతయు పారద్రోలు కాంతి కలిగియుండి విద్యుల్లత వోలె మెరయుచుండు శక్తి గూడి నానా రత్నాభరణ శోభిత ఇంద్రధనువు గూడి మణిపూర చక్రమున నుండు నీలమేఘమైన శివుని నేనెపుడు ధ్యానించుచుందు


तिमिरको दूर करती पराशक्तिरूप चमकती बिजलीकी, ये रेखाएँ आभूषणोंकों चमकाती धरे रूप इन्द्रधनुषका ।
हराग्निसे तप्त त्रिभुवनको जलसिञ्चनसे शान्त करत, मणिपूरवासि श्याममेधेश्वर शिवको मेरा नमस्कार हो ॥४०॥

તિમિરને દૂર કરતી પરાશક્તિભરી ચમકતી વીજરેખાઓ આભૂષણોને ચમકાવી ધરેરૂપ ઇન્દ્રધનુષનું ,
સંવર્તાગ્નિથી સંતપ્ત ત્રિલોકને વૃષ્ટિએ શાંત કરતા મણિપૂરવાસી શ્યામમેઘરૂપ શિવને નમસ્કાર હો ॥ ૪૦॥

40. Taḍitvantaṃ śaktyā timira-paripanthi-sphuraṇayā
sphuran-nānā-ratnābharaṇa-pariṇaddhendra-dhanuṣam;
Tava śyāmaṃ meghaṃ kam api maṇipūraika-śaraṇaṃ
niṣeve varṣantaṃ hara-mihira-taptaṃ tri-bhuvanam.

40. Lightening Stroke
Three worlds heated by the sun of Samvarta Hara,
Gets cooled with showers of kindness from You, Shivaa!
Driving away the darkness with Your brightness,
Shining like lightening stroke of energyfulness
Along with Shiva, like cloud of darkness,
You are in Your Manipura Chakra with rainbow ornaments!
Let me meditate on Shiva, the Energyful Bliss!


40
VISION
60


40
VISION
VISION
INSIGHT

41

तवाधारे मूले सह समयया लास्यपरया
तवात्मानं मन्ये नवरसमहाताण्डवनटम् ।
उभाभ्यामेताभ्यामुदयविधिमुद्दिश्य दयया
सनाथाभ्यां जज्ञे जनकजननीमज्जगदिदम् ॥४१॥

తవాధారే మూలే సహ సమయయా లాస్యపరయా
నవాత్మానం మన్యే నవరసమహాతాండవనటమ్
ఉభాభ్యామేతాభ్యాముదయవిధిముద్దిశ్య దయయా
సనాథాభ్యాం జజ్ఞే జనకజననీమజ్జగదిదమ్॥ 41

41. నీ ఆధార చక్ర మూలమున లాస్యాసక్త సమయశక్తి గూడి నవరసాత్మకుడై శివుడు మహాతాండవ నటన చేయుచుండు లోకోదయ విధినుద్దేశించి దయతోడనట్లు జననీ జనకులు కలిగినదై జనించు సనాథయైనీజగమ్ము


हे भगवति मूलाधार में लास्यनृत्यनिपुणा समया देवी, और नवरस युक्त ताण्डवनृत्य निपुण नवात्मा शिवजी ।
सृष्टि सर्जनके उदय उद्देश्य से जनकजननी बने दोनों, चिन्तन रहे आपका सनाथ बनाया जो आपने जगतको ॥४१॥


મૂલાધારે લાસ્યનૃત્યનિપુણા સમયાદેવી સાથે રહ્યા નવરસઆત્માસ્વરૂપ તાંડવનૃત્ય નિપુણ નટેશ્વર,
સૃષ્ટિસર્જનઉદય કાજે પ્રવર્ત્યાં જનકજનનીવત્, ચિન્તન રહે આપનું સનાથ કર્યું આ જગતને ॥૪૧॥


41. Tavādhāre mūle saha samayayā lāsya-parayā
navātmānaṃ manye nava-rasa-mahā-tāṇḍava-naṭam;
Ubhābhyām etābhyām udaya-vidhim uddiśya dayayā
sanāthābhyāṃ jajñe janaka-jananī-maj jagad idam.

41. Mother and Father
In Your root chakra of Mooladhara
Delicate dance loving Shakti of Samaya
Participates in the great world dissolving dance of Shiva!
Enjoying with nine-way essences is Shiva!
On That pair Shakti and Shiva meditates me,
Union of that Mother and Father recreates worlds, See!

41.




41
HEALTH - CREATIVITY
CONSCIOUSNESS
ENERGY


life renewal
life new
life

శ్రీ పరమేశ్వరి కుండలినీరూప దర్శనము

శ్రీ పరమేశ్వరియైన మహాదేవి బ్రహ్మాండస్వరూపమైన శ్రీచక్రరూపము గూర్చి తెలుసుకున్నాము. శ్రీచక్రము నందు అంతర్భూతమైన శ్రీదేవి బీజాక్షర స్వరూపము, 108 దేవతా స్వరూపము, ప్రకృతి స్వరూపము, దేవి అంగాంగ స్వరూపము తెలుసుకొనినాము.

లలితా సహస్రనామములలో శ్రీదేవి శిఖనఖ వర్ణన తరువాత లలితోపాఖ్యానము గూర్చి చెపుతూ (64 - 83 నామములు) చివరకు హరనేత్రాగ్ని సందగ్ధ కామ సంజీవనౌషధిః (84) అని చెప్పి వెంటనే శ్రీమద్వాగ్భవకూటైక స్వరూపముఖ పంకజా (85) అని కుండలినీ స్వరూప దివ్య దర్శన ప్రారంభమై బిసతంతుతనీయసీ (111) వరకు కుండలినీ రూపముగూర్చి చాల అద్భుతముగ వివరించటమైనది. మరల తరువాత కుండలినీ సప్తచక్రముల గూర్చి వివరముగా విశుద్ధ చక్రనిలయ (475) నుండి హాకిన్యాంబా స్వరూపిణీ (534) వరకు చాలా ముఖ్యమైన వర్ణన జరిగినది.

మరల పరా (366) నుండి వైఖరీ (371) వరకు చిత్రీకరించి కులేశ్వరీ (439) మరియు కులకుండాలయా (440) అని చెప్పబడినది. చివరకు దశముద్రాసమారాధ్యా (977) అని పది కుండలినీ యోగముద్రల గూర్చి చెప్పబడినది. ఈ నామములలో చూపించబడిన శ్రీదేవి కుండలినీ స్వరూపము మన అందరియందు విరాజమానమైన అంతశ్శక్తి స్వరూపము. సర్వవిశ్వరూపిణియైన మహాశక్తి మనయందే కుండలినీ రూపమున నున్నది.

1.	హరనేత్రాగ్నిసందగ్ధ కామసంజీవనౌషధిః, శ్రీమద్వాగ్భవకూటైక స్వరూపముఖపంకజా.	(84-85)
2.	కంఠాధఃకటిపర్యంత మధ్యకూటస్వరూపిణీ, శక్తికూటైకతాపన్న కట్యధోభాగధారిణీ.	(86-87)
3.	మూలమంత్రాత్మికా-మూల కూటత్రయకళేబరా, కులామృతైకరసికా-కులసంకేతపాలినీ.	(88-91)
4.	కులాంగనా-కులాంతస్థా-కౌలినీ-కులయోగినీ, అకులా-సమయాంతస్థా-సమయాచారతత్పరా.	(92-98)
5.	మూలాధారైకనిలయా-బ్రహ్మగ్రంథివిభేదినీ, మణిపూరాంతరుదితా-విష్ణుగ్రంథివిభేదినీ.	(99-102)
6.	ఆజ్ఞాచక్రాంతరాళస్థా-రుద్రగ్రంథివిభేదినీ, సహస్రారాంబుజారూఢా-సుధాసారాభివర్షిణీ.	(103-106)
7.	తటిల్లతాసమరుచి-షట్చక్రోపరిసంస్థితా, మహాసక్తిః-కుండలినీ-బిసతంతుతనీయసీ.	(107-111)
8.	పరా-ప్రత్యక్చితీరూపా-పశ్యంతీ-పరదేవతా, మధ్యమా-వైఖరీరూపా-భక్తమానసహంసికా.	(366-372)

9.	కామేశ్వరప్రాణనాడీ-కృతజ్ఞా-కామపూజితా, శృంగారరససంపూర్ణా-జయా-జాలంధరస్థితా.	(373-378)
10.	ఓడ్యాణపీఠనిలయా-బిందుమండలవాసినీ, రహోయాగక్రమారాధ్యా-రహస్తర్పణతర్పితా.	(379-382)
11.	సద్యఃప్రసాదినీ-విశ్వసాక్షిణీ-సాక్షివర్జితా, షడంగదేవతాయుక్తా-షాడ్గుణ్యపరిపూరితా.	(383-387)
12.	నిత్యక్లిన్నా-నిరుపమా-నిర్వాణసుఖదాయినీ, నిత్యాషోడశికారూపా-శ్రీకంఠార్ధశరీరిణీ.	(388-392)
13.	ప్రభావతీ-ప్రభారూపా-ప్రసిద్ధా-పరమేశ్వరీ, మూలప్రకృతి-రవ్యక్తా-వ్యక్తావ్యక్తస్వరూపిణీ.	(393-399)
14.	వ్యాపినీ-వివిధాకారా-విద్యా-విద్యాస్వరూపిణీ, మహాకామేశనయనకుముదాహ్లాదకౌముదీ.	(400-403)
15.	భక్తహార్దతమోభేదభానుమద్భానుసంతతిః, శివదూతీ-శివారాధ్యా-శివమూర్తి-శ్శివంకరీ.	(404-408)
16.	శివప్రియా-శివపరా-శిష్టేష్టా-శిష్టపూజితా, అప్రమేయా-స్వప్రకాశా-మనోవాచామగోచరా.	(409-415)
17.	చిచ్ఛక్తి-శ్చేతనారూపా-జడశక్తి-ర్జడాత్మికా, గాయత్రీ-వ్యాహృతి-స్సంధ్యా-ద్విజబృందనిషేవితా.	(416-423)
18.	తత్త్వాసనా-తత్త్వ మయీ-పంచకోశాంతరస్థితా, నిస్సీమమహిమా-నిత్యయౌవనా-మదశాలినీ.	(424-431)
19.	మదఘూర్ణితరక్తాక్షీ-మదపాటలగండభూః, చందనద్రవదిగ్ధాంగీ-చాంపేయకుసుమప్రియా.	(432-435)
20.	కుశలా-కోమలాకారా-కురుకుల్లా-కులేశ్వరీ, కులకుండాలయా-కౌలమార్గతత్పరసేవితా.	(436-441)
21.	విశుద్ధిచక్రనిలయా---రక్తవర్ణా-త్రిలోచనా, ఖట్వాంగాదిప్రహరణా-వదనైకసమన్వితా.	(475-479)
22.	పాయసాన్నప్రియా-త్వక్స్థా-పశులోకభయంకరీ, అమృతాదిమహాశక్తిసంవృతా-డాకినీశ్వరీ.	(480-484)
23.	అనాహతాబ్జనిలయా-శ్యామాభా-వదనద్వయా, దంష్ట్రోజ్జ్వలా-ఽక్షమాలాదిధరా-రుధిరసంస్థితా.	(485-490)
24.	కాలరాత్ర్యాదిశక్త్యౌఘవృతా-స్నిగ్ధౌదనప్రియా, మహావీరేంద్రవరదా-రాకిన్యంబాస్వరూపిణీ.	(491-494)
25.	మణిపూరాబ్జనిలయా-వదనత్రయసంయుతా, వజ్రాదికాయుధోపేతా-డామర్యాదిభిరావృతా.	(495-498)
26.	రక్తవర్ణా-మాంసనిష్ఠా-గుడాన్నప్రీతమానసా, సమస్తభక్తసుఖదా-లాకిన్యంబాస్వరూపిణీ.	(499-503)
27.	స్వాధిష్ఠానాంబుజగతా-చతుర్వక్త్రమనోహరా, శూలాద్యాయుధసంపన్నా-పీతవర్ణా--తిగర్వితా.	(504-508)

28. మేదోనిష్ఠా-మధుప్రీతా-బందిన్యాదిసమన్వితా, దధ్యన్నాసక్తహృదయా-కాకినీరూపధారిణీ. **(509-513)**

29. మూలాధారాంబుజారూఢా-పంచవక్త్రా--స్థిసంస్థితా, అంకుశాదిప్రహరణా-వరదాదినిషేవితా. **(514-518)**

30. ముద్గౌదనాసక్తచిత్తా-సాకిన్యంబాస్వరూపిణీ, ఆజ్ఞాచక్రాబ్జనిలయా-శుక్లవర్ణా-షడాననా. **(519-523)**

31. మజ్జాసంస్థా-హంసవతీముఖ్యశక్తిసమన్వితా, హరిద్రాన్నైకరసికా-హాకినీరూపధారిణీ. **(524-527)**

32. సహస్రదళపద్మస్థా-సర్వవర్ణోపశోభితా, సర్వాయుధధరా-శుక్లసంస్థితా-సర్వతోముఖీ. **(528-532)**

33. సర్వౌదనప్రీతచిత్తా-యాకిన్యంబాస్వరూపిణీ, స్వాహా-స్వధా--మతి-ర్మేధా-శ్రుతిః-స్మృతి-రనుత్తమా. **(533-541)**

34. దశముద్రాసమారాధ్యా-త్రిపురాశ్రీవశంకరీ, జ్ఞానముద్రా-జ్ఞానగమ్యా-జ్ఞానజ్ఞేయస్వరూపిణీ. **(977-981)**

35. యోనిముద్రా-త్రిఖండేశీ-త్రిగుణాంబా-త్రికోణగా, అనఘా--ద్భుతచారిత్రా-వాంఛితార్థప్రదాయినీ. **(982-989)**

శ్రీ లలితా సహస్రనామములు-కుండలినీ దర్శనము అను మండలపటములో ఆ రూపము సమగ్రముగా దర్శించుదాము రండి.

మానవజాతి జీవరాశులలో పరిణతి చెందిన సృష్టి. భౌతిక, మానసిక, బౌద్ధిక అధ్యాత్మిక చైతన్యముల కూడలి ఈ మనిషి.

పంచభూతములైన పృథివి, జలము, అగ్ని, వాయువు, ఆకాశములతో కూడి మనస్సు, బుద్ధి మరి చైతన్యముల సమగ్ర సమష్టియైన ఈ మనిషి వివిధ శక్తుల కలయిక.

స్త్రీ పురుష స్వభావశక్తులు ఓతప్రోతములై అందరియందు వెలుగుతాయి. దేహము, ఇంద్రియములు మనస్సు బుద్ధులచే నిర్మితమైన చైతన్య మందిరము.

ప్రతి మనిషి యందు ఏడు శక్తి కేంద్రములు ఉన్నాయి. ఈ ఏడు శక్తి కేంద్రములు ఏడు శక్తి క్షేత్రములకు మధ్యబిందువులు. ఈ క్షేత్రములను చక్రములు అని అంటారు.

భూమిని అంటుకొను ఊరు మధ్యము నుండి పీఠమూలము వరకు మొదటి క్షేత్రము మూలాధారచక్రము. భూమ్యాకర్షణ శక్తితో దేహమును స్థిరముంచి మొత్తము దేహాన్ని నిలబెట్టేది, మనిషికి పాదు అనతగినది మూలాధార చక్రము. మన దేహాన్నుండి మలమును బయటికి పంపే ద్వారము చుట్టు ఈ మూలాధార చక్రము ఉన్నది. మూలరంధ్రముగా వెన్నెముక (బ్రహ్మ దండము) క్రింద ఉన్నది మూలాధారచక్ర కేంద్రము.

రెండవది సృజనకేంద్రము. స్త్రీ పురుష సమాగమమై వీర్యము అండముల కలయికతో సుఖమును అనుభవింప చేసి నూతన సృష్టి కలిగించే ఈ క్షేత్రము స్వాధిష్ఠాన చక్రము. సృజనేంద్రియముల నరముల సమూహము బ్రహ్మదండానికి కలిసేచోటు ఈ స్వాధిష్ఠాన చక్రమునకు కేంద్రము.

ఇంకా కొంచెం పైకి వెళితే బలము, శక్తులకు ఆలవాలమైనది "పొట్టబలము" అనబడే మణిపూర చక్రము. ఇది బొడ్డుకు కొంచెం కిందుగా ఉంది. ఆహారాన్ని అరిగింపచేసి శక్తిని దేహినికి అందించే 'ఫ్యాక్టరీ కాంప్లెక్స్' ఈ చక్రములో ఉన్నది. బలమునకు, దృఢతకు, కార్యవేగమునకు, అధికారశక్తికి ఈ మణిపురమే పురము. ఇది మూడవ చక్రము.

ఆధార, సృజనేంద్రియ, దృఢబల చక్రములపైన బ్రహ్మదండమున కంటుకొని హృదయముకు దగ్గర కొంచెము పైన చేతులు అడ్డము చాపినపుడు ఆ చేతులగీత ఊరుమధ్యముతో కలిసి బ్రహ్మదండములో ఉండేది, అనాహతచక్ర కేంద్రము. అనాహత చక్రము ప్రేమ, దయ, కరుణా, ఆర్ద్రతా కేంద్రము. మానవతకు దివ్యత్వము ప్రారంభింప చేసేది ఈ అనాహత చక్రము. సప్తచక్రములలో నాలుగవది అంటే నడిమి క్షేత్రము అనాహతము. ఏడు లోకాల మధ్య ప్రేమహృదయమై "వదిలి నీ అహము ప్రేమించు జగతి, అఖిల లోకాలు నీయందె వెలుగు" అనిపింపచేసేది ఈ అనాహత చక్రము. మానవ సంబంధాలకు, సేవాభావానికి, మైత్రికి, సద్భావానికి, భక్తికి ఈ చక్రము ఆలవాలము. క్రౌంచ పక్షుల దీనదశ చూసి గుండె కరిగి ప్రేమకరుణలు పొంగి కవిత్వంగా మారి వాల్మీకి రామాయణం వ్రాయటానికి ప్రేరణ కల్గించింది ఈ అనాహత చక్రమే.

వెన్నెముక కంఠం చేరినప్పుడు గొంతులో స్థితమై ఉన్నది ఐదవ చక్రమైన విశుద్ధి చక్రము. జ్ఞానానికి, భాషకు, పరస్పర సమాచార ఆదానప్రదానములకు **(Communication)**, సంగీత ప్రవాహమునకు, కమ్మని - కరుకు మాటలకు, వక్తృత్వానికి, ఆధారము ఆలవాలము ఈ విశుద్ధి చక్రము. విచార శబ్ద జాల ప్రవాహంలో ముంచగలిగేది కూడా ఈ చక్రమే. కంఠబలము మరియు శ్రావ్య కంఠములకు కూడా ఇదే స్వగృహము.

గొంతును దాటి తలలోనికి వెళితే అంతర్దృష్టి **(Insight)** కేంద్రమైన భ్రూమధ్యము తారసిల్లుతుంది. లోపలి నిజ దేవుడు విచారధారలను మౌనభాషలో వెలిగించేది ఆరవది ఐన ఈ ఆజ్ఞాచక్రములోనే. ఋషులు మునులు, ద్రష్టలు దివ్య సందేశాలను దర్శించి ఈ ఆజ్ఞా చక్రములో దివ్యప్రేరణలు కలిగి "తత్సవితుర్వరేణ్యం" వంటి అద్భుత మంత్రముల గ్రహింపు ఈ చక్రములోనే అయ్యేది. ఇది లోపలి దేవుడు పలికే చోటు. లోపలి వెలుగు ఈ దేవుడి దీపం.

ఈ లోపలి దేవునికి విద్యుత్ప్రవాహం కలిగించి విశ్వప్రేరణలు కలిగింపచేసే మహాకాంతి ఈ ఆ చక్రంపైన బ్రహ్మరంధ్రము దరిపైన శిరోపరితలాగ్రములో కనిపించని కాంతి పుంజముగా ఉండే ఏడవది అయిన సహస్రార చక్రము. వేయి ప్రేరణలు, వేయి

దివ్య విచార కిరణములు, వేయి చైతన్య స్రవంతులు కలిగించేది ఈ సహస్రారము. సహస్రారచక్రము వెలిగినపుడు నరుడు నారాయణుని వలె వెలిగిపోతాడు. విశ్వరూప దర్శనము కలిగే దివ్య క్షేత్రము ఈ అనంత అద్భుత చక్రమే.

ఈ విధంగా భూమిపై నిలబడి మనిషి విశ్వాన్ని అందుకోవటానికి కావలసిన సామాగ్రి, సాధనములు, సంపత్తి, సపరివారంగా ఏడంతస్తుల మందిర భవనంలాగ మన అందరియందు విరాజమానమై ఉన్నాయి.

